

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT.

---

*Fourth day of the Sixth Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 22nd November, 1965.

The House met at Half past Eight of the Clock

[ *Mr. Speaker in the Chair* ]

## ORAL ANSWERS TO QUESTIONS.

MISAPPROPRIATION OF N.D F BY KARNAM AND MUNSIFF OF VUYUURU.

76—

*677 (3124) Q —*Sri Vavilala Gopalakrishnayya* (Sattenapalli) —Will the hon. Minister for Revenue be pleased to state :

(a) whether Government have received any complaints about the embezzlement of accounts and misappropriation of the National Defence Fund by Village Karnam and Munsiff, Vuyyuru, Krishna district ;

(b) if so, whether any investigation was conducted ; and

(c) the action taken in the matter thereon ?

*The Minister for Revenue* (Sri N. Ramachandra Reddy) .—(a) Yes, Sir

(b) Yes Sir, an investigation was conducted.

(c) No misappropriation of N.D.F , or land revenue was detected.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:-అసలు కంప్లయింట్స్ ఏమిటి, ఇన్వెష్టిగేషను ఏమి చేశారు- డిటెయిల్స్ చెప్పండి.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి·—రెండు రకాల కంప్లయింట్స్ వున్నాయి. ఒకటి ఎన్. డి ఎఫ్. మిస్‌ప్రోప్రియేట్ చేశారని, రెండవది లాండ్ రెవిన్యూ మిస్‌ప్రోప్రియేట్ చేశారని

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య .—వసూలు చేసినతరువాత రశీదులు యివ్వలేదనా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—అసిస్టెంటు కరణం హెడ్ కరణంపై హెడ్ కరణం మున్సబు పైన కంప్లయింట్స్ యిచ్చారు ఆర్ డి ఒ ఎంక్వయిరీచేస్తే అసిస్టెంటు కరణం ఎంక్వయిరీలో విట్నెస్‌ను తీసుకురాలేకపోయారు. ఆయన ఎస్. డి ఎఫ్ మిస్‌ప్రోప్రియేషను వరకు కంప్లయింట్ విత్‌డ్రా చేసుకున్నారు. లాండ్ రెవిన్యూ మిస్‌ప్రోప్రియేషను జరగలేదు కాని రాంగ్ ఎడ్జస్టమెంట్స్ మాత్రం జరిగినాయి. The intention, I think, may be bad, but some amounts were collected in excess from some people and they were credited to some people under some other account This was detected, and all the documents were also seized A notice was also issued to the karnam to explain the reason.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) -రాంగ్ అడ్జస్టమెంట్స్ చేశారంటే, మిస్చిషస్ ఇన్టెన్షన్స్‌తో చేసినట్లు కనుపిస్తోంది అటువంటప్పుడు ఫర్దర్‌గా ఎంక్వయిరీ చేయడంగాని, చర్య తీసుకోవడంగాని ప్రభుత్వం చేస్తుందా?

*Sri N. Ramachandra Reddy* –A show-cause notice has been issued to the Head Karnam by the R D O.

శ్రీ వి విశ్వేశ్వరరావు (మైలవరం).-షోకాస్ నోటీస్ యిచ్చారని చెబుతున్నారు. ఎస్. డి ఎఫ్. విషయంలో సాక్ష్యం తీసుకురాలేక పోయారని మానేశారు. పైగ్రిమ ఫెపీ వసూలుచేశారని ప్రభుత్వానికి నిర్ధారణ జరిగిందా? ఎంత జమకట్టారు? ఎంక్వయిరీ ఎట్లా చేశారు?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి -గ్రామంలో 800 రు లకు పైగా వసూలు చేశారని జమ కట్టారని సమాచారంవుంది. నేషనల్ సేవింగ్సుకుగాని, దీనికి గాని కొంత డబ్బు వసూనుచేశారు రశీదులు మాత్రం యివ్వలేదనేది ఆ అసిస్టెంటు కరణంయొక్క ఎలిగేషను.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ)—వసూలు చేసిన లాండ్ రెవిన్యూ ఇతరులపేరుతో జమకట్టినట్లుగా వుందనిచెప్పారు. గ్రామాలలో అది జనరల్ ప్రాక్టీసు-కొంతమంది దగ్గర ఎక్సెస్‌గా కలెక్టు చేయడం, దానిని తమ యిష్టుల పేర వ్రాసి, వారికి ఎగ్జంప్షను యివ్వడం వంటివి గ్రామాలలో కరణాలు, మునసబులు చేసే కరప్షను. ఆ వమోదు అయినవారిదగ్గరనుంచి వసూలు చేశారా లేదా?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి:—దురుద్దేశం వుంటే వుండవచ్చు. ఈ ఇన్వెస్టిగేషను [illegible] ఏమోగాని, ఇన్వెస్టిగేషనులో అట్లా చేయలేదని తెలిసింది.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండపాలెం).—ఆ రాంగ్ అడ్జస్టమెంట్స్ ఎప్పుడు చేశారు? ప్రశ్న వెళ్లిన తరువాత ఇతరులపేర వ్రాశారా లేక అంతకుముందే వ్రాశారా అనేది తెలిస్తే వారి ఇన్టెన్షన్స్ బయటపడతాయి

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—మొదలే చేశారు. అందువల్లనే దురుద్దేశం అని విచారణ జరిగింది.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి(భువనగిరి):-1963లో జాతీయరక్షణ నిధులు దుర్వినియోగపరచారని ప్రభుత్వదృష్టికి తేవడం జరిగింది. ఆలేరు పంచాయతి ప్రెశిడెంటు,

పున్నారెడ్డిగారు దుర్వినియోగపరచారని కలెక్టరుకు, మంత్రిగారికి తెలియజేస్తే వారు మంత్రులచుట్టూ ప్రదక్షిణలు చేసినఫలితంగా అది పెండింగులోవుంది. 6 నెలల క్రితం సబ్ కలెక్టరుగారు విచారణచేసి పోలీసుకు హాండావర్ చేశారు. ఇప్పుడు మళ్లా ఆయన మంత్రులచుట్టూ తిరుగుతున్నారు ఇప్పుడైనా ప్రభుత్వం కఠినచర్యలు తీసుకుంటారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి -ఈ ప్రశ్నకూ దీనికీ సంబంధంలేదు ఎవరిచుట్టూ ఎవరు తిరుగుచున్నారో నాకు అర్థంకావడం లేదు.

శ్రీ టి కె ఆర్ శర్మ (కర్నూలు).-ఎన్ డి. ఎఫ్. విషయంలో సాక్షం తీసుకు రాలేకపోయినందువల్ల విత్ డ్రా చేసుకున్నారు అంటున్నారు. ఎన్ డి ఎఫ్. కలెక్షన్సు విషయంలో సాక్ష్యం హాజరుపరచడం అనేది కాకుండా ఇతరత్రా ఏమైనా విచారణ జరిపించి చర్య తీసుకోడానికి పూనుకున్నదా?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి -ప్రయత్న చేస్తున్నాను. The R. D O went to that village two or three times tom Tom was made in the village and every opportuni y was given to the villageis to come forward with allegations

శ్రీ వి శ్రీకృష్ణ (మంగళగిరి) -ఏ తేదీన షోకాజ్ నోటీస్ యిచ్చారు. కమీషనరు ఎందుకు action తీసుకోకూడదు? Why action should not be taken against the Karanam?

*Sri N. Ramachandra Reddy* -The data is not immediatly availab e. There were chirges against the Head Karnam and Munsif The Munsif has already resigned and is not service The Head Karnam is in service and a show cause notice has been served on him.

శ్రీ ఎం రాంగోపాలరెడ్డి (మైదారం) -ప్రతి గ్రామానికి ఎన్. డి. ఎఫ్. కోసం ఒక టార్గెట్ ఫిక్స్ చేశారు ఆ టార్గెట్స్ ప్రకారం కలెక్షన్సు అయినవా, తక్కువ అయినవా? తక్కువ అయితే మిస్ప్రోప్రియేషను అయిందని మనం భావించడానికి ఆస్కారం వుంటుంది.

*Mr. Speaker* —Has any target been fixed? I do not think.

శ్రీ పి. గున్నయ్య (కొత్తూరు) -ఈ క్లిష్ట పరిస్థితులలో ప్రజలు పదిరూపాయలు, అయిదు రూపాయలు, ఒక్క రూపాయికూడ పూజ్యులు మంత్రిగారికి పంపించలేరు. స్థానికంగావున్న తహశీల్దారులకు, కలెక్టరులకు చెల్లించడానికి ప్రజలు ఉత్సాహంగా వున్నారు. వారందరికీ ఒక్క రూపాయి యిచ్చినసరే రశీదులు యివ్వడానికి ప్రభుత్వం ఉత్తరువులు యిచ్చిందా? ఇవ్వకపోతే వెంటనే జారీ చేస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి — ముఖ్యమంత్రిగారు డిఫెన్సు కమిటీలో పాకిస్తాన్ అగ్రెషను వచ్చినతరువాత గవర్నమెంటు ఒక డ్రైవ్‌గా తీసుకొని కలెక్ట్ చేయాలని ప్రయత్నించడం లేదని స్పష్టం చేశారు

శ్రీ జె మల్లారెడ్డి (సుల్తానాబాద్) :— దుర్వినియోగం చేసిన సిబ్బందిని ప్రాసెక్యూట్ చేయడానికి కలెక్టరుకు పవర్స్ వున్నాయా లేక ప్రభుత్వానికి వున్నాయా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—గవర్నమెంటు అంటే కలెక్టరుకే వ్రాసి పంపిస్తారు. అక్కడే జరుగుతుంది.

శ్రీ పి. రాజగోపాలనాయుడు (తవనంపల్లి) —రక్షణ నిధులు వసూలు రశీదులు యివ్వకుండా చేయడం జరుగుతోంది. అయితే అకౌంటు ఏమివుంటుంది? రశీదులు యిచ్చేటట్లుచేస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి.—వసూలు చేసినతరువాత రశీదులు తప్పకుండా యివ్వాలి, ప్రభుత్వ ఏజెన్సీలు లేవుకాని నానఫీషియల్సు, అసోసియేషన్స్ వసూలు చేస్తే జమకట్టవలసిన బాధ్యత వుంటుంది. మిస్‌ప్రోప్రియేషను చేస్తే ప్రభుత్వం తప్పకుండా చర్య తీసుకుంటుంది.

శ్రీ ఎ సర్వేశ్వరరావు (ఏలూరు) — ఈసారి N D F విషయంలో ఒక drive తీసుకుని వసూలుచేసే ఏర్పాటు లేదని ముఖ్యమంత్రిగారు అన్నట్లు చెబుతున్నారు చైనా ప్రమాదం వచ్చిన 1962 లో కంటె ఇప్పుడు పాకిస్థాన్ వల్ల తక్కువ ప్రమాదం ఉన్నదనే అభిప్రాయంతో drive తక్కువ చేసారా? ఇప్పుడైనా authorised agency ఏ తహసీల్దారుకో నియమిస్తే అటువంటి Contingency రాకుండా ఉంటుంది కదా!

*Mr Speaker* —This question deals with misapporopriation of the N D F. by a village karnam. He is asking questions relating to the policy of the Government in the matter of collection of Defence funds So far as collection of N D. F. is concerned, as far as I know no officer is entrusted People are themselves coming forward voluntarily and giving donations. They are themselves sending collections. There is consciousness in the people. They themselves are sending donations

శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల):— అనేక మంది ప్రభుత్వోద్యోగులు తమ జీతాల నుంచి ఒక రోజు జీతం తీసుకోవాలని Writing లో ఇచ్చారు N.D.F. క్రింద, జీతంలో డబ్బు తగ్గిస్తున్నారు కాని రసీదులు ఇవ్వడం లేదు. అది మీ దృష్టికి వచ్చిందా? నేను ప్రశ్న కూడా పంపాను.

*Sri N. Ramachandra Reddy:*— I, do not know That question will be answered by the Chief Minister.

*Mr Speaker*— They will make note of it and see that proper receipts are sent to the parties concerned who send donations.

శ్రీ వంకా సత్యనారాయణ:— Misappropriation జరిగిందని facts establish అయిన తరువాత ఆఫీసరు డిస్మిస్ అయిన తరువాత పై ఆఫీసర్లు misappropriation ఉందని ఒప్పుకుంటూ ఆ punishment రద్దు చేస్తున్నారు. ప్రభుత్వానికి చర్యతీసుకోడానికి ఏమైనా అధికారం ఉన్నదా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి.— అధికారం ఎందుకులేదు. తప్పకుండా చర్య తీసుకోవచ్చును.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — విలేజి మున్సిఫ్ రిజిగ్నేషన్ ఇచ్చాడు అన్నారు, ఆయన రిజిగ్నేషన్ ఇచ్చి కరణం గారిని ఇందులో నుంచి తప్పించడానికి చూస్తున్నారా ?

*Mr Speaker* — The village Munsif resigned just to save the Head Karnam Is that so ? That is what he asks

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి —తప్పించుకున్నది ఏమి ఉన్నది-వెళ్లిపోయాడు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య.— తప్పించుకోడానికి రిజిగ్నేషన్ ఇస్తే ఏమి చేస్తాము — దయతలచి వదలిపెడతాముకదా ! ఆయన ఇందులో involve అయినాడు కరణాన్ని రక్షించేట్లు —

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి·—ఇద్దరు కలిసి చేసారని రుజువైతే ప్రాసిక్యూషన్ చేయడమో రికవరీ చేయవలసివస్తే బాధ్యతలను అనుసరించి చేయడమో జరుగుతుంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు·—మునసబ్ రిజైన్ చేసాడు అంటున్నారు. పిటిషన్‌మీద ఇన్‌క్వయిరీ జరిగినపుడు సాక్షులను produce చేయలేకపోవడంవల్ల రిజైన్ చేసి ఉండవచ్చును రిజిగ్నేషన్ accept చేయకుండా further enquiry conduct చేస్తారా ?

*Sri N. Ramachandra Reddy*: --Enquiry has been completed

*Sri Pillalmarri Venkateshwarlu* —I am suggesting further enquiry

*Sri N Ramachandra Redy* :— If there is a *prima facie* case further enquiry, if it is necessary, will be conducted

MEMORANDUM FOR COMPASSIONATE PENSION

77—

*710 (2059) *Q* —*Sri D Seetharamaiah* ·—Will the hon Minister for Revenue be pleased to state·

(*a*) whether hon. the Chief Minister has received a memorandum dated 22-7-1964 submitted by Sri D Seetharamaiah, M.L A., regarding payment of compassionate pensions ; and

(*b*) if so, the action taken thereon ?

*Sri N. Ramachandra Reddy* —(*a*) The answer is in the affirmative.

(*b*) The matter is under consideration of the Government.

శ్రీ డి సీతారామయ్య.—నా మెమోరాండంలో తెలుప బడింది—సయ్యద్ అబ్బాస్, 18 సంవత్సరాలు రివెన్యూ డిపార్టుమెంటులో ఉద్యోగం చేసాడు, S.S.L.C. పాస్ అయినాడు; Public Service Commission candidate. ప్రొబేషన్ డిక్లేర్ అయినది. అతనికి అయిదు సంవత్సరాల క్రిందట services dispense with

చేస్తున్నామని ఉత్తరువు ఇచ్చారు. అతడు అన్నానికి లేకుండా నాలుగు నెలల క్రిందట చనిపోయాడు

*Mr Speaker*:—There has been some delay Will the Government see that the matter is expedited and disposed of ?

శ్రీ డి. సీతారామయ్య:—అతడు చనిపోయాడు అతని widow ఉన్నది ఆమెకు compassionate pension ఇవ్వడానికి ప్రభుత్వం యోచన చేయాలని కోరుతున్నాను

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి —చిత్తూరు జిల్లాలో రివెన్యూ డిపార్టుమెంటులో grave irregularities చేసాడని అతనిని సర్వీస్ నుంచి remove చేసారు

*Mr Speaker* —The point is, there has been delay of 5 years In the meantime, the man has died Why should it not be disposed of as early as possible? That is the point Why go into the history of that?

*Sri N. Ramachandra Reddy* :—Certainly, there is some delay Because, papers could not be traced, it was delayed The file was received with the remarks of the Finance only on 17-11-1965 Compassionate grounds మీదనే ఆలోచించవలసి ఉంటుంది మిగతావి ఏమి లేవు

*Mr. Spaker* —Please see that the matter is disposed of as early as possible Do not put the member to the painful necessity of again sending in question

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య — భార్య ఉన్నదికదా, ఆమె చచ్చిపోయే లోగా ఇప్పించండి కనీసం ఆమెకు అయినా benefit అవుతుంది.

TAX ON COMMERICAL CROPS IN LANKA LANDS

78—

*740 (4806) *R*—*Sarvasri V Satyanarayana and P Shyam Sunder Rao (Achanta)* —Will the hon. Minister for Revenue be pleased to state.

(*a*) whether the Government has been levying additional tax for raising commerical crops in lanka lands given on lease to the Field Labour Co-operative Societieties, where as similar taxes are not being collected from ordinary ryots ; and

(*b*) if so, why this dicrimination ?

*Sri N Ramachandra Reddy* :—(*a*) Yes, Sir

(*b*) The intention of the extra levy is to discourage the Field Labour Societies for growing commerical crops and to encourage for growing of food crops

శ్రీ వంకా సత్యనారాయణ — ఫీల్డు లేబర్ సొసైటీలు లంకలలో ఉంటాయి. అవి పొగాకు పంటకు ప్రత్యేకంగా కేటాయించిన భూములు, ఇతర లంకలలో కూడా రైతాంగం పొగాకు పండిస్తోంది. రైతులకు పన్ను తీసివేసి ఫీల్డు లేబర్ సొసైటీలకు మాత్రం పన్ను వేయడం న్యాయంగా లేదు — రెండుచోట్ల intention పొగాకు పండించాలనే.

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి :— ఇందులో discrimination ఉన్న మాట వాస్తవమే. దానికి కారణం ఉన్నది పొగాకు పండిస్తామని రైతులకు మొదటనే తెలుసును కనుక competitive గా డబ్బు రావడానికి అవకాశం ఉన్నది. ఫీల్డు లేబరు సొసైటీలకు మూడు సంవత్సరాల average పై auction లేకుండా lease పై ఇస్తున్నారు — conditional lease. Cash crops పండించకూడదని ఆ దామాషా ప్రకారం rentals ఉంటాయని ఉంది. Discrimination ఉందనే రివెన్యూ బోర్డు వారికి పంపాము దానిని తీసివేస్తే మంచిదని వారు సలహా ఇచ్చారు కనుక active consideration లో ఉన్నది

శ్రీ టి కె. ఆర్ శర్మ — ఈ discrimination తొలగించడానికి ఆలోచిస్తాము అన్నారు ఎంత త్వరగా తీసివేస్తారో ఆలోచిస్తారా ?

*Sri N Ramachandra Reddy* — I have already answered It is under active consideration As early as possible, we will finalise.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు .— Additional tax ఏ చట్టం ప్రకారం ఏ రూల్సు ప్రకారం వసూలు చేస్తున్నారు ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి — Additional tax కాదు. Conditions of lease లో ఉన్నది అందులో food crops మాత్రమే grow చేయాలని ఉన్నది దానిని violate చేసి cash crops grow చేస్తే అంత ఏరియాలోను $33\frac{1}{3}\%$ extra పెనాల్టీ వేసి వసూలు చేస్తారు.

*Sri P. Rajagopala Naidu.*— Is it a penalty or a levy, we want to know.

*Mr. Speaker* —Call it what you want. They are collecting it.

*Sri P Rajagopala Naidu* — We are afraid that it may be extended to other parts

*Sri N. Ramachandra Reddy* — Where is the question of extension ? I have already answered that it is under the active consideration. The Revenue Board has recommended the case—to observe uniform principles.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —Additional tax అవుతుందా; లేక పెనాల్టీ అవుతుందా ?

*Sri N. Ramachandra Reddy* —It is only a penalty as the conditions of the lease are violated.

శ్రీ ఎం రాంగోపాలరెడ్డి :— Food crops వేయకుండా cash crops వేయడానికి కారణం ఏమిటి ? Food crops లో కంటె ఎక్కువ లాభం వస్తుందనా, లేక లాభం ఎక్కువ వచ్చినా ప్రభుత్వానికి ఇవ్వకూడదని వేస్తున్నారా ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి :—నాకు తెలియదు. Cash crops వేస్తే ఎక్కువ వస్తుందనేది స్పష్టమే కదా !

శ్రీ ఎస్ వేమయ్య (బుచ్చిరెడ్డిపాలెం) —అధ్యక్షా, Cash crops discourage చేయడానికని active consideration లో ఉంది కాబట్టి stay యిస్తారా ? జనరలుగా cash crops వేయకూడదు, food crops వేయాలనేది సొసైటీలకు పరిమితమైనదా ? ఇతర భూములకు ఎందుకు వర్తించకూడదు ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి .— ఇది లంకలకు సంబంధించినది కాని మిగతా వాటికి సంబంధించినది కాదు లంకలకు uniform procedure adopt చేస్తాము.

శ్రీ తెన్నేటి విశ్వనాథం — లంకలైనాసరే మనం ఏ శాసనాధికారం క్రింద ఫలానా crops పండించాలి మీకు లాభం వచ్చే పంట పండించకూడదని కండిషను వ్రాస్తున్నారు ?

*Sri N Ramachandra Reddy* — We want to encourage the food crops As scarcity of foodgrains is there, that condition has been there when leasing out the lands.

GRANT BY THE GOVENMENT OF INDIA FOR FLOOD HAVOC

79—

*765 (5297) Q.—*Sarvasri S. Vemayya, S Jagannadham* (Narasannapeta) *A. Sarveswara Rao and P O Satyanarayana Raju* (Kosigi):—Will the hon Minister for Revenue be pleased to state

(*a*) whether it is a fact that the Government of India has turned down the request of the State Government for reimbursements of Rs 4 6 crores spent on damage caused by the flood havoc, last year , and

(*b*) if so, the reasons therefor ?

*Sri N. Rmachandra Reddy* (*a*) The Government of India were requested to give a grant of Rs. 4 5 crores But they did not agree.

(*b*) The Government of India have stated that the assistance of the Central Government will be applicable only to that part of the expenditure which is in excess of the amount available in the Famine Relief Fund set up by the State Government in accordance with the recommendation contained in para 181 of the Second Finance Commission and further recommendation, if any, of subsequent Finance Commission in this respect.

శ్రీ ఎస్. వేమయ్య.—అసలు Government of India యిప్పటివరకు ఏమీ యివ్వలేదు. ఇచ్చేటట్లు చేయడానికి ప్రయత్నాలు ధర్మిలా చేశారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:— ప్రయత్నాలు చేసినాము. ముఖ్య మంత్రిగారు ప్రైమ్ మినిస్టరుగారిని కలిసినారు యూనియన్ ఫైనాన్సు మినిస్టరుగారిని కలిసినారు. ఇప్పుడుండే రూల్సు ప్రకారం మన దగ్గర amount కేటాయించినారు. అది exhaust అయిన తరువాత conditions ప్రకారం వీలుంటే యివ్వడం జరుగుతుంది లేకుంటే యివ్వడం జరగదని వారు చెప్పారు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— Exhaust అయిన తరువాత ఆలోచిస్తామన్నారు. ఏ account క్రింద అడిగారు? అడగవలసినది flood relief క్రింద గాని famine relief క్రిందకాదు రెండింటికి ఏమిటి తేడా?

*Sri N. Ramachandra Reddy*:—As against any contingency of floods, famine and drought conditions, every year we provide Rs 75 lakhs When we exhaust Rs. 75 lakhs, then only the Government of India will bear only 50% We have not exhausted this amount of Rs 75 lakhs—because there were some previous accumulations—all these funds were not yet exhausted Moreover there are certain conditions also Most of the amount, according to the Government, was spent on the repairs to roads, buildings, etc, and these types of expenditure will not be taken into consideration. That is the reply given by the Union Finance Ministry.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:—యూనియన్ ఫైనాన్సు మినిష్టరుగారు యిచ్చేటప్పుడు కొన్నిటికి మాత్రమే యిస్తారని repairs to roads and buildings కి యివ్వరని అన్నారు. ఏ పనులకు 50% యిస్తారు? ఆ కార్యక్రమాలకు మన గవర్నమెంటు ఎంత ఖర్చుపెట్టింది?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:— Famine Code ప్రకారం rehabilitation కు గాని ప్రత్యేకంగా construcion of buildings కి roads కి repairs కి యివ్వడం అందులో చేర్చలేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—Code లో ఏ ప్రకారం అయితే 50 % గ్రాంటు వస్తుందో ఆ ప్రకారం పంపించలేదా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:— దేనికి ఖర్చు పెట్టామో అదే పంపిస్తాము. హెచ్చు రావాలని head of account ఎట్లా change చేస్తాము.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—ఖర్చుపెట్టినది famine relief కోసమేకదా. అది అడిగారా?

*Sri K Brahmananda Reddy*:— In any case we are likely to get something, Sir.

*Mr. Speaker*:—Very encouraging.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—"We are likely to get" అన్నందుకు సంతోషం. Floods క్రింద damage అయిపోయేవి రోడ్లు, బిల్డింగ్సు కదా, వాటికి యివ్వము అనే మోస్తరుగా రూల్సుఉంటే ఏమిటి ప్రయోజనం?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—Code చేయవలసిఉంటే మొత్తం దేశానికి చేయవలసిన అవసరముంది కాని మన రాష్ట్రానికిమాత్రమే కాదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— వారికి వివరాలు పంపించవలసిన అవసరం లేదు. మొత్తం ఎంతో ఆ అంకె పంపిస్తే డబ్బువచ్చే అవకాశం ఉన్నదికదా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—డబ్బు యిచ్చేవారు రూల్సు ప్రకారం చూచుకుంటారుకదా!

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ):— మంత్రిగారు వివరాలు కలిపిస్తూ "accumulation of previous funds" అన్నారు. ఏఏ సంవత్సరాలు accumulation

అయినది ఆ సంవత్సరం famine లేదా? ఉంటే ఎందుకు ఖర్చు చేయలేకుండా పోయారు?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి.—ఖర్చు చేస్తూనేఉన్నాము. ప్రత్యేకంగా అనంతపురం జిల్లాలో బాగా ఖర్చు చేస్తూనే ఉన్నాము. చేసినప్పటికీకూడా కొంత accumulation ఉంది. Government securities లో పెట్టినారు ఇదివరలో 31-3-64 నాటికి 1.52 crores ఉండెను.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు - అవసరానికి తగినట్లుగా ఖర్చు పెట్టకపోవటంవల్ల accumulation రావడంయొక్క దుష్ఫలితం కనిపిస్తూనే ఉన్నది. దానిని serious గా తీసుకుని ఆ head క్రింద డబ్బు ఖర్చుచేసేవిషయం యిక ముందైనా ఆలోచిస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి.—Accumulation చేసుకుంటే గవర్నమెంటుకు వచ్చే సంతోషం ఏమీలేదు ఎంత నష్టం జరిగింది, ఎంత అవసరముంది అని చూసి దానిప్రకారం ఖర్చు చేస్తున్నాము. అంతేకాని Government of India నుంచి తీసుకొనడానికి మాత్రమేనని ఖర్చుచేసే ఉద్దేశ్యం అయితే ప్రయోజనము లేదు

శ్రీ జి లచ్చన్న (సోంపేట) —మంత్రిగారు శలవిస్తూ Famine Code దేశం మొత్తంమీద మారాలన్నారు. దానిని మన రాష్ట్రప్రభుత్వం మార్చుకొనడానికి అవకాశం లేదా?

*Sri N Ramachandra Reddy:*—Of course, the matter is also under active consideration now.

LANDS TO REFUGEES FROM CEYLON IN EAST GUDUR

80—

*806 (6104) Q —*Sri S Vemayya* Will the hon. Minister for Revenue be pleased to state ·

(a) whether it is a fact that delay is being made for last four years in issuing pattas for the lands bearing S No 1128, 1914 etc, in East Gudur village, Gudur Taluk, Nellore District to the refugees from Ceylon; and

(b) if so, the reasons therefor?

*Sri N Ramachandra Reddy* —(a) Yes Sir, but it is not known whether all the applicants for the land are actually refugees from Ceylon.

(b) Due to the loss of the original applications in transit to the Revenue Inspector and subsequent ban imposed on assignment.

శ్రీ ఎస్ వేమయ్య ·—అధ్యక్షా, నేను చాలా దఫాలు వ్రాసుకొన్నాను. కనీసం సిలోను నుండి వచ్చినవారు అవునా కాదా అని తేల్చుకోడానికి పిలిపించవచ్చు, నోటీసు ఇవ్వవచ్చు ఇంత దీర్ఘకాలంగా Pending లో ఉంచినందున చాలా అవస్థలు పడతారు. దానిని expedite చేస్తారా.

*Mr Speaker* An attempt is being made to trace the missing records After the records are traced, then the Government may take some action.

*Sri N Ramachandra Reddy* —They cannot be traced out, Sir. Therefore, applications have been called for and fresh instructions have been issued

శ్రీ వి శ్రీకృష్ణ —నాలుగు సంవత్సరాలు పట్టడానికి కారణం ఏమిటి ?

మిస్టర్ స్పీకర్.— చెప్పారు Records have been missing

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి —ముందర రెండు సంవత్సరాలు ban వచ్చింది.

SANCTION OF NEW SUBSIDY WELLS TO THE SAMITHIES

81—

*753 (5042) Q*Sri V Visweswara Rao.* —Willl the hon Minister for Irrigation and Agriculture be pleased to state

(*a*) whether the Government sanctioned new subsidy wells to the Samithis during the years 1963-1964 and 1964-1965. ,

(*b*) if so, how many New Well Subsidy were allotted to each block in Krishna district,

(*c*) whether the Samithis are implementing the reservation of 15%to the Scheduled Castes people , and

(*d*) how amny wells are allotted to the people having more than 10 acres and above ?

*The Minister for Irrigation and Agriculture* (Sri A C. Subba Reddy ) — A statement is placed on the Table of the House

*Statement placed on the Table of the House.*

(Vide L A Q No 81[*753(5042)]

Caluse (*a*) Yes, Sir

(*b*) and (*d*) ·

| *Sl. No.* | *Name of the Panchayat Samithi* | *Wells allotted to each block* | | *Wells allotted to people having 10 acres and above* | |
|---|---|---|---|---|---|
| | | 1963—64 | 1964—65 | 1963—64 | 196.—65 |
| 1 | Tiruvur | 48 | 10 | 32 | 4 |
| 2 | Jaggiahpet | 66 | 18 | 47 | 8 |
| 3 | Mylavaram | 54 | 16 | 16 | 4 |
| 4. | Nuzvid. | 96 | 16 | 21 | 2 |
| 5 | Kanchikacherla | 57 | 7 | 9 | 1 |
| 6. | Vissannapet | 48 | 12 | 15 | 7 |
| 7. | Nandigama | 108 | 11 | .. | .. |
| 8. | Kankipadu | 14 | 2 | 4 | .. |
| 9. | Gannavaram | 48 | 6 | 3 | .. |
| | Total | 539 | 98 | 147 | 26 |

(c) Yes, in most cases, the Samithis have followed the rule of reservation of 15% for Scheduled Castes and, in a few cases, it could not be followed either for want of applications or furnishing of sufficient security by them

శ్రీ వి. విశ్వేశ్వరరావు:—ఈ statement ప్రకారంచూస్తే subsidy wells నానాటికి తగ్గిపోతున్నాయి, చిన్న రైతులకు యివ్వాలని చెబుతూవచ్చారు పెద్ద రైతులకు యివ్వడానికి కారణం ఏమిటి?

ఎ. సి. సుబ్బారెడ్డి:—ఇక్కడ 1963-64 లో రూ 750 లు subsidy ఉండేది 1964-65 నుంచి రెండువేల రూపాయలైనది. ఉన్నడబ్బులోనే subsidy plus loan పెంచవలసివచ్చింది. అందువల్ల subsidy wells సంఖ్య తగ్గింది. పది ఎకరాలపైన ఉండేవారికి యిచ్చినారనేది పొరపాటు. పది ఎకరాలంటే మెట్ట పది ఎకరాలుండే వారుకూడా చాల బీదవారుగా ఉంటారు. అందువల్ల మాగాణీ 10 ఎకరాలుకంటె జాస్తివారికివ్వలేదు. మెట్ట పది ఎకరాలుంటె కొంతవరకు యిచ్చినారు.

శ్రీ వి కె. ఆదినారాయణరెడ్డి (గూటీ):— అధ్యక్షా, సబ్సిడీ బావులు grant చేయగానే డబ్బు సమితులకు అందినచోటకూడ సమితి రికమెండుచేసిన తరువాత మరల land mortgage bank కి వెళ్లి వారు రికమెండుచేసి గ్రాంటు చేసేవరకు డబ్బు ఇవ్వకూడదని ఈ మధ్య ఆర్డరు ఇచ్చారు దానివల్ల డబ్బు రాకపోవడము, వచ్చిన చోటకూడ సమితి రికమెండుచేసి తరువాత land motgage bank కి వెళ్లడము వల్ల ఆలస్యము కావడము. ఫలితము అమలులోకి రావడము లేదని మంత్రిగారికి తెలుసునా?

శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి:—పంచాయతీరాజ్ మినిష్టరు గారిని ప్రశ్నిస్తేబాగుంటుంది.

శ్రీ ఎస్. వేమయ్య:—అధ్యక్షా, Reservation 15% అని (1)లో specific గా వుంటే జవాబు చాల vague గా వుంది. Most of the cases అని చెప్పారు ఎంత పెర్సెంటేజి ఇచ్చారు? సెక్యూరిటీ లేకుండా ఇచ్చిన అప్లికేషన్సు ఎన్నో తెలియ చేస్తారా?

శ్రీ ఎ. పి. సుబ్బారెడ్డి:—1963-64 లో 20, 1964-65 లో 12 ఇచ్చారు. ఎక్కడైన సరియైన డాక్యుమెంట్సు లేక, అది ఎవరికైన తాకట్టుపెట్టివుండేచోట ఇవ్వ లేకపోయారు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:—దాని ప్రకారం 25,12 బావులు 15% reservation అవుతుందా? ఎన్ని cases విషయములో తాకట్టుపెట్టిన భూములువుంటాయి? ఆ భూమి first charge గవర్నమెంటుకి వుందికదా సెక్యూరిటీ అటువంటివారికి ఇవ్వకుండా తాకట్టుపెట్టారని, జాయింటు పట్టాలువున్నవని అభ్యంతరాలు పెట్టవలసిన అవసర మేమివుంది?

శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి:—Applications అసలే లేవు. ఉన్నవాటికంతా ఇచ్చారు. ఏదో ఒకటో రెండో ఈమాదిరి అభ్యంతరాల వల్ల ఇవ్వలేదు. ప్రభుత్వానికి సెక్యూరిటీ పెట్టినతరువాత first charge ప్రభుత్వానిది కాని ప్రభుత్వానికి సెక్యూరిటీ పెట్టకుండా first charge ఎట్లా అవుతుంది?

శ్రీ పి. రాజగోపాలనాయుడు :-అధ్యక్షా, ఈ సబ్సిడీలు బోరింగ్ పెట్టుకోడానికి కూడ extend చేశారా ?

శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి :-పంచాయతీరాజ్ మినిష్టరుగారిని అడగాలి

శ్రీ పి. నారాయణరెడ్డి (మైదుకూర్) :-అధ్యక్షా, 32 బావులు యిచ్చామని చెబుతున్నారు. సరిగా త్రవ్వలేదని ఎన్ని recover చేశారో చెబుతారా?

శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి :-డబ్బుఇచ్చే వరకు నా jurisdiction కలెక్షను అంతా వారిది.

శ్రీ పి. సుబ్బయ్య :-అధ్యక్షా, సబ్సిడీ రూ. 750లు ఇస్తున్నది రూ 1,000లకి 2,000 రూపాయలు ఇస్తున్నది రూ. 3,000 లకు పెంచాలి. జాయింటు పట్టా లున్నపుడు అంతాకలసి స్టేటుమెంటు ఇచ్చినప్పటికి ప్రత్యేకమైన పట్టావుంటే ఇస్తామని చెప్పడమువల్ల చాలమంది తీసుకొనడములేదు ప్రభుత్వమాలోచించి ఆ విధంగా వసతులు కల్పించడానికి ఏర్పాటుచేస్తారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి - రూ 750 ల loan, subsidy రూ. 2,000 కాగానే బావులు తగ్గిపోయినవి రూ. 3,000 లు అయితే ఇంకా తగ్గిపోతాయి జాస్తి బావులు అయ్యేదిఏమీలేదు.

శ్రీ పి సుబ్బయ్య :-అధ్యక్షా, సబ్సిడీ రూ. 750ని 1,000 కి, loan subsidy కలసినది రూ. రూ 3,000 లకు పెంచితే బావులు పూర్తిచేస్తారు. రూ. 2,000 వుంటే ఫండ్సు లేక బావులు పూర్తి అవక ఆగిపోతున్నవి. అందువల్ల ఇంకొక రూ 1,000 లు ఎక్కువఇస్తే పూర్తిచేస్తారు జాయింటు పట్టాలున్నవని ఇవ్వడము లేదు అంటున్నారు.

శ్రీ. ఎ. సి సుబ్బరెడ్డి — రూ. 1,000 లు సబ్సిడీ, రూ. 2,000 loan మొత్తము రూ. 3,000 లు అంటే పిండికొద్ది రొట్టె. అందువల్ల వారి సలహా ప్రకారమయితే బావులు తగ్గుతాయి అందువల్ల ఇవ్వడానికి లేదు. జాయింటు పట్టాలు అంటే legal opinion ఏమిటో నేను ఇప్పుడు చెప్పలేను.

శ్రీ పి. బాపయ్య (తిరువూర్) —అధ్యక్షా, ఏ సమితిలో అయినా allot చేసిన మొత్తానికి అప్లికేషన్సు రాకపోతే ఎక్కువ అప్లికేషన్సువున్న సమితులకు transfer చేసే దానికి అవకాశమువుందా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :-నాకు సంబంధించిన డిపార్టుమెంటు కాదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :-అధ్యక్షా, 10 ఎకరాలపైన భూమివున్నవారికి wells కి సబ్సిడీ ఇవ్వనక్కరలేదని సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండగా తీర్మానముచేశారు. అది Communicate చేశారు కాని 10 ఎకరాలపైన 147 మందికి ఒక సంవత్సరం, 26 మందికి ఒక సంవత్సరము rules ని violate చేసి ఇవ్వడము ఎందుకు జరిగింది?

శ్రీ ఎ.సి సుబ్బారెడ్డి.—అది Communicate చేసినట్లు నాకుతెలియదు జనరల్‌గా ఇవ్వకూడదనుకొన్నాము. అప్లికేషన్సు వున్నప్పుడు జనరల్‌గా ఇవ్వవచ్చు అప్లికేషన్సు లేనపుడు 10 ఎకరాలకంటె wet land తక్కువ వున్నపుడు మిగతావారికి ఇవ్వవచ్చునని oral గా అనుకొన్నారు కాని writing లో ఏమీలేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం.— అధ్యక్షా, జాయింటుగా పట్టాలున్నప్పటికి అనుభవములో వేరుగా వుంటే అతని share value చూసుకొని డబ్బు ఇవ్వవచ్చునని ప్లానింగు అడ్వైజరీ కమిటీలో నిర్ణయము తీసుకొన్నారు. దాని విషయము ఏమి చేశారు ?

శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి·—Legal opinion కావాలసి వుంటుంది

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—ఇందులో legal opinion ఏమిటో తెలవిస్తారా ?

శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి — ఇంకా వారు సలహాలు ఇవ్వవచ్చు. Legal opinion తీసుకొని సరిగా వుంటే చేయవచ్చు. Legal opinion ఇంకొక డిపార్టు మెంటు deal చేస్తుంది.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు (విజయవాడ-సౌత్) — అధ్యక్షా, ఈ ప్రశ్నకు సంబంధించిన చాల సప్లిమెంటరీస్ మంత్రిగారు వారికి సంబంధము లేదని పంచాయతీరాజ్ మంత్రిగారిని అడగాలని అన్నారు. ఈ రెండు డిపార్టుమెంట్సు ఒక మంత్రిగారికే ఇవ్వడము మంచిదేమో :

( No answer )

ADDITIONAL GRANTS FRO CENTRE FOR THE PROJECTS

82—

*264 (3078) *Q —Sarvasri P O. Satyanarayana Raju, N. Prasadarao (Khammam) M Pitchiah (Payakaraopeta) N Mohan Rao and G C Kondiah (Nellora)*: Will the hon. Minister for Irrigation and Agriculture be pleased to state .

(*a*) whether our Government have requested for additional grants from Centre for the completion of projects in our State , and

(*b*) if so, the nature of response by the Central Government

*Sri A.C. Subba Reddy*: (*a*) and (*b*)·—A note is placed on the Table of the House.

*Statement placed on the Table of the House*

[Vide L.A Q No 82 [*264 (3078)]

IRRIGATION

MAJOR PROJECTS —NAGARJUNASAGAR, POCHAMPAD AND TUNGABHADRA HIGH LEVEL CANAL.

The State Government represented to the Government of India in September, 1964 the need for additional Central assistance amounting

to Rs 20 86 crores for Nagarjunasagar, Tungabhadra High Level Canal and Pochampad Projects as indicated below to get accelerated benefits under the schemes :—

(Rupees in Crores)

| | Name of the Project | Additional amount asked for during | | |
|---|---|---|---|---|
| | | 1964-1965 | 1965-1966 | Total |
| 1 | Nagarjunasagar Project | 4 00 | 9 00 | 13 00 |
| 2. | Tungabhadra Project High Level Canal | 1 50 | 1 73 | 3 23 |
| 3 | Pochampad Project | 1 00 | 3.63 | 4 63 |
| | Total | 6 50 | 14 36 | 20 86 |

2 The Government of India have agreed only to the accelerated programmes under Nagarjunasagar project and Tungabhadra Project High Level Canal and released Rs 4 00 crores for Nagarjunasagar Project and Rs 25 crores for Tungabhdra High Level Canal during 1964-65 As regards the Pochampad Project, the Government of India considered that the existing Third Plan provision of Rs 3 67 crores is sufficient since the Project is still in the initial stage of construction During 1965-1966 additional assistance to the tune of Rs 9 crores for Nagarjunasagar and Rs 1 98 crores for Tungabhdra High Level Canal has been demanded and the matter is under the consideration of Government of India.

*Medium Irrigation Projects* —(1) *Assistance for schemes included in the III Plan and administratively sanctioned* —

For the following 5 sanctioned medium schemes the Government of India were requested to provide additional funds to a total extent of Rs 231 02 lakhs as detailed below :—

| | Name of the scheme | Estimated cost (in lakhs) | Amount required during working season 1965 | Amount required during working season, 1966 |
|---|---|---|---|---|
| | (1) | (2) | (3) | (4) |
| 1 | Varaha Reservoir Scheme (East Godavari District) | 38.47 | 13.00 | 25 47 |
| 2 | Pampa Reservoir Scheme (East Godavari District) | 46 44 | 20 00 | 26.44 |
| 3 | Kanupur Canal (Nellore district) | 69 50 | 25.00 | 44 50 |
| 4 | Lankasagar Project (Khammam district) | 36.26 | 15.00 | 21 26 |
| 5 | Nallavagu project (Medak district) | 40.35 | 15 00 | 25 36 |
| | Total | 231·02 | 88 00 | 143 02 |

The Government of India have stated that none of the above schemes qualify for special assistance according to the criteria llad down by the Agricultural Production Board According to the criteria, considerable progress should have been made on the schemes and that by accelerating the progress by providing additional funds during the last year of the III Plan, they could yield benefits during the first year of the Fourth Plan. They have not therefore, sponsored any of the schemes for special assistance.

*(ii) Assistance for schemes not yet cleared by the Planning Commission*

In addition, the Government of India were also requested to provide additional funds for the following *seven* schemes to a total extent of Rs 274 56 lakhs for the two working seasons 1965 and 1966

(*Rupees in Lakhs*)

| Name of the Scheme. | Estimated cost | Amount for the working season 1965 | Amount for the working season 1966 |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 1. Gandipalem Project (Nellore District) | 69 00 | 15.00 | 54 00 |
| 2. Kushastali Reservoir near Ammapalli village (Chittoor district) | 23 00 | 10 00 | 13 00 |
| 3. Peddavagu Project (Khammam district) | 51.00 | 20 00 | 31.00 |
| 4. Satnala Project (Adilabad district) | 49 73 | 15 00 | 34.73 |
| 5. Ukkuchettyvagu Project raising F.R L. at Koilsagar and constructing a pick up weir at Ramanapahad (Mahaboobnagar district) | 43 00 | 20 00 | 23 00 |
| 6 Mulavagu Project (Karimnagar Distict) | 20.57 | 10 00 | 10.57 |
| 7. Mattamavandla Cheruvu Kurnool District) | 18 26 | 9.00 | 9.26 |
| Total | 274.56 | 99.00 | 175.56 |

The Government of India have stated that none of the above schemes qualify for special assistance according to the criteria laid down by the Agricultural Production Board as stated above, and there fore they have not sponsored any of these projects for special assistance

*Programme of Emergent Lift Irrigation Schemes :—*

In August, 1964 the Government of India were requested to approve the proposal to this Government to take up 184 Lift Irrigation Schemes on rivers, streams and canals at a cost of Rs. 5 03 crores But these schemes were subsequently reviewed with reference to the guidelines furnished by the Government of India As a result, 109 schemes costing about Rs. 2 71 crores were forwarded to the Government of India They have recently conveyed their approval to 79 schemes at a total ofRs 86 68 lakhs to benefit about 40,000 acres in the state An additional assistance of Rs 15 lakhs has also been sanctioned by the Government of India for these schemes during 1965-66.

## POWER PROJECTS

While sending the annual plan for 1965-66 an additional assistance of Rs 7 40 crores was asked for Upper Sileru, Srisailam and Kotha gudem, Stage I projects as follows —

(*Rupees in lakhs*)

| Scheme | Provision in 1965-1966 |
|---|---|
| 1.Upper Sileru, Stage I . .. . | 100.00 |
| 2 Srisailam including Transmission and distribution . | 400 00 |
| 3, Kothagudem Thermal Scheme (Stage I) including Kinnerasani Project .. . . | 240 00 |
| | 740.00 |

Against the additional outlay of Rs. 740 lakhs demanded, the Planning Commission have agreed to provide an addtional asistance of only Rs. 3 00 crores.

## EXTENSION OF SUPPLY OF POWER TO AGRICULTURAL PUMPSETS FOR INCREASING AGRICULTURAL PRODUCTION

In addition to the above, Central assistance of Rs. 813.38 lakhs (Rs. 203.35 lakhs for 1964-1965 and Rs. 610.03 lakhs for 1965-1966) has been applied for, for certain schemes for extending power supply to rural areas for incresing agricultural productin. The Gover nent of India have, however, sanctioned an amount of Rs. 20.00 lakhs

only during 1964-1965 for financing the expenditure on energising tube wells. Consequent on the subsequent modification of the cost of the schemes to Rs 811 47 lakhs as against the original cost of Rs 813 38 lakhs, the Government of Inadia have been addressed for releasing the balance of Rs 791 47 lakhs (Rs. 811 47 lakhs—Rs. 20 00 lakhs) during 1965-1966 over and above the plan ceiling for power sector and their sanction is awaited.

## ROADS

The Governent of India had been approached in October, 1964 for a grant of Rs 7 50 lakhs for constructing a tunnel and open cuts across the Indrakiladri Hill in Vijayawada town to from approach roads to avoid traffic congestion on National Highways Nos 5 and 9 in Vijayawada Town. Accordingly, the Government of India have sancioned in December, 1964 Rs. 7 50 lakhs as a grant-in-aid for the above work

The Government of India were addressed to sanction a grant-in-aid of Rs. 150 00 lakhs towards new works under the programme of State Roads of Inter-State or economic importance during the Third Five Year Plan and they were also requested to allow the State Government to debit the excess expenditure of Rs 38.89 lakhs on the 14. items of such road works of the II Plan to the amount of Rs 150 00 lakhs But, the Government of India have rejected the proposals Thereafter, the Government of India were requested to sanction a grant-in-aid atleast of Rs. 38 89 lakhs which is the excess expenditure on committed itmes of the II Plan approved by the Government of India. This was also not agreed to by the Government of India. They have therefore, been requested at least to sanction a loan of Rs 38.89 lakhs. Their reply is awaited and this matter is being pursued with the Ministry of Transport.

శ్రీ వి. శ్రీకృష్ణ:—అధ్యక్షా, 1964-65 లో తుంగభద్ర హైలెవెల్ ఛానల్ కి 25 కోట్లు release చేశామని చెప్పారు అది ఏమి చేశారో చెబుతారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి —రు. 25 కోట్లు కాదు, అది పొరబాటు రు. 25 లక్షలు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా, ఈ సంవత్సరం నాగార్జున సాగర్ ప్రాజక్టుకు 18 కోట్లు ఇస్తారని మొదలు అనుకొన్నాము. అందులో ఒక కోటి రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చుకోవాలని, సెంట్రల్ గవర్నమెంటు 7 కోట్లు ఇస్తామని అన్నపుడు మొత్తము 17 కోట్లకు వస్తున్నది ఇప్పుడు 9 కోట్లు కన్పిస్తున్నది అది ఏమిటో చెబుతారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:—రు 18 కోట్లు కాదు. రు. 10 కోట్లు మనము ఖర్చు పెట్టినది. వారు 8 కోట్లు ఇస్తామన్నారు, రు. 7 కోట్లు ఇచ్చారు. ఆ ఒక కోటి కొరకు ప్రయత్నము చేస్తున్నాము.

THUNGABHADRA PROJECT LOW LEVEL CANAL

83—

*385 (5061) Q —*Sri P. O. Satyanarayana Raju* —Will the hon Minister for Irrigation and Agriculture be pleased to state :

(*a*) whether soil test was conducted in Tungabhadra Project Low Level Canal Ayacut area ,

(*b*) if so, whether the cropping pattern has been evolved as per the recommendation of the Agriculture Department ; and

(*c*) if not, the reasons therefor ?

*Sri A C Subba Reddy* —(*a*) Yes, Sir

(*b*) and (*c*) According to Agriculture Department the original cropping pattern contemplated was for irrigation of half wet, and half dry during 1st and 2nd crop periods. This pattern of cultivation did not find favour with the cultivators and resulted in lopsided development of wet area only. In order to achieve rapid development in both wet and irrigable dry crops, it was decided by the State Irrigation development Board in May 1961 to throw open the entire wet ayacut during the 1st crop season of 1371 Fasli and where under any D P or distributory the entire localised wet is not fully developed, water supplies may be arranged for the localised I D. ayacut for dry irrigation only

*Sri P.O. Satyanarayana Raju* —Whether the Government have received representations that black cotton soil localised as dry is not brought under cultivation

*Sri A. C. Subba Reddy* —Yes.

*Sri P O Satyanarayana Raju* —If so, when does the Government take necessary action to eliminate such lands, Sir ?

శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి:—గవర్నమెంటు ఒక అగ్రికల్చరల్ ఫారమ్ పెట్టి దానిలో C I 2 కాటన్ try చేస్తున్నది Try చేసి, succeed కాకపోతే తప్పకుండా దానిని delete చేయవలసి వుంటుంది.

శ్రీ పి ఒ. సత్యనారాయణరాజు —అవి వచ్చే వరకు betterment stop చేయిస్తారా ?

శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి.—ప్రత్యేక ప్రశ్న రెవెన్యూ మంత్రిగారికి వేయాలి.

శ్రీ టి. కె ఆర్ శర్మ.—అధ్యక్షా, C I 2 కాటన్ అవన్నీ కూడ ప్రయోగాత్మకముగా పరిశీలించడం జరుగుతోంది అన్నారు. అది జరుగుతూ వుంటే, ఇక్కడ వేసే దానికి వీలు లేని పరిస్థితి వుందనే విషయము కొన్ని స్థలాలనుంచి వచ్చినదా ? మనము నీరు ఇవ్వడము మొదలు పెట్టి 7 సంవత్సరాలైనది. అప్పటి నుంచి నీటిని ఉపయోగించడము లేదు. కాబట్టి black catton soil ని irrigated dry క్రింద localise చేసినదంతా కూడ exclude చేయడానికి వచ్చిన అర్జీలు పరిశీలించి తొలగించడానికి ప్రయత్నము చేస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:—ఉపయోగించకపోతే—saline అయినవని అప్లికేషన్సు ఇక్కడ వున్నవి ఉపయోగించితే salinity పైకి వచ్చినది ఇదీ ఉపయోగము. భూములు చెడిపోతున్నవని అర్జీలున్నవి. పరిశీలిస్తున్నాము

శ్రీ పి. సుబ్బయ్య:—ఈ విషయాన్ని నవంబరు 1, 2 తేదీల్లో జరిగిన కాన్ఫరెన్స్‌లో ఎత్తి చూపించాము. గవర్నమెంటు తప్పకుండా ఆలోచన చేసి చర్య తీసుకొంటామని చెప్పారు బ్లాక్ కాటన్ సాయిల్‌ను మాగాణిగా చేసి రెడ్ సాయిల్‌లో ఏ గ్రౌండ్‌నట్ వేస్తే బాగుంటుందని చెబితే ప్రభుత్వం హామీ ఇచ్చింది దానిని ఏ విధంగా ఆలోచిస్తారు?

శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి:—తప్పకుండా ప్రభుత్వం హామీ ఇవ్వటానికి వీలు లేదు. బ్లాక్ కాటన్ సాయిల్ అంతా వెట్ కల్టివేషన్ జరపాలంటే అక్కడ వాటర్ లేదు. డ్రై ఇర్రిగేషన్ క్రింద తీసివేయటమో, వుంచడమో రెండే కాని అదంతా మాగాణి క్రిందకు మార్చాలంటే వాటర్ లేదు

## EXCESS WATER OF TUNGABHADRA RESERVOIR FOR SECOND CROP IN KRISHNA DELTA.

84—

*229 (4854) Q.—*Sarvasri A Sarveswara Rao and K. Satyanarayana (Repalle)*: Will the hon Minister for irrigation and Agriculture be pleased to state.

(*a*) whether the Government of Mysore have been permitting the State Government to utilise the excess water year after year without conferring any right from the Tungabhadra Reservoir for growing a second crop in the Krishna Delta;

(*b*) if so, how much water was utilised by this Government and how much amount was paid for the last three years; and

(*c*) will the Government make a special effort and convince the Government of Mysore to allow water for the second crop in West Godavari District?

*Sri A.C. Subba Reddy:* (*a*) Yes, Sir.

(*b*) The quantity of water released exclusively for second crop in Krishna Delta during the last three years is as follows.—

| *Year.* | *Specific Releases.* |
|---|---|
| 1962-63 | .. 8 201 T.M.C. |
| 1963-64 .. | .. 13 328 T.M.C. |
| 1964-65 | .. 13.318 T.M.C. |

No amount has yet been paid for these years.

(*c*) Government are making every effort for the release of Tungabhadra waters for 2nd crop in Krishna Delta and some of the areas of West Godavari District covered by Krishna Eastern Delta are already being supplied with water for second crop from the Tungabhadra Reservoir.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :—వెస్ట్ గోదావరిలో వుండే కృష్ణా ఈస్టరన్ డెల్టాకు సంబంధించిన భాగంలో తుంగభద్ర రిజర్వాయరునుండి వాటర్ సప్లయి అవుతున్నట్లు చెప్పారు, అది నిజమా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—నిజం కాబట్టే చెబుతాము అబద్ధం అయితే ఎందుకు చెబుతాము ?

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :—వారికి మనకువున్న ఎగ్రిమెంటు ప్రకారం ఇవ్వ కూడదని చెప్పారుకదండీ.

శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి :—కృష్ణా ఇరిగేషన్ సిస్టమ్ అన్నారు కాని వెస్ట్ గోదావరికి ఇవ్వకూడదని చెప్పలేదు Under the irrigation system of Krishna delta ఇవ్వవచ్చును అని వుంది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—ఈ సంవత్సరం ఎన్ని ఎకరాలకు ఇవ్వబోతున్నారు. ఎంత టి. యం. సి. వాటర్ రాబోతున్నది ? కారణం ఏమిటంటే రేపు 24న మీటింగ్ వుంది.

*Sri A. C. Subba Reddy*.—I cannot say anything

శ్రీ టి కె. ఆర్ శర్మ :—ఈ సంవత్సరం ఇవ్వటానికి మైసూరు ప్రభుత్వం వారు అంగీకరించారా, అంగీకరిస్తే ఎంత నీరు ఇవ్వటానికి ఒప్పుకొన్నారు, అయితే దానికి పరిహారంగా ఏమి చెల్లిస్తున్నాము ? రెండు సంవత్సరాలనుంచి డబ్బు రూపంగా పరిహారం ఇస్తున్నామా లేక మరో రూపంలో ఇస్తున్నామా ?

*Sri A C. Subba Reddy*:—We have to pay royalty on this every year for the water used వారు ఎకరం దామాషాగా అడుగుతున్నారు. మేము టి ఎమ్ సి. వాటర్ ఎంత వస్తుంది, అక్కడ లెటౌట్ చేసే వాటర్ ఎంతవుతుందనేది చూస్తున్నాము. It is under dispute and we are trying to compromise on these issues. Any supplementary on this will not be proper.

*Mr. Speaker*:—I think the Chief Minister seems to have made some statement on this after his return from Delhi

*Sri A. C Subba Reddy*:—Yes. By the time we want water they have agreed to let out water on condition that we have to supply them 20 M Watts, but these 20 M Watts we will replace through Madras and some other points There seems to be about 90,000 cusecs of water. It is not even 7 or 8 thousand cusecs of water in the river. మన ఇంజనీర్స్ స్టడీ చేయాలి. It is only after that we can know the exact position

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—వాటర్ వున్నదో లేదో అనుమానంగా చెబుతున్నారు Rainfall statistics మేము స్టడీ చేశాము వెస్టర్న్ ఘాట్స్ క్రింద ప్లస్‌లో వుంది కాని మైనస్‌లోలేదు. రైన్ ఫాల్ తగ్గలేదుకదా మరి రివర్‌లో వాటర్ ఎలా తగ్గింది ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—స్టడీస్ ఎలా వున్నాయంటే-ఈ సీజన్‌లో they have got much power. They themselves will give it దానిని బట్టి

చూస్తే వెస్టర్న్‌ఘాట్స్‌లో రైన్ తగ్గలేదు కృష్ణలో నీరు రాలేదు ఎక్కడకు పోయిందో తెలియదు టెక్నికల్‌గా స్టడీ చేయిస్తే మనం తెలుసుకోగలము

శ్రీ తెన్నేటి విశ్వనాథం .—వెస్టర్న్ ఘాట్స్‌లో రైన్‌ఫాల్ తగ్గినప్పుడు, కృష్ణలో, తుంగభద్రలో నీరు తగ్గితే ఎక్కడైనా అనాథరైజ్డు డైవర్షన్ జరుగుతున్న దేమోననిపిస్తుంది, అది జాగ్రత్తగా చూస్తారా ?

*Sri A. C Subba Reddy* —There is no unauthorisid diversion last year and this year.

డాక్టర్ టి వి యస్. చలపతిరావు:—రైన్‌ఫాల్ నార్మల్‌గా వుంటే రివర్‌లో వాటర్ తక్కువగావుంటే స్టీలింగ్‌కూడా లేదన్నారు కనుక రివర్‌బెడ్ యొక్క ఎబ్జార్‌ప్షన్ పవర్ ఇంక్రీజ్ అవుతున్నదేమో ఇన్వెస్టిగేట్ చేయిస్తారా ?

శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి ·—ఎబ్జార్‌ప్షన్ పవర్ కాదు. వెస్టర్న్‌ఘాట్స్‌లో రైన్‌ఫాల్ పడితే జనరల్‌గా వెంటనే అరేబియన్ సీ లోకి పోతుంది. కొద్దిగా తప్పించుకొని ఈ వైపు వస్తుంది. రైన్‌ఫాల్ త్రూఅవుట్ వుంటే తప్ప తెలుగులో జోడు అంటారు, ఆ జోడు వుండదు. కొండ మీద పడితే వెంటనే జారిపోతుంది. ప్లేన్స్ మీద పడితే కొన్నాళ్లపాటు వాటర్ వస్తుంది.

శ్రీ టి. కె. ఆర్. శర్మ :—ఈమధ్య ముఖ్యమంత్రిగారుచేసిన స్టేటుమెంటును తాముకూడా రిఫర్‌చేశారు. మనం 25 మెగావాట్ల విద్యుచ్ఛక్తి మైసూరు ప్రభుత్వానికి ఇవ్వటానికి ఒప్పుకోవటం జరిగింది అక్కడ్నుంచి నీరు రావటం ట్రిప్పింగావుంది. మనం రెండు విధాలా నష్టపడే పరిస్థితి ఏర్పడుతున్నదేమో ప్రభుత్వం ఆలోచిస్తున్నదా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—25 మెగావాట్ల విషయంకూడా చెప్పాను, వారు ఎనదర్ పాయింట్స్‌లో ఇస్తారు. ఆ పోర్షన్‌లో సప్లయి చేయటానికి వారికి లైన్స్‌లేవు కాబట్టివారు అడుగుతున్నారు. Otherwise they themselves will do it.

MINOR IRRIGATION WORKS IN JAGATYALA TALUK.

85—

*454 (5429) Q —*Sri K Lakhsminarasimha Rao (Jagtial)*·—Will the hon. Minister for Irrigation and Agriculture be plased to state .

(a) the number of new anicuts and minor irrigation works for which survey has been done in Jagatyala taluk during the years 1963-1964 and 1964 65 respectively together with the names of concerned villages ; and

(b) the particulars of the works sanctioned therein so far ; and

(c) the amount of allotment made for the said works ?

*Sri A C. Subba Reddy*. (a) During 1963-1964, three schemes were surveyed. They are .—

(i) Anicut across Vanapamu vagu, Chilvakodur village.

(ii) Anicut across branch of Jungle Nala Chilvakodur village

(iii) Desai Panjar mott, Thakkalapalli village

During 1964-1965, one scheme viz., " Scheme for an anicut across Suddala mott in vagnoor village" was surveyed

(b) Out of the bove 4 schemes two schemes were sanctioned as given below ;

| Name of the Scheme | Ayacut Ac. C. | Amount. |
|---|---|---|
| (i) Desai Panjar mott, Thakkalapalli village | 61–00 | 20,700.00 |
| (ii) Anicut across Vanapamruvagu Chilvakodur village | 200–00 | 24,300–00 |

(c) Rs. 45,000.

శ్రీ కె లక్ష్మీనరశింహారావు —ఎన్ని ప్రారంభం అయ్యాయి, ఎన్ని పూర్తి అయ్యాయి ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —రెండు తీసుకొన్నామని చెప్పాము దాదావు 6 స్కీమ్స్ ప్రారంభమయ్యాయి. 63 ముందు సర్వే అయ్యాయి. 6 ప్రారంభం అయ్యాయి They Cost Rs. 12,53,750 నాలుగు సర్వేచేసి వాటినికూడా శాంక్షన్ చేశాము.

## New Irrigation Works in Palamaner Taluk

86—

*396 (4602) Q —*Sri P Rajagopal Naidu*:—Will the hon Minister for Irrigation and Agriculture be pleased to state .

(a) whether any estimtes were prepared for new irrigation works in Palamaner taluk, Chittoor District after the relaxation of Palar basin rules, and

(b) if so, the names of the works ?

*Sri A C. Subba Reddy :* (a) Yes, Sir.

(b) A preliminary estimate was prepared for the construction of an anicut across the Koundinya river near Palamaner—Kuppam road—crossing for feeding Pedda Chreuvu of Palamaner

## Supply of Water to the Ryots of Dendulur

87—

*426 (5326) Q —*Sri S. Vemayya* :—Will the hon. Minister for Irrigation and Agriculture be pleased to state.

(a) whether it is a fact that the ryots of Dendulur area, in West Godavari District refused to pay the water cess as the authorities failed to supply water in time, even for 300 acres, during the current Fasli and

(b) if so, the action taken by the Government ?

*Sri A. C. Subba Reddy* :—(*a*) No, Sir.

(*b*) Does not arise.

శ్రీ ఎస్. వేమయ్య : — అది ఏ source క్రింద ? ఆ source క్రింద complaints వస్తున్నాయా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి —అధ్యక్షా, ఇది pumping scheme క్రింద వుండేది. అటువంటిది చెడిపోయింది. గుండ్లెరు నుండి water supply చేశారు గనుక దానికి water rate దండినారు. వారు కట్టినారు. అయితే P W D వారు తమ ఖర్చులు కూడా కావాలన్నారు దానిమీద తకరారు వుంది. యీ విషయాన్ని కలెక్టరుగారు విచారిస్తున్నారు.

## Restoration of Minor Irrigation Sources in the State during 1964-65.

88—

*409 (5198) Q.—*Sarvasri K. Mara Reddy (Rajampet) and P. Gu ... iah* : Will the hon. Minister for Irrigation and Agriculture be pleased to state :

(*a*) the number of Minor Irrigation sources restored during 1964-65 in the State and the total area that was brouhgt under irrigation ;

(*b*) what was the amount spent , and

(*c*) whether the target was achieved ?

*Sri A. C. Subba Reddy*.—(*a*) The number of minor irrigation sorces restored during 1964-65 in the state were 1,895. The total area that was brought under irrigation was 65,403 acres. Out of that Waltair circle figures are not available

(*b*) Rs. 147 17 lakhs

(*c*) No definite targets for development of ayacut have been fixed The progress can be watched at the end of 1965-66, as full development of the ayacut could not be achieved in the same season in which the schemes were completed The financial targets have been achieved on the whole

## Best Panchayats and Panchayat Samithis in the State during 1964-65.

89—

*61 (5133) Q.—*Sri K Mara Reddy ( Put by* P. *Rajgopal Naidu)* : Will the hon. Minister for Panchayat Raj be pleased to state :

the names of the best Panchayat and Panchayat Samithis selected during 1964-1965 in the State ?

*The Minister for Panchayat Raj (Dr M.N. Lakshminarasaiah)*

The State Level Judging Committee met on the 22nd and 30th September, 1965 and selected Budhavaram Gram Panchayat, Krishna District and Toopran Gram Panchayat, Medak District as the best

Gram Panchayats for the year 1964-65 for the Andhra and Telangana regions of the State respectively Ganapavaram Panchayat Samithi, West Godavari and Mudhole Panchayat Samithi, Adilabad District were alslo adjudged as the best Panchayat Samithis for the year 1964-65 for the above two regions of the State.

### G.O AFFECTING THE SERVICE CONDITIONS OF V.L Ws.

90—

*102 (6061) Q.—*Sarvasri S. Vemayya, G C. Kondaiah and S Jagannadham* :— will the hon. Minister for Panchayat Raj be pleased to state

(a) whether the Government have issued a G.O No 411, dated 1-4-1965, (Panchayati Raj, Establishment IV) affecting the service conditions of the Village Level Workers, Gramsevikas to opt out to the Panchayat Raj Service , and

(b) if so, what are the advantages to the employees who have been thus transferred to the Panchayat Raj Service ?

*Dr. M.N Lakshminarasiah* (a) Yes, Sir.

(b) The implementation of the orders has been stayed by the High Court on a Writ filed by the village level workers.

శ్రీ పి. రాజగోపాలనాయుడు .— అధ్యక్షా, ఇప్పుడు Administrative Reforms Committee V. L. Ws ను తీసివేయాలని recommendation చేసిందని పత్రికలలో వచ్చింది దానిని మీరు consider చేస్తున్నారా ?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :— అది యింకా మా డిపార్టుమెంటుకు రాలేదండి.

శ్రీ వి. శ్రీకృష్ణ :— అధ్యక్షా, యిప్పుడు పంచాయతీరాజ్ డిపార్టుమెంటుకు opt చేసుకోవలసి వుంటుందని చెప్పారు ఆ విధంగా opt చేసుకోకపోతే వారికి alternative ఏమిటి ?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య .— Alternative ఏమీ లేదు. Opt చేసుకోకపోతే service ను విడిచిపెట్టి పోవలసి వస్తుంది.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అది option ఏ విధంగా అవుతుంది ? మీరు compulsory గా పంచాయితీరాజ్ డిపార్టుమెంటుకే opt చేసుకోవాలని అంటున్నారు.

డాక్టర్ ఎం ఎన్. లక్ష్మీనరసయ్య :—ఆ విధంగా చేయకపోతే alternative గా rules permit చేయవు. వారంతా మొదట నుండి Government servants గానే treat చేయబడ్డారు. The V L. Ws were appointed prior to the formation of the Panchayat Raj institutions.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—గవర్నమెంటు ముందు appoint చేశారు. ఇప్పుడు change చేశారు వారికి services కు guarantee లేకపోతే ఎట్లా ?

డాక్టర్ ఎం. ఎన్ లక్ష్మీనరసయ్య :— Full guarantee వుంది. ఇదివరకు service conditions యిప్పటికినీ వున్నాయి

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, మరి వాళ్ల service, జీతం affect అవుతాయి కదా ? Promotions విషయంలో juniors అయిపోతారు కదా ?

Dr M N. Laxminarasaiah :—Nothing will be affected. Another thing is, I do not want to say anything because it is in the High Court.

INTRODUCTION OF PASS BOOK SYSTEM FOR CREDIT TO THE RYOTS

91—

*821 (6283) Q.—Sri S Vemayya.—Will the hon. Minister for Co-operation be pleased to state

(a) whether any proposal for intorducing the "Pass Book" system indicating the quantum of credit to which the ryots are entitled is under consideration of the Government , and

(a) if so, when the said system will be introduced ?

*The Minister for Co-operation (Sri T. Ramaswamy)* (a) Yes, Sir.

(b) A sub-committee which has been appointed for the purpose is examining the scheme After a decision is taken by the Sub-Committee on this proposal, and after it is examined by Government the decision will be taken

శ్రీ యస్. వేమయ్య :— అధ్యక్షా, ఈ system finalize అవుతుందా ? యిప్పుడు యీ book మీదనే credit facilitis యిస్తారా ? లేకపోతే మళ్లీ ఎవో రికార్డులు చూసే అవసరం వుంటుందా ? యీ పద్ధతి ఎప్పుడు. అమలులోకి వస్తుంది ?

శ్రీ టి. రామస్వామి :— మేము వేసిన sub-committee యింకా report యివ్వలేదు ఇచ్చిన తరువాత విచారణ చేస్తాము కావాలి అనుకుంటె వారికి యిచ్చిన terms of reference చెప్పుతాను వారు ఏమి సలహా యిస్తారో యిప్పుడే ఊహించి చెప్పడం కష్టం.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—అధ్యక్షా, ఈ sub-committee లోని members ఎవరు ? వారికిచ్చిన terms of reference ఏమిటి ?

*Sri T. Ramaswamy*:

1. Sri Raghothama Reddy, Chairman.
2. „ P. Thimma Reddy, President A.P.C.C., Member.
3. „ Sithapati Rao, Manager, State Bank of India
4. „ Malhotra, Managing Director of State Co-operative Bank.
5 „ Dattetreyulu, Secretary, Andhra Pradesh Land Mortgage Bank.

6 Sri C.M Kariappa, Registrar of Co-operative Societies.

7. ,, Desikan, Dy. Secretary to Government, Revenue Department

8. ,, C. L. Sastry.

The entire property should be taken into account for determining the credit worthiness of the cultivator. The amount should be shown in the pass book and the cultivator should be able to obtain money from any Bank anywhere and repay it when it is possible. The collecting agency should be specified. The property should be mortgaged only to the extent necessary.

Centralisation of all agencies for collection. Preparation of pass books by the Revenue Department While preparing the pass book the question of tenant in possession and the landlord etc., should be considered and the extent to which the Commercial bank should set apart a portion of the resources for giving the loans to farmers. Formation of credit consortiums.

శ్రీ వంకా సత్యనారాయణ :—అధ్యక్షా, యీ terms of reference ను బట్టిచూస్తే యిటువంటి చిన్నదానికి కమిటీలనువేసి ప్రభుత్వం ధనం దుర్వినియోగం చేసేకంటె ప్రభుత్వమే తమ రివిన్యూ డిపార్టుమెంటుద్వారా నిర్ణయంచేసివుంటె బాగావుండేది. కాకపోతే Revenue Department యొక్క pass book ను పట్టినగతే దీనికికూడా పట్టకుండా ప్రభుత్వం జాగ్రత్త వహిస్తుందా? యీ pass book ను expedite చేస్తారా?

శ్రీ టి. రామస్వామి:—అసలు అవసరమాలేదా? అవన్ని కమిటీవారి రిపోర్టు చూసినతరువాత ఆలోచిస్తాం.

శ్రీ వి. శ్రీకృష్ణ:—అధ్యక్షా. యిప్పుడు ఒక ప్రశ్నకు సమాధానం రాలేదు. అసలు terms of reference ను బట్టి చూస్తే దీనికి Sub-Committee అవసరమా? ఎందుచేత?

శ్రీ టి. రామస్వామి:—Sub-Committee అవసరం. ఎందుచేతనంటె credit worthiness of the farmer ఆతనికి కావలసినఅప్పు వివరాలు వగయిరా తెల్పడానికి అవసరం. ఆవిధంగా settle చేస్తే బాగావుంటుందని వేశాం.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—దీనిలో non-official members గా సర్వశ్రీ రఘోత్తమరెడ్డి, తిమ్మారెడ్డి వగయిరాలను వేశారు. యింక ఎవరికి యీ subject ను గురించి తెలియదా?

శ్రీ టి. రామస్వామి:—వారికి కొంత అనుభవంవుందని వేశారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—అంతకంటె అనుభవంగలవారున్నారు.

శ్రీ టి. రామస్వామి:—నేను దానిని కాదనడంలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా, ఆ రిపోర్టు ఎప్పుడువస్తుంది? సమితులకు ఎరువుల పంపకం యిచ్చాక ఎక్కడబడితెఅక్కడ తీసుకోమంటున్నారు.

ఒకదానితో మరొకదానికి సంబంధంలేకుండా పోతోంది. యీ అన్నింటికి కలిపి ఒకే pass book వుంటె బాగుంటుంది.

శ్రీ టి. రామస్వామి.—నేనిప్పుడేమి చెప్పగలను? వారి రిపోర్టు రావాలి. అప్పుడు examine చెయ్యాలి

శ్రీ వి. విశ్వేశ్వరరావు.—Pass book అవసరం అనే అందరు అభిప్రాయ పడుతున్నారు. కాబట్టి ప్రభుత్వమే దీనిని examine చేసి నిర్ణయం తీసుకోవచ్చునుగదా?

శ్రీ టి. రామస్వామి:—గవర్నమెంటు నిర్ణయించడానికి కావలసిన material కోసమే యీ Sub-Committee వేయడం జరిగింది. వారిసలహాలు అందినతరువాత Government examine చేసి నిర్ణయిస్తుంది.

శ్రీ వి విశ్వేశ్వరరావు.—గవర్నమెంటు యీ కమిటీని ఎప్పుడువేసింది?

శ్రీ టి. రామస్వామి:—29-3-65.

*Mr. Speaker*:—Has any time been fixed before which the recommendations of the committee should be received?

*Sri T Ramaswamy*.—No time is fixed. It was asked to submit the report at an early date

*Mr Speaker* :— Any how send a reminder and see that it is expedited.

*The Chief Minister* (*Sri K. Brahmananda Reddy*).—The matter is not free from difficulties. Several aspects have to be looked into. అందుచేత ఇదంత simple matter కాదు. Pass book వుండాలనే అభిప్రాయం మనకు వున్నా యిందులో చాలా implications వున్నాయి. అందుకని వారిమధ్య నావద్దకు వచ్చారు. Sri Raghottam Reddy saw me and told me the difficulties and all about that. He said he is expediting the report. After the report comes, we will certainly discuss this matter.

## REPAIRS OF HIGHWAYS ROADS IN BADWEL TALUK

92—

*463 (5516) Q.—*Sri P. Narayana Reddy*:—Will the hon. Minister for Public Works be pleased to state :

(*a*) the amount of expenditure incurred for the repair of the Highways roads in Badwel taluk, Cuddapah District during 1963-64 and 1964-65 respectively ;

(*b*) the length of roads black-topped (in miles) in the said taluk during 1963-64 and 1964-65 respectively ; and

(*c*) the length of new metal roads laid during the above period in the said taluk ?

*The Minister for Public Works (Sri T V Raghavulu)* —The details are given below —

| | During 1963-64 | During 1964-1965. |
|---|---|---|
| (a) | .Rs 6,22,914 | Rs. 4,69,601 |
| | M.F | M.F. |
| (b) .. | 18.2 | 22.0 |
| (c) | 19.0 | 4 0 |

## WRITTEN ANSWERS TO QUESTIONS

### ROAD BETWEEN PALAVANCHA AND DAMMAPET

93—

*557 (876) Q.—*Sri A. Ramachanhra Reddy* —Will the hon. Minister for Public Works be pleased to state:

(a) the progress made so far in the construction of a road between Palvancha and Dammapet,

(b) the amount spend so far ; and

(c) what is the estimated cost of this scheme ?

A —

(a) The formation work has been let out and it is in progress.

(b) Rs. 29,957 to the end of June, 1965

(c) Rs. 4.50 lakhs.

### DELAY IN CONSTRUCTING KHAMMAM-YELLANDU ROAD

94—

*556 (875) Q —*Sri A Ramachandra Reddy:*—Will the hon Minister for Public Works be pleased to state.

(a) the reasons for the abnormal delay in the construction of Khammam-Yellandu road ;

(b) the amount spent so far on this road ; and

(c) when the same is likely to be opened for vehicular traffic ?

A.—

(a) There is no abnormal delay in the construction of Khammam-Yellandu road.

(b) Rs. 20,60,000.

(c) It will take a month.

### HANDLING OF STATE GOVERNMENT MATTERS IN THE SUPREME COURT.

95—

*172 (1627) Q.—*Sarvasri A. Vasudeva Rao (Huzurnagar) K. Rajamallu (Chinnur)*: Will the hon. Minister for Law and Prisons be pleased to state :

(a) what is the annual establishment charges for the senior counsel and advocate-on-record dealing with tall the State Government matters in the Supereme Court , and

(b) what was the previous practice for dealing with such matters in the Supreme Court ?

A —

(a) There is no establishment sanctioned for this Government's Senior Counsel and Advocate -on-Record in the Supreme Court

(b) In the past, this Government were participating in the Central Agency Scheme of the Ministry of Law, Government of India, under which the Government Advocates in the Central Agency Section at New Delhi were acting as Advocates on-Record and arranging for the drafting and pleading work in every case of the State Government in the Supreme Court

ABOLITION OF POSTS OF JUDICIAL SECOND CLASS MAGISTRATES

96—

*1014 (1482-B) Q —*Sri A. Sarveswara Rao.*—Will the hon Minister for Law and Prisons be pleased to state .

(a) whether the Government have taken any decision to appoint Munsiff Magistrates in Andhra area abolishing the posts of Judicial Second Class Magistrates, and if so the need to take this decision, when the centuries old existing system is functioning most efficiently,

(b) whether the Government have examined the scheme of absorbing the existing Judicial Second Class Magistrates including the temporary Magistrates who were selected in September, 1962 by the High Court by a Committee of three Judges in case the new scheme is implemented ,and

(c) the expenditure involved in the implementation of the new scheme ?

A.—

(a) The answer is in the affirmative The Government decision to have one Munsiff Magistrate in each taluk as obtaining in Telengana area is taken to bring uniformity in the State and also in the interests of litigant public.

(b) The question of absorption of Judicial Second Classe Magistrates in the upgraded posts to be created under the new set up has not come up for consideration of the Government as the detailed proposal of introducing new set up of courts on a phased programme is now under consideration of Government.

(c) In view of emergency the scheme is proposed to be implemented in the three districts of Anantapur, Cuddapah and East Godavari. It will not involve any additional expenditure for the reorganisation of the Courts in them.

### LOCATION OF A DISTRICT MUNSIFFS COURT IN EVERY TALUK

97—

*1025 (1433-U) Q.—*Sarvasri R. Rajagopala Naidu, T. K. R. Sarma and Ramachandra Rao Deshpande(Narayankhed)* Will the hon. Minister for Law and Prisons be pleased to state .

(a) whether the Government have decided to locate a District Munsiff Court in every taluk in the State ; and

(b) if so, what steps are taken in this regard ?

A.—

(a) The answer is in the affirmative

(b) It is proposed to implement the scheme in a phased programme. For the present it will be confined to the districts of Anantapur, Cuddapah and East Godavari

### JUDICIAL SECOND CLASS MAGISTRATE COURT, SATYAVEDU

98—

*83 (5740) Q —*Sri T Balakrishnaiah (Satyavedu)* —Will the hon. Minister for Law and Prisons be pleased to state .

(a) whether any estimate has been prepared for construction of a Pucca Office building for the Judicial Second Class Magistrate Court at Satyavedu ; and

(b) whether the estimate has been sanctioned and when the work is likely to be taken up ?

A.—

(a) The answer is in the affirmative.

(b) The answer is in the affirmative. The Chief Engineer, Public Works Department (Buildings) has issued necessary instructions to the Superintending Engineer, Public Works Deparment, Cuddapah Circle to get the work started immediatey and to furnish a compliance report.

### PURCHASE OF LAND BY THE R T.C. AT HANMAKONDA FOR BUS DEPOT.

99—

*57 (5098) Q —*Sri A. Venkateswar Rao (Narasampet)*.—Will the hon. Minister for Labour and Transport be pleased to state :

(a) whether Road Transport Corporation purchased a plot at Hanamkonda, Warangal District for construction of a Bus Depot ;

(b) if so, what is the total amount paid towards compensation; and

(c) what is the cost per yard prevailing in the surrounding areas?

A—

(a) No, Sir But the Road Transport Corporation has decided to acquire lands in Hanamkonda for the construction of Bus Depot and Bus Stand etc.

(b) No compensation has yet been paid to the parties.

(c) The cost per sq yard in the vicinity ranges from Rs. 0-25 paise to Rs 1-67 paise upto July 1963 Thereafter there is a sharp rise in the price upto Rs 10.

ROUTE PERMITS BETWEEN VIJAYAWADA AND MANGALAGIRI

100—

* 85 (5781) Q.—*Sri V Visweswara Rao.*—Will the hon. Minister for Labour and Transport be pleased to state :

(a) whether the Government allowed the Guntur and Krishna Regional Transport Officers to open a route from Vijayawada to Mangalagiri ;

(b) if so, how many permits were issued on this route; and

(c) when was this route taken over by the Road Transport Corporation ?

A—

(a) Yes Sir, the Government permitted opening of the following two fair weather routes between Mangalagiri to Vijayawada in the interest of the travelling public .

(1) Mangalagiri to Vijayawada *via*. Cement Nagar and Narasimhaswamy Temple ; and

(2) Vijayawada to Mangalagiri *via* Yenapalem

(b) Two permits were so far issued on the fair weather route Vijayawada to Mangalagiri *via*. Cement Nagar and Narasimhaswamy Temple. The permit in respect of the other route is still under consideration of the Regional Transport Authority, Guntur.

(c) The routes referred to above are only fair weather routes and they have not been notified There is no all weather route between Mangalagiri and Vijayawada. The route Guntur to Vijayawada which touches Mangalagiri was taken over by the Andhra Pradesh State Road Transport Corporation on 25-12-1958 The question of taking over this route by Road Transport Corporation does not arise.

TAKEN OVER VILLAGES IN VISAKHAPATNAM DISTRICT.

406—

*992 Q.—*Shri P. V. Ramana* :—Will the hon. Minister for Revenue be pleased to state :

(*a*) how many villages (Estates) are yet to be taken over by the Government in Visakhapatnam district, and

(*b*) what is the reason for delays ?

A—

(*a*) Six Villages *viz.*

1. Paderu
2. Barisingi
3. Sindhiput
4. Neelamput.
5. Garida, and
6. Puritipenta

(*b*) Further enquiries with subordinate officers and courts are pending in respect of Paderu, Barisingi, Garida and Puritipenta villages. As regards Sindhiput and Neelamput villages, action is being taken to notify them as under tenure estates under section 1 (4) of the Estates Abolition Act 1948.

ABOLITION OF MALGUZARI SYSTEM AND MUTTADARI SYSTEM.

407—

*944 (1684)-*Sarvasri A. Sarveswara Rao and V. Satyanarayana* :— Will the hon. Minister for Revenue be pleased to state :

(*a*) whether the regulations for abolition of Malguzari system of land tenure prevalent in Nugur Taluk (Khammam District) and Muttadari System prevalent in certain district have been finalised and issued; and

(*b*) if so, whether Tribes Advisory Council of this State and Tribal Cultural Research and Training Institute have suggested any changes in the draft regulations?

A—

(*a*) The Regulations for abolition of Malguzari system of land revenue prevalent in Nugur taluk (Khammam district) and Muttadari system prevalent in certain districts have been finalised and they are awaiting the Assent of the President of India.

(*b*) Yes.

TREASURE-TROVE FINDINGS.

408—

*959 Q.—*Sri S. Vemayya* :—Will the hon. Minister for Revenue be pleased to state :

(a) No of Treasure-Trove findings reported during the Fasli 1374 in the State, and

(b) the value of the findings referred to in Cl. (a)

A.—

(a) 24

(b) The value of 21 Treasure-Trove findings has been assessed as Rs 34 056-73 approximately The value of the remaining 3 Treasure Trove findings has not yet been estimated.

AGRICULTURE EXTENSION OFFICERS IN AGENCY PANCHAYAT SAMITHI, VISAKHAPATNAM DISTRICT

409—

*1146 Q—*Sri D Kondalarao (Chintapalli)*:—Will the hon Minister for Panchyati Raj be pleased so state

(a) whether the Government propose to appoint Agriculture Extension Officers in Agency Panchayat Samithies in Visakhapatnam District ; and

(b) if so, when ?

A.—

(a) There is already one Extension Officer (Agril.) working in each of the Agency Blocks of Visakhapatnam District.

(b) Does not arise.

VELDURI-YANCHAYI ROAD

410—

*73 (5463) Q —*Sri T. K R Sarma*.—Will the hon. Minister for Panchayati Raj be pleased to state

(a) when the Veldurti - Yanchayi road in Dronachalam taluk, Kurnool District has been laid ,

(b) whether any amount has been spent during the last three years for repairing the said roads ; and

(c) if so, how much ?

A—

(a) There is no such road in Dronachalam Panchayat Samithi. Presumably the reference is to Veldurthi-Emboy road which was laid long back by the Highways Department.

(b) Yes, Sir.

(c) Rs. 6,354.

(*Mr. Deputy Chairman in the Chair*)

## CALLING ATTENTION TO A MATTER OF URGENT PUBLIC IMPORTANCE

*re* LOCATION OF FIFTH STEEL PLANT AT VISAKAPATNAM.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా ! ఈ స్టీలు ప్లాంటు విషయం అందరికీ ఆందోళన కలిగిస్తున్నటువంటిది. ఒకసారి శ్రీ సంజీవరెడ్డిగారు మూడు నెలలలో నిర్ణయం కాబోతున్నది అని శలవిచ్చారు. ఆ తరువాత బ్రహ్మానందరెడ్డిగారు ఢిల్లీనుంచి వచ్చి 'ఆ విషయం నేను ఢిల్లీలో మాట్లాడినాను' అని చెప్పారు ఆ తరువాత చెన్నారెడ్డిగారు 'ఇది మనకు వచ్చినట్లే'నని చెప్పినారు ఆ తరువాత మళ్లీ బ్రహ్మానందరెడ్డిగారు ఒక వ్యాసం వ్రాస్తూ దీని విషయంలో ప్రజానీకం అంతా కూడా ఆందోళన చేయవలసివుంటుందని వ్రాశారు చాలా సంతోషం. ఈ రోజు 'హిందూ'లో న్యూసు చూస్తే యిది నలుగురికీ పంచిపెట్టే విధంగా ఆలోచిస్తున్నట్లు కనబడుతోంది. విశాఖపట్టణం, హాస్పేట-ఈ రెండే ఈ ప్లాంటుకు అనుకూలంగా వున్నాయని ఆంగ్లో-అమెరికన్ కన్సార్టియంవారు తమ రిపోర్టులోస్పష్టంగా చెప్పారు అందులో విశాఖపట్టణం సముద్రతీరంలో వుంది కనుక, coastal orientateగా వుండడం అనేది ప్రపంచములో యింతవరకూ అవలంబిస్తున్నది కనుక ఆ విధంగా చేయాలని చెప్పారు అసలు ఆ రిపోర్టు కాపీ ఒకటి మాకు అందచేస్తే మేము చాలా సంతోషిస్తాం. ఆ ప్లాంటు విషయంలో మనం చాలా ఆందోళనగా వున్నాం. ఈ విషయంలో ప్రభుత్వం ఏ స్థాయిలో ఆలోచిస్తున్నదో చెప్పమని కోరుతున్నాను దీనిమీద ఒక తీర్మానం ఆమోదిస్తే బాగుంటుందేమో ! దానికి ప్రాతిపదికగా ఏమైనా సమాచారం ప్రభుత్వందగ్గర వుంటే అది మాకు అందచేస్తే చాలా బాగుంటుంది. దానిమీద తీర్మానం పంపించాలనే విషయంలో ముఖ్యమంత్రిగారుకూడా మొన్న అంగీకరించారు. ఆ తీర్మానం ఏ తేదీన పంపిస్తే బాగుంటుందోకూడా వారు శలవిస్తే చాలా సంతోషిస్తాం. ఇందులోకూడా ఆంధ్రులకు అన్యాయం జరుగుతుందేమోనని చాలా భయంగా వుంది. ఇదిగనుక ఆంధ్రులకు రాకపోతే తీవ్రమైన ప్రజాందోళనలూ ఉద్యమాలూ వస్తాయనేది స్పష్టం. మూడుకోట్ల ప్రజానీకంలో ఏ ఒక్కరూకూడా భిన్నాభిప్రాయం లేకుండా ప్రభుత్వానికి ఈ విషయంలో అండదండలు అందిస్తారనడంలో ఏమాత్రం సందేహం లేదు. అందుచేత వాళ్లు యిచ్చిన రిపోర్టు, దానిమీద Politicalగా ఏమి జరుగుతున్నదీ వివరంగా తెలియచేస్తే మంచిది మధ్యప్రదేశ్‌లోని బైలదిల్లాలో దీన్ని పెట్టాలని మధ్యప్రదేశ్‌వారు ఆందోళన చేసినట్లుకూడా తెలుస్తున్నది. తరువాత ఈ ప్లాంటుకు డబ్బు అమెరికానుంచి వస్తుందా ఇంగ్లాండునుంచి వస్తుందా అనే అనుమానం వున్నట్లు చెబుతున్నారు. కనుక ఈ విషయంలో సమగ్రమైన information మాకు తెలియచేసినట్లయితే దానిమీద ఒక తీర్మానం పెట్టి, మన అభిప్రాయాలను తెలియచేయడానికి వీలు అవుతుందనే విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అధ్యక్షా ; అయిదవ స్టీలుప్లాంటు విషయమై విశాఖపట్టణాన్ని prefer చేస్తూ consortium వారు unequivocal termsలో చెప్పిన సంగతి మీకందరికీ తెలుసు. విశాఖపట్టణంలో చాలా advantages వున్నాయని వారు చెప్పడం మనం పత్రికలలో చదువుకున్నాం. Ministry of Steel and Mines

వారు publish చేసిన summary కూడా గౌరవ సభ్యులకు అందజేసినాం. దీని విషయంలో కేంద్ర ప్రభుత్వ Cabinet నిర్ణయంచేయవలసివుంది. ఆంధ్ర దేశంలో విశాఖ పట్టణానికి యిది తప్పకుండా వస్తుందనేటటువంటి ఆశ సహజంగా కలిగింది. ఇప్పుడు ఆశాభంగం గనుక కలగడం తటస్థిస్తే తీవ్రమైన పరిణామాలకు గురౌతుందని మనకందరకూ తెలుసు. కాని నాకు నమ్మకం—తప్పకుండా consortium యొక్క రిపోర్టును కేంద్ర ప్రభుత్వం అంగీకరిస్తుందని. నేను ప్రజాభిప్రాయాన్ని గుర్తించి, గౌరవ సభ్యులయొక్క అభిప్రాయాన్ని గుర్తించి ప్రధాన మంత్రిగారికి వ్రాసినాను తరువాత రెండుసార్లు వారిని కలుసుకొని-కేంద్ర ప్రభుత్వంయొక్క నిర్ణయం తొందరగా జరుగవలసివున్నదని మనవిచేస్తూ ప్రత్యేకంగా వారి దృష్టికి తీసుకొని వచ్చినాను. వారు సుముఖంగానే వున్నారని నాకు బోధపడ్డది. Ministry of Steel కూడా Consortium కు యిచ్చిన-"యిన్ని మాసాలలో కేంద్ర ప్రభుత్వం యొక్క తీర్మానం మీకు అందజేస్తాం" అని చెప్పినటువంటి point ను కూడా ప్రధాన మంత్రిగారి దృష్టికి తీసుకొనివచ్చినాము ఏ దృష్ట్యా చూసినా - నేను యిదివరకే మనవి చేసినట్టు-ఒక highly technical expert body యొక్క clear recommendations చూసినా, లేక ఆ highly technical expert body కి ఎంతో financial stake దీంట్లో పెట్టుకొని చేసినటువంటి recommendations చూసినా, లేక Central Sector యొక్క Projects రాష్ట్రంలో పెట్టే inbalance దృష్ట్యా చూసినప్పటికీ తప్పకుండా ఈ Plant విశాఖపట్టణంలో ఏర్పరచవలసిన అవసరంవుంది. దీన్ని కేంద్ర ప్రభుత్వంవారు గుర్తించగలరని విశ్వాసం. ఇంతకంటే details లోకి నేను వెళ్ళవలసిన అవసరం లేదని అనుకొంటున్నాను అవసరం అయితే, ఏదైనా ఒక తీర్మాన రూపంలో చర్చలు చేయాలంటే తరువాత మాట్లాడుకుందామని నేను మనవి చేస్తున్నాను.

## POINT OF INFORMATION

### RE: DROUGHT CONDITION, CLOSURE OF FERTILIZERS MIXING FACTORIES ETC.

శ్రీ వి. శ్రీకృష్ణ:—అధ్యక్షా ! రాష్ట్రంలో కరువు పరిస్థితులు చాలా తీవ్రంగా వున్నాయి. ఈ famine conditions మీద నేనిచ్చిన Call Attention Motions వున్నాయి. తరువాత Inadequate supply of Chemical Fertilizers గాని, supply of Phosphate and Sulphate mixing firms and the factories మీద, అలాగే levies మీద కొన్ని Call Attention నోటీసులు యిస్తే, Food Debate వుంది గనుక యివన్నీకూడా దానికి సంబంధించినవే కనుక యివన్నీ అందులో చెప్పవచ్చు అని చెప్పి reject చేయడం జరుగుతోంది. Food Problems మీద discussion 30. 1 తేదీననాటికిగాని రావడం లేదు. ఇప్పుడు Paddy [illegible] జరుగుతోంది. Fertilizers ఏమీ అసలు produce [illegible] lay offs జరుగుతున్నాయి. Factories close అవుతుంటే తరువాత మనం చేయగలిగింది ఏమీలేదు. Fodder మొదలైనవి ఆయా ప్రాంతాలకు వెంటనే supply చేయవలసిన పరిస్థితులున్నాయి.

డిబేటేమో ఎప్పుడో 10 రోజుల తరువాత పెడితే ఎలా ? ఒకరోజేమో బిజినెస్ లేకుండా వూరికే ఒక అరగంట కూర్చొని వెళ్ళిపోవడం జరిగింది. Most important business తరువాత పెట్టడంవల్ల ఒక serious matter ను discuss చేసి మేము కొన్ని concrete suggestions ప్రభుత్వ దృష్టికి తేవడానికి, ప్రభుత్వం వెంటనే తీసుకోవలసిన steps తీసుకోవడానికి వీలులేకుండాపోతోంది Debate ను Business Advisory Committee ముందుకు తీసుకువస్తే బాగుండేది కనీసం call attention లోనైనా మా suggestions ప్రభుత్వ దృష్టికి వస్తే అది ఒకరకంగా ఉపయోగకరంగా వుండేది కనుక దీన్నిగురించి ముఖ్యమంత్రిగారు పరిశీలించి దానికేదైనా ప్రత్యేక ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఇది Business Advisory Committee లో discuss చేసినాం, చేసి యీ drought conditions కు సంబంధించి, food కు సంబంధించి లేక దానికి incidental గా ఉన్న other matters కూడా వస్తాయి — యివన్నీ 30, 1, 2 తేదీలలో చేసుకుంటే బాగుంటుందని నిర్ణయం చేసినాం ఇది important కాదనికాదు నిజంగా most important కాని Board of Revenue వారు కొంతమంది Collectors ను groups గా పిలిచి అనేక విషయాలను గురించి వారు చర్చిస్తున్నారు అందుకని అదైన తరువాత పెట్టుకుంటే ప్రభుత్వం ఏదైనా యిదమిద్ధంగా చేపట్టడానికి వీలుంటుందనే దృష్టితో యీ చర్చను 30, 1, 2 తారీఖుల్లో వేసుకున్నాం అది more profitable గా ఉంటుందని నేను మనవి చేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—వాళ్ళు చెప్పేదేమంటే లెవీ యిప్పుడు collect చేస్తున్నారుకదా ! అప్పటికి paddy అయిపోతుంది. తరువాత ఏదైనా మార్పు తేవాలంటే అప్పటికి ఆలస్యం అవుతుంది. కనుక దాన్నిగురించి ఏమైనా ... ... ...

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —ఇప్పుడు దానిని గురించి మార్పులు ఏమీ లేవండి.

శ్రీ వి శ్రీకృష్ణ·—గుంటూరు జిల్లాపరిషత్తులోకూడా మేము ఏకగ్రీవంగా ఒక తీర్మానం చేశామండి-ఈ లెవీగురించీ, వాటిగురించీను తరువాత యీ fertilizers విషయంలో, ప్రత్యేకంగా యీ mixing firms కు వీటికీ import లేక close అయిపోయినవి ఉన్నాయి. కొన్ని యిట్లాంటి విషయాలన్నా చర్చకురాకుండా ఉంటే తరువాత తీసుకునే steps ఉపయోగం ఏమిటండి ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్·—Business Advisory Committee లో ఇది జరిగింది. ఏదైనా మార్పు వస్తే స్పీకరుగారు Business Advisory Committee ని పిలిచి [illegible] మార్పుచేసుకోవాలికదా !

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— Business Advisory Committee లో చర్చించవలసిన ఒక aspect అనుకోండి. శ్రీ శ్రీకృష్ణ చెప్పినట్టు fertilizers mixing విషయంకూడా food విషయంలోకే వచ్చేటట్టయితే దీనియొక్క specific impor-

tance లేకుండా పోతుంది. Food లో drought conditions, levy లాంటి important issues వస్తాయి ఈ fertilizers ఎట్లా supply చేయాలి, ఎట్లా distribute చెయ్యాలి అనే విషయంకూడా discuss చేస్తే చెయ్యొచ్చు. Closure of the fertilizer factories ను సంబంధించి, కొన్ని raw materials supply కాకపోవడంలాంటివి discuss చేయాల్సిన అవసరం వుంది అందువల్ల Call Attention Notice కు గాని, లేకపోతే two hours debate కు గాని allow చేస్తే బాగుంటుందని నేను suggest చేస్తున్నాను

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ — ఈ విషయాన్ని నేను స్పీకర్ గారితో చెబుతాను.

## BUSINESS OF THE HOUSE

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు — Finance Commission Report పార్లమెంటులో యిచ్చినట్లుగా పత్రికలద్వారా తెలుస్తున్నది. పూర్వం ఈ Finance Commission Report లాగానే అది మన సభ్యులకు యివ్వడం జరిగేది. ఈసారి session begin అయి వారంరోజులు కావస్తున్నా యింతవరకూ యివ్వడం జరగ లేదు. ఇంకో విషయం, మొదటినుంచీ మన State అంతాకూడా ఆందోళన చెందు తున్న విషయం ఏమిటంటే మద్రాసు రాష్ట్రంలో వాళ్ల N G Os కు Planning Commission ప్రకారం వాళ్ల యివ్వడం జరిగింది అదేవిధంగా మనకుకూడా 6.8 కోట్లు ఖర్చు అయింది అది మనకు వస్తుందా, రాదా ? Finance Commission యిచ్చిందా, లేదా ? అనే విషయంకూడా స్పష్టం చేయాల్సిన అవసరం వుంది

శ్రీ వంకా సత్యనారాయణ — ముఖ్యమంత్రిగారు levy ఏమి మారదని చెప్తున్నారు. Levy ప్రారంభం అయిపోతే అసలు drought conditions situationలో రైతులకు ఎకరాకు ఒకబస్తా, రెండు బస్తాలు పండి వుంటే మనం చర్చించిన తరువాత ఉపయోగం ఏలవుంటుంది రైతాంగానికి అనుకూలంగా positive steps తీసుకుంటే మంచి results వస్తాయికదండి levy ఏమి మారదని నిర్ణయించిన తరువాత debate యొక్క ఉపయోగం ఏమి వుంటుంది అందువల్ల programme కొంచెం మార్చి కొంచెం ముందు పెట్టే అవకాశం Chief Minister గారు కలుగ చేస్తారని కోరుతున్నాము.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు — Shops and Establisments Bill గురించి Select Committee Report వచ్చింది అది చాలాimportant చాలా తొందరగా కావాలంటే చాలా ఆలస్యం అవుతూవస్తోంది కనీసం ఈ session లో అయినా వచ్చేట్లుగా కన్పించడం లేదు. అవసరం అయితేరెండు 3 రోజులుకూర్చునిఅయినా ఈ బిల్లు ప్యాసు చేయవలసిన అవసరంలేదాండి ?

*Mr Deputy Speaker.*—All these will have to be considered in the Business Advisory Committee.

*Sri Pillalamarri Venkateswarlu* — The Business Advisory Committee can discuss the items placed before it and the time we have to allot for those items.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—Shops and Establishments Bill ఈ session లో వచ్చే అవకాశం లేదండి. Business Advisory Committee లో కూడా మనవి చేశాను. Budget session రెండు భాగలుగా విభజించాం మొదటి భాగంలో Shops and Establishments Bill, Markets Bill, Endowments Bill తప్పకుండా వస్తాయి.

శ్రీ జి. లచ్చన్న :—Debate అయ్యేంతవరకు levy implementation ఆపు చేయడానికి అంగీకరిస్తారా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— వారు చెప్పారు అది కాదు అని.

శ్రీ జి. లచ్చన్న :— Harvest యింకా కొన్ని చోట్ల ప్రారంభించనే లేదు. Assessment యింకా complete కాలేదు. ఒక ప్రక్క levy implementation అవుతుంటే అది తొందర పాటు అవుతుందేమో ? సభ యొక్క చర్చ నిరుపయోగం అవుతుందేమో కొంచెం ఆలోచిస్తారా ?

*Mr. Deputy Speaker:*— He has already said that it would not be changed.

శ్రీ జి లచ్చన్న :— ముఖ్య మంత్రిగారు ఏదో ఒకటి చెపితే కొంచెం తృప్తిగా వుంటుందని.

శ్రీ వంకా సత్యనారాయణ:— కరువు పరిస్థితి వచ్చిందని ఒక ప్రక్క ఒప్పుకుంటూ, drought condition వచ్చిందని మరొక ప్రక్క ఒప్పుకుంటూ ప్రభుత్వం దగ్గర చెప్పడానికి ఏమీ లేదంటే అసలు drought condition లేదనా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— Tanks క్రింద, drought affected areas లో up land areas లో crop affect అయినచోట్ల ఈ levy quantum కొంత వరకు మారుతుంది కాని ఈ levy ఎక్కడకో తీసుకు పోతున్నారు అనుకోకూడదు. పండిన చోట levy తీసుకుని అక్కడే ఆ జిల్లాల్లో పెట్టుకుని మిగిలిన area లో ఏదో distribution చేసుకోడానికి arrangement తప్ప ఈ levy ని ఎక్కడకో తీసుకుపోయే పరిస్థితి లేదు. ఉదాహరణకు నిజామాబాదు బాగా పండే ప్రాంతం గనుక అక్కడ తీసుకుంటున్నారు. Delta area లో drought కు సంబంధంలేదు గనుక అక్కడ తీసుకుంటున్నారు. ఎక్కడ అయితే up land area లో drought conditions వల్ల paddy production కొంతవరకూ తగ్గిందో దాన్నిబట్టి ఏదైనా rates లో ఆ ప్రాంతంలో కొంచెం మార్పు వుండవచ్చు తప్ప వేరే మార్పు ఏమీ లేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— కేవలం uplands అనకుండా non-delta areas అనండి. Non delta areas లో rain fall లేక drought conditions వల్ల ఏదో తగ్గిందని ముఖావంగా చెప్పడం కన్నా కొంచెం percentage indicate చేస్తే అక్కడ officers జాగ్రత్తగా వర్తిస్తారు. కాబట్టి కొంచెం తొందరగా instructions పంపండి.

శ్రీ ఎ రామచంద్రారెడ్డి —రెవిన్యూ మంత్రిగారు, వ్యవసాయశాఖ మంత్రిగారు P W D మంత్రిగారు ముగ్గురు కూడ నల్గొండ జిల్లాలో పర్యటించి ఆ జిల్లాలో కరువు పరిస్థితిలు వున్నాయని చెప్పారు. Cabinet కు కూడా report యిచ్చారు. కాని యిప్పుడు ఆ నల్గొండ జిల్లాలో కరువు పరిస్థితులు వున్నాయని ఆ ముగ్గురు మంత్రులు cabinet కు report యిచ్చిన తరువాత levy చెల్లించకపోయినట్లయితే D. I R క్రింద అరెస్టు కావింపబడతారని ప్రతి రైతుకు demand notice లు యిస్తున్నారు కనీసం అటువంటి జిల్లాల్లో levy వసూలు చేయవద్దని telegraphic orders యిస్తారా?

కె బ్రహ్మానందరెడ్డి —రామచంద్రారెడ్డిగారు ఆందోళన పడవలసిన అవుసరం లేదు నల్గొండ జిల్లాలో drought conditions లేవని ఎవరూ అనడం లేదు Proper distribution జరగాలంటే పండినటువంటి రైతు దగ్గర నుంచి కొంచెం తీసుకుని పండనటువంటి యితర ప్రాంతాలకు పంచిపెట్టాలా లేదా? నల్గొండలో drought conditions వున్నాయని రామచంద్రారెడ్డి గార్కి 100 ఎకరాలు వున్నా తీసుకోకూడదంటే ఏమి ప్రయోజనం. We must take from the surplus producer even if it is a deficit district, తీసుకుని అక్కడ వున్నటువంటి యితర ప్రజలకు అది distribute చేయడమే కాకుండా పండినటువంటి యితర ప్రాంతాల నుంచి కొనుక్కుని వచ్చి యింకా కొంచెం distribute చేయాలి. అంతే తప్ప పండనటువంటి చోట levy question does not arise, Sir

శ్రీ వి కె ఆదినారాయణరెడ్డి·—నేను ఒక adjournment motion యిచ్చాను. అది యింతవరకూ రాలేదు అది ఏమిటి అంటే అనంతపురం జిల్లాలో starvation వచ్చి ఉరివేసుకుని చచ్చిపోతున్నారని. Collector గారు కూడా వెంటనే 10 వేల టన్నుల ధాన్యం పంపించకపోతే కరువు వస్తుంది అంటున్నారు ఒక 10 రోజులు అయిన తరువాత చర్చ ఆయితే, ఆ తరువాత చర్చ తీసుకుంటే ఈ లోగా ఎంత మంది కరువుకు గురిఅయి చస్తారో, దాన్ని ముందుగా చర్చించకుండా వెనక్కునెట్టివేస్తే వచ్చే నష్టం చాలా తీవ్రంగా వుంటుంది. అందుచేత వెంటనే adjournment motion move చేయడానికి అవకాశం యివ్వాలని కోరుతున్నాను

మిస్టర్ డిప్యూటీ స్పీకర్·—Agenda లో లేనప్పుడు ఎట్లా యిచ్చేది?

*Sri N. Prasada Rao (Khammam)* —On a point of order, Sir. Session ప్రారంభంలోనే ఈ levy విషయం మీద ఒక adjournment motion యిచ్చాం. పండిన చోట levy లేదని ముఖ్యమంత్రిగారియు, గవర్నమెంటు ప్రకటన లేవున్నాయి Delta area లో levy లేదు. పండని చోట తెలంగాణాలో అప్పుడే demand notice లు యిస్తున్నారు. అందువల్ల పండిన చోట levy లేని విధానం పండని చోట అందులోను కరువు వచ్చిన తెలంగాణాలో levy చేసే విధానం ఆమలులో జరుగుతున్నది. అందువల్ల House లో వున్న business ఆపుచేసి ఈ విషయాన్ని చర్చించాలని కోరుతున్నాము మేము యిచ్చిన motion reject అయిందో accept అయిందో, accept అయితే ఎప్పుడు వస్తుందో తెలియదు. మేము పాత విధానాన్ని అనుసరిస్తాము అని ప్రభుత్వం చేపుతున్న

దృష్ట్యా యిప్పుడు ముఖ్యంగా తెలంగాణాలో ఈ levy విధానాన్ని. delta లో అమలు జరిపిన పద్ధతిలో నైనా అమలు జరిపితే కొంతవరకు న్యాయం వుంటుంది తప్ప యిక్కడ రైతాంగం నుంచి అక్కడ మిల్లర్ల నుంచి ఈ levy ని వసూలు చేసే విధానం చాలా లోప భూయిష్టం అయింది. ఏదైనా levy పెడితే delta లో పెడితే అన్నం వుండేది. పండని చోట levy పెట్టి అమలు జరిపే విధానం అంత మంచిది కాదు. అందువల్ల House లో మన ముందువున్న ఈ business ఆపు చేసి ఈ విషయాన్ని ముందుగా చర్చించాలని కోరుతున్నాను

*Mr. D·p.ty Speake,* —My information is that all these things are coming up on the 25 th The adjournment m tion has been converted by hon Speaker as c.ll attention, I think

శ్రీ ఎన్. ప్రసాదరావు .— Adjournment motion యిస్తే దాన్ని call attantion గా ఎట్లా మారుస్తారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— నేను speaker గారిని అడిగి తెలుసుకుంటాను.

శ్రీ ఎన్ ప్రసాదరావు:— మేము House లో చర్చను కోరడం కోసం adjournment mot on యిచ్చాముగాని మంత్రిగారి దృష్టికి తీసుకురావడం కోసం కాదుగదా?

*Mr D.pu'y Speaker* —I will find out All of a sudden I cannot say- But my information is that the Speaker has taken all these things under the Call Attention and post d them for the 25th.

శ్రీ ఎన్. ప్రసాదరావు:—మేము యిచ్చింది 18 వ తేదీన.

*Mr Dıputy Speaker*·—Why he has posted it for the 25th, I have to see. How can I say all of a sudden anything about this?

శ్రీ ఎన్. ప్రసాదరావు ·— మన రాష్ట్రంలోవున్న పరిస్థితిదృష్ట్యా దానికి ప్రాముఖ్యత వున్నదా లేదా? వున్నదంటే చెప్పండి?

*Mr Deputy Speaker.*—Your desire is that it should be taken up immediately.

***Sri N. Prasada Rao*** —Just now, Sir.

*Mr. Deputy Speaker.*—Not now. It cannot be taken up now. I will find out and if there is any change I will ascertain from the hon. Speaker and tell you.

***Sri N. Prasada Rao***·—Atleast tomorrow.

***Mr. Deputy Speaker***:—I cannot say unless I consult the hon. Speaker.

శ్రీ వి. శ్రీకృష్ణ:—ముఖ్యమంత్రిగారు హెచ్చుగా వున్న ప్రాంతాలలో levy [illegible]న్నామని అంటున్నారు. ఆ హెచ్చుగా వున్న ప్రాంతాలలోకూడా తీసుకో దానికి వీలులేని పరిస్థితులు వున్నాయి. వాటిని దృష్టిలో పెట్టుకోవాలి. ఎందుకంటే మేము కళ్లంలో కుప్ప నూర్చాం levy తీసుకోండి అంటే మీరు appoint చేసిన

food Corporation agent వచ్చి కళ్ళంలో వెంటనే తీసుకునే పరిస్థితి లేదు. అది fail అవుతుంది, దెబ్బ తింటాం, కరువు పరిస్థితులలో అందించలేము చిక్కుపడతాము అని చెబుతున్నాను. అందుచేత దాని seriousness గుర్తించాలని చెపుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—మనం discuss చేసేలోపల ఏమి పెద్ద ప్రమాదం లేదు రెవిన్యూ మంత్రిగారు చెప్పినట్లు పండనటువంటిచోట levy question లేదు. ఏదో కొన్నిచోట్ల notice లు వెళ్ళివుండవచ్చు Conditions బాగున్నప్పుడు నిర్ణయించిన levy system. System ను గురించికాదు నేను చెప్పేది. Drought conditions వున్నచోట పండనటువంటిచోట ఈ levy వసూలుచేసే పద్ధతి వుండదని మనవి చేస్తున్నాను.

*Sri Vanka Satyanarayana* —On a point of order, Sir Rule 124 ప్రకారం అసెంబ్లీలో ఏ బిల్లయిన Joint Select Committee కి refer చేసినతరువాత report కు time fix చేయకపోతే ఖచ్చితంగా within 3 months submit చేయాలండి కాని యిప్పుడు Shops and Establishments Bill posit on ఏమిటి అంటే - బిల్లు ready అయిపోయింది. ప్రభుత్వం ఏమో permission తీసుకోవాలి Motion ముందుపెట్టి Permission తీసుకోడానికి Bill ready కానప్పుడు చెయ్యవలసిన పని అది. ఇప్పుడు ready అయిన తరువాత వాయిదా వేస్తున్నామని Chief Minister గారు తెలవిచ్చారు. అందుచేత తమరు దానిమీద ruling ఇవ్వాలని కోరుతున్నాను

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —Finalise కాలేదని వేరే Member చెపుతున్నారు.

శ్రీ వంకా సత్యనారాయణ:—అది finalise అయిందని నా information. Finalise కాకపోయినప్పటికి House sitting లోపల తీసుకోవాలి. అందుచేత ఆ situation మీద మీరు ruling యివ్వవలసి వస్తుంది. లేకపోతే Minister గారు statement యివ్వవలసి వస్తుంది. Tenancy బిల్లు విషయంలోకూడా అదే పరిస్థితి యేర్పడింది. కాబట్టి తమను ruling యివ్వమని కోరుతున్నాము.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—3 months లోపల Table మీద పెట్టకపోతే — he has to come before the House. He is not doing it

*Mr. Deputy Speaker*:—I understand the Report will be placed on the 30th. Extension has been taken upto 30th November and the report will be submitted before that.

శ్రీ టి. కె. ఆర్. శర్మ:—రేపు 25 వ తేదీన consider చేస్తామన్నారు- ఏ విషయంలో అండి? నేను ఒక adjournment motion యిచ్చాను. ఆహార పరిస్థితి గురించి. పైగా దీన్ని యీనాడు యిక్కడ చర్చించేదానికి ఎలాంటి objections లేనటువంటి పరిస్థితులలో, శాసనసభ 18 వ తేదీన ప్రారంభం అయిన ప్పటికి యిప్పటివరకు ఆహార పరిస్థితిగురించి, కరువుపరిస్థితిగురించి చర్చించకుండా ఏదో మున్సిపల్ ఎన్నికల వాయిదా మొదలైనవాటిగురించి చర్చిస్తుంటే ప్రజానీకం ఏమైనా అనుకుంటుంది. కాబట్టి తక్షణమే చర్చించకపోయినట్లయితే అక్కడ కొంపలు అంటుకుపోతున్నాయి. ప్రజలు చచ్చిపోతున్నారు. కాని యీ adjournment [illegible] విషయం యింతవరకు రాలేదంటున్నారు. కాబట్టి దాన్ని వెంటనే చర్చించాలని కోరుతున్నాము.

Mr Deputy Speaker :—25th is fixed for call attention notice Adjournment motion గురించి Speaker తో మాట్లాడి రేపు అయినా ఎల్లుండి అయినా వీలుంటే చూస్తాను. Just as some hon Members desired, I will leave it to the Speaker's discretion

Sri T K R Sarma —Does not the Government feel—?

Mr Deputy Speaker :—There is no question of Government The adjournment motion is there. The hon. Speaker has converted it as call attention It is left to him to see whether it should be taken as adjournment motion or otherwise and fix a date

Sri T. K R Sarma.—My only submission is this When the discussion on the drought conditions is there and is likely to come up later, why it should not be advanced in order that there is early discussion We are simply fiddling when the whole country is burning After all, one week is over and we are going to discuss it on the 28th What is the impression that this is going to create on the general public That is exactly what has to be understood by the Government.

శ్రీ ఎ రామచంద్రారెడ్డి —అధ్యక్షా : 4 రోజుల క్రిందట police లు నా అరెస్టుగురించి false information యిచ్చినట్లు Speaker గారి దృష్టికి తెచ్చాను. Speaker గారు privilege motion move చేయమన్నారు. 4 రోజుల క్రిందట move చేశాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్.—నేను తెలుసుకొని మీకు చెప్తతాను.

## PAPERS LAID ON THE TABLE

### AMENDMENTS TO RULES MADE UNDER THE ANDHRA PRADESH IRRIGATION (LAY OF BETTERMENT CONTRIBUTION AND ADVANCE BETTERMENT CONTRITIBUON) ACT, 1955.

*Sri N Ramachandra Reddy* —Sir, I beg to lay on the Table under sub-section (2) of section 18 of the Andhra Pradesh Irrigation (Levy of Betterment Contribution and Advance Betterment Contribution) Act, 1955 copies of amendments to rules made under the said Act, published at pages 276-279 of Rules Supplement to Part II of the Andhra Pradesh Gazette dated the 23rd September, 1965.

### RULES MADE UNDER THE ANDHRA PRADESH GRAM PANCHAYATS ACT, 1964

*Dr. M. N Lakshminarasiah* :—Sir, I beg to lay on the Table under sub-section (5) of section 217 of the Andhra Pradesh Gram Panchayats Act, 1964, a copy each of the rules made in exercise of the powers conferred by sections 6 (3) and (4), 41 (1), 47, 120, 217 (1) and 217 (2), (xvi) of the Andhra Pradesh Gram Panchayats Act, 1964, which have

been published in the Andhra Pradesh Gazette through the Government orders mentioned below :—

| Sl No and No of Government Order and date. | |
|---|---|
| 1 G O Ms No 628 Panchayati-Raj Department, dated 27-5-65 | Rules Supplement to Part VII of Andhra Pradesh Gazette, dated 24-6-65 |
| 2 G.O Ms No. 629, Panchayati-Raj Department, dated 27-5-65. | Rules Supplement to Part VII of Andhra Pradesh Gazette, dated 1-7-65 |
| 3. G O. Ms No 648, Panchayati-Raj Department, dated 31-5-65 | Rules Supplement to Part VII of Andhra Pradesh Gazette, dated 1-7-65 |
| 4. G O. Ms. No. 669, Panchayati Raj Department, dated 4-6-1965 | Rules Supplement to Part VII of Andhra Pradesh Gazette, dated 1-7-65 |
| 5. G O. Ms No 686, Panchayati Raj Department, dated 8-6-1965 | Rules Supplement to Part VII of Andhra Pradesh Gazette, dated 24-6-65 |
| 6. G.O Ms. No. 726, Panchayati Raj Department, dated 22-6-1965. | Rules Supplement to Part VII of Andhra Pradesh Gazette, dated 8-7-1965 |

*Mr Deputy Speaker* :—Papers laid on the Table.

## GOVERNMENT BILLS

### THE ANDHRA PRADESH MUNICIPALITIES (POSTPONEMENT OF ELECTIONS) BILL, 1965

*Sri G. Latchanna* :—On a point of order, Sir. ఈ ordinances కు సంబంధించిన బిల్లులు అసెంబ్లీ ప్రారంభమైన మొదటి రోజునే చర్చించాలనే ఒక విషయం ఇదివరకే మన అసెంబ్లీలో మనము చర్చించుకొన్నాము. కనుక ఇప్పుడు ఈ Municipal Election కు సంబంధించిన బిల్లు అసెంబ్లీ ప్రారంభించిన నాడే చర్చించవలసినటువంటిది ఇప్పుడు చర్చించడం భావ్యం అవుతుందా అని ?

*Mr. Deputy Speaker* :—What is that ordinance?

శ్రీ జి. అప్పన్న :—నేను చెప్పుతాను. మునిసిపల్ ఎలెక్షన్స్ ఇదివరకు postpone చేస్తూ ordinance చేశారు. అది ఈరోజు బిల్లు రూపకంగా వచ్చి మనము చర్చించుకొంటున్నాము. మరి ఇప్పుడు ఉన్న పద్ధతి ప్రకారంగా ordinance pass అయిన తరువాత సమావేశము అయినటువంటి శాసన సభలో మొదటి రోజునాడే ఆ ordinance కు సంబంధించిన బిల్లు చర్చకు రావాలని ఒక సాంప్రదాయము ఉన్నది.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ —అంటె rules కు సంబంధించినది కాదన్నమాట. అది సాంప్రదాయం ప్రకారంగా చేస్తున్నారన్నమాట.

శ్రీ జి. లచ్చన్న — అది rules లో లేదు కాని ఇదివరకు అటువంటి సాంప్రదాయం ఉన్నది.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ —మరి అది point of order క్రిందికి ఎట్లు వస్తుంది?

శ్రీ జి లచ్చన్న .— ఎందుకు రాదండి ?

మిస్టర్ డిప్యూటి స్పీకర్ .— ఎట్లు వస్తుంది ? ఏదో అటువంటిది నోటీసుకు తేవడంగాని, దృష్టికి తేవడంగాని అవుతుందిగాని point of order ఎట్లా అవుతుంది. ఏదైనా rules కు వ్యతిరేకంగా పోతే . .. ..

శ్రీ జి. లచ్చన్న :— Point of order క్రిందికి రాదంటె, కూర్చోమ్మంటె కూర్చొంటాను.

డిప్యూటి స్పీకర్ .— Rules ప్రకారం వస్తుందంటే దాని విషయం చూస్తాను.

శ్రీ జి లచ్చన్న .— అది చూడాలనే కోరుతున్నాను.

*Sri P. Rajgopal Naidu*:— Sir, the conventions unless they are changed, they have the force of the rules

మిస్టర్ డిప్యూటి స్పీకర్ .— ఎక్కడుంది అలా అని ?

శ్రీ పి. రాజగోపాలనాయుడు :— ఔనండి Is it not there; మొన్న conventions విషయము మాట్లాడుతూ ఉంటిమి, ముందు agenda పంపించాలని చెప్పి. -

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— ఇదేదో సాంప్రదాయం ఉండవచ్చు. Constitution ప్రకారంగా six weeks లో అని ఉన్నది. ఇప్పుడు అదేమీ ఆలస్యం కాలేదే. మొదటి రోజే పెట్టాలని, తరువాత పెట్టకూడదనేదేమీ లేదే.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—ఎన్నోసార్లు ఈ point raise చేయబడింది. దీనిమీద ఆ విధంగా discussion ఇచ్చినటువంటిది కూడా ఉన్నది.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— Ordinance ఏమో మొదట రోజే పెట్టినారు. [illegible] discussion కు వస్తున్నది. కనుక అంత పెద్ద మార్పు ఏమి వచ్చింది? It is all right now. He will move the motion for the first reading of the Bill.

*The Minister for Municipal Administration (Sri N. Chenchurama Naidu)* —Sir, I beg to move : That the Andhra Pradesh Municipalities (Postponement of Elections) Bill, 1965, be read a first time.

*Mr. Deputy Speaker* :— Motion moved.

The Andhra Pradesh Municipalities (Postponement of Elections) Bill, 1965.

శ్రీ ఎన్. చెంచురామనాయుడు :—ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీస్ integrated bill ఏప్రిల్ 65 లో అమలులోకి వచ్చింది ఆ బిల్లుకు అనుసరించి ఈ state లో 64 మునిసిపాలిటీలకు ఎన్నికలు జరపాలని గవర్నమెంటు సంకల్పించింది. ఆ ప్రకారం 64 మునిసిపాలిటీలకు programme ఏర్పాటు చేసి different stages లో ఎన్నికల కార్యక్రమం అంతా కూడా నిర్ణయింపబడి పూర్తిచేయబడింది. అటువంటి పరిస్థితులలో మనదేశం మీద పాకిస్థాన్ aggression ఏర్పడిన కారణం వలన దేశంలో అత్యవసర పరిస్థితులు ఏర్పడినాయి అటువంటప్పుడు దేశంలో మునిసిపల్ ఎన్నికల కార్యక్రమం జరిపితే, ప్రజానీకంయొక్క దృష్టి కేవలం ఈ ఎన్నికల మీద కేంద్రీకరింపబడి దేశానికి ప్రముఖమైన విషయంలో వారి దృష్టిని కేంద్రీకరించడానికి వీలుండదు అనే సంకల్పంతో ప్రజానీకంయొక్క దృష్టిని ఈ అత్యవసర పరిస్థితులలో దేశానికి ప్రముఖమైన విషయం మీద కేంద్రీకరించాలనే సంకల్పముతో ప్రభుత్వంవారు ఆలోచించుకొని ఎన్నికలు వాయిదా వేయడానికి సంకల్పించినందువల్ల, అప్పుడు అసెంబ్లీ లేని కారణం వలన ordinance గవర్నరుద్వారా ఇవ్వడం జరిగింది ఆ ordinance replace చేస్తూ, అది చట్టము రూపములో ఈ వేళ ప్రవేశపెట్టబడుతున్నది. ఈ బిల్లులో ముఖ్యంగా 64 మునిసిపాలిటీలకు 66 అక్టోబరు 1 తారీకువరకు ఎన్నికలు postpone చేయాలనేది ముఖ్యమైన సంగతి. ఈ లోపల అత్యవసర పరిస్థితి తగ్గి దేశంలో సరిఅయిన వాతావరణం ఏర్పడినట్లయితే వీలయినంత త్వరలో ఎన్నికలు జరపాలని గవర్నమెంటువారు ఆతురతతో ఉన్నారు అందువల్లనే, ఆ విధంగా వాతావరణం బాగా ఉంటె, ఎన్నికలు జరపాలనే ఉద్దేశంతో గవర్నమెంటు ఆ అధికారం కూడా పెట్టుకొన్నటువంటి provision కూడా ఈ బిల్లులో ఉంచబడింది. అదికూడా కాకుండా ఏ ఎన్నికలు ఏ stage లో నిలుపబడినాయో ఆ stage నుంచి ఎన్నికలు జరపాలనేది కూడా ఈ బిల్లులో ఏర్పాటుచేయడం జరిగింది ముఖ్యంగా ఎంత త్వరగా ఎన్నికలు జరపడానికి వీలుఅయితే అంత త్వరగా జరపాలనే ఉద్దేశంతో ఆ provision కూడా ఏర్పాటు చేయడం జరిగింది కనుక ఈ విషయాలన్నీకూడా ఇప్పుడు తమరు చర్చించే ఇది Regional committee కి పోయి మళ్లీ వచ్చిన తరువాతకూడా చర్చించుకోడానికి అవకాశం ఉంటుంది. కనుక ఈ విషయంలో గౌరవ సభ్యులు తమ సలహాలు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ సి. జగన్నాథం:—అధ్యక్షా, మంత్రిగారు ఈ బిల్లు ప్రతిపాదిస్తూ 1966 అక్టోబరు వరకు postpone చేస్తూన్నట్లుగా చెప్పారు కాని మొన్నటి Express లో ఒక వార్త చూశాము. ఏదో Central Government నుంచే 1967 అక్టోబరువరకు ఎటువంటి ఎన్నికలు జరపకూడదని వారు ఒక decision తీసుకొన్నట్లు చెప్పుతున్నారు. అటువంటిది ఉన్నట్లయితే, ఇప్పుడు ఈ 1966 అనేదానికి 1967 అక్టోబరు వరకు అవి ప్రభుత్వము amendment తీసుకురావడానికి ప్రయత్నం చేస్తారా, లేకపోతే 1966 వరకు వాయిదా వేస్తుందా అని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. వెంచురామనాయుడు :— ఢిల్లీలో Chief Ministers' conference లో 1967 అక్టోబరు వరకు చేయాలనేటటువంటి నిర్ణయం ఏదో జరిగింది. కాని ముందు మన సభ్యుల అభిప్రాయాలు చూచుకొని తరువాత అవసరాన్నిబట్టి చేయవచ్చు.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :— మన Chief Minister గారు కూడా ఆ conference లో పాల్గొని ఆ decisions మన గవర్నమెంటుకు communicate చేశారా లేదా ?

శ్రీ ఎన్. వెంచురామనాయుడు :—Chief Ministers అందరు కలిసి ఆ మాదిరిగా decision చేసుకొన్నారు. ఢిల్లీలో ఇప్పుడు House యొక్క అభిప్రాయం మన పరిస్థితులను ఆలోచించుకొని మనము ఎట్లు కావాలంటే అట్లు చేసుకోడానికి అవకాశం ఉన్నది కనుక ప్రస్తుతానికి ఒక సంవత్సరానికి మాత్రం ఈ చట్టములో పెట్టడం జరుగుతున్నది

శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్షా, ఈ బిల్లులో '66 అక్టోబరు' అని చెప్పారు. అప్పటికి ఎన్నికలు తప్పని సరిగా జరుపుతారా ? లేక వేరే అభిప్రాయంలో ఉన్నారా ?

మిస్టర్ డిప్యూటీస్పీకర్ :—ముందు మెంబర్సు అభిప్రాయాలు తీసుకొని చేస్తామని మంత్రిగారు చెప్పారు

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—మెంబర్సు అభిప్రాయం తీసుకొని తరువాత చెప్పేదానికంటె ముందుగా గవర్నమెంటు అభిప్రాయంచెబితే ఈ డిస్కషన్‌లో పాల్గొనే మెంబర్సు దానిమీద మాట్లాడుటకు వీలుగా ఉంటుంది.

మిస్టర్ డిప్యూటీస్పీకర్ :—ఇప్పుడు డిస్కషన్ జరిగిన తరువాత ఈ బిల్లు రీజియనల్ కమిటీకి వెళ్లుతుంది

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—ఇప్పుడు మెంబర్సు చెప్పేదానినిబట్టి, మంత్రిగారు చెప్పినదానినిబట్టి మరొక అభిప్రాయం వారికి ఉన్నట్లున్నది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—మెంబర్సు అభిప్రాయం తెలుసుకొని చెబుతామని అంటున్నారు

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—మా అభిప్రాయం తీసుకొని ఎన్నికలు జరిపే తేది మారుస్తారా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—అదివారి రిప్లయిలో చెబుతారు

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—సభ్యుల అభిప్రాయం తీసుకొని చెబుతా [illegible] డెమొక్రటిక్ పద్ధతిగా బాగానే ఉంది. కాని ఈ తేది మార్చుకోవాలని [illegible] తప్ప. సభ్యుల అభిప్రాయం తీసుకొనే ప్రశ్న ఏమున్నది ? [illegible] 1966 అక్టోబరు తప్పకుండా జరుగుతాయని కేటగారికల్‌గా [illegible] assurance ఇవ్వాలి—because of the doubts raised here.

శ్రీ ఎమ్. రాంగోపాలరెడ్డి —కేటగారికల్‌గా అస్యూరెన్సు ఇవ్వడం కష్టం. పాకిస్తాన్, చైనాలతో మన సంబంధాలు ఏ విధంగా ఉంటవో దానిని బట్టి ముందు పరిస్థితి ఉంటుంది. International పరిస్థితులు సవ్యంగా ఉంటే జరుపుతా మన్నారు. ఆ ప్రకారమే చేయవలెను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—ఇప్పుడు అస్యూరెన్సు యిస్తారా, లేదా ?

శ్రీ ఎన్. చెంచురామనాయుడు :— అది దేశంలో పరిస్థితులు ఎట్లా వస్తాయో ఆలోచించి చెప్పాలి గాని ప్రస్తుతం ఆర్డినెన్సును రిప్లేస్ చేస్తూ బిల్లు తెచ్చాము. అప్పుడు దేశపరిస్థితుల దృష్ట్యా ఎటా చేయాలో అట్లా చేస్తాము.

శ్రీ వి శ్రీకృష్ణ —దేశంలో పరిస్థితులు క్లిష్టముగా ఉండటమనేది ఒక పాయింటు, కాదనము. కాని 67లో జనరల్ ఎలెక్షన్సు. అయిన తరువాత పెట్టాలనేది అనుకొని, అటువంటి లోపాయికారీ ఏర్పాట్లు ఏమైనా ఉన్నవా ? ఆ పరిస్థితులు పక్రమంగా ఉంటే అక్టోబరులో జరిపితీరుతారా ?

శ్రీ ఎన్. చెంచురామనాయుడు :— గవర్నమెంటు ఉద్దేశం--ఈ రోజు అయినా జరపాలనే. పోస్టుపోన్ చేయాలనే ఉద్దేశంలేదు దేశంలో ఉండేపరిస్థితుల దృష్ట్యా మార్పురావాలేగాని, గవర్నమెంటుకు పోస్టుపోన్ చేయాలని లేదు.

శ్రీ కె. గోవిందరావు .—66లో ఎలెక్షన్సు జరిపేందుకు డెసిషన్ తీసుకొనేట్లుగా ఇది ఉండాలి వారు అనేది--అత్యవసర పరిస్థితులలో ఏ రకంగా ఉంటుందో- అన్నారు. కాని అసెంబ్లీస్, లోక్‌సభలునడుస్తూనే ఉన్నవి. మ్యునిసిపాలిటీస్‌కు ఎందుకు ఆపడం ?—అనేదే మా ప్రశ్న.

మిస్టర్ డిప్యూటీస్పీకర్ :— శ్రీ ప్రసాద్‌రావుగారు డిస్కషన్ ప్రారంభించాలి.

శ్రీ ఎస్. ప్రసాదరావు — అధ్యక్షా, గవర్నరుగారి ఆర్డినెన్సును చట్ట రూపముగా తీసుకురావడానికి ఈ బిల్లు ప్రవేపెట్టారు. గవర్నరుగారి ఆర్డినెన్సు సెప్టెంబరు 14వ తేదీన వచ్చింది. దాని కోసం తెచ్చినబిల్లు ఈనాడు—నవంబరు 22వ తేదీన చర్చిస్తున్నాము. ఆనాటి పరిస్థితికి ఈనాటి పరిస్థితికి కొంత తేడా ఉన్నది. ఆనాడు వాస్తవంగా పాకిస్తాన్ తన సైన్యాలు మన దేశం మీదకు పంపి దాడిచేస్తున్న రోజులు. ఈనాడు యుద్ధ విరమణ అనేది జరిగింది అది ఎంత అస్తవ్యస్తంగా ఉన్నప్పటికీ ఈ పరిస్థితులలో వచ్చినమార్పు దృష్టితో తీసుకుంటే, గవర్నరుగారి ఆర్డినెన్సుకు ఇవాళ ఏ రూపములో శాసనం చేయాలనేదానికి కొంచెం జాగ్రత్తగా ఆలోచించాల్సిన అవసరం ఉన్నది ఇవాళ పరిస్థితులలో వచ్చిన మార్పుల దృష్ట్యా తిరిగి ఎన్నికలు జరుపగలమా, లేదా, లేక 1 సంవత్సరంలో జరపగలమా, 2 సంవత్సరాలలో జరపగలమా —అనే దానిని గురించి ఎంత ఆలోచించినా ఉన్నపరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఆలోచించాలి తప్ప మరొక రూపంలో ఆలోచించడానికి వీలులేదు. ఆనాడు గవర్నరుగారు ఆర్డినెన్సుజారీచేయడమనేది విధిలేని పరిస్థితి. ఆనాడు [illegible]

వైపు పాకిస్థాన్ సైన్యాలు భారత భూభాగంలోకి చొచ్చుకు వస్తున్న సమయంలో మన దేశంలో ఎన్నికలుజరిపి తగులు పెట్టుకుంటూ కూర్చోలేరని, ఆనాడు ఆర్డినెన్సు ప్రకటించినప్పుడు ఎవరూ ఆక్షేపణచెప్పలేదు. ఇప్పుడు యుద్ధం ఆగిపోయింది తిరిగి పాకిస్థాన్‌దండయాత్రజరుపుతుందా, లేదా, యుద్ధవిరమణరేఖ వెనక్కు సైన్యాలను తీసుకు పోతుందా, లేదా — తెలియదు భద్రతాసంఘం తీర్మానం చేసినప్పటికీ ప్రపంచసభ కోరినప్పటికీ మన ప్రభుత్వం అంగీకరించినప్పటికీ, పాకిస్థాన్‌వారుకూడ ఆ తీర్మానాన్ని అంగీకరించినప్పటికీ తమసైన్యాలను మాత్రం యుద్ధ విరమణరేఖ వెనక్కు తీసుకొని పోవుటకు సిద్ధముగాలేదు. ఈ యుద్ధ విరమణ అనేది నిజమైన శాంతిగా మారాలని మనకోరిక. కాని ఈ రెండు దేశాల మధ్య శాంతి ఏర్పడటం మనచేతులలో లేదు పాకిస్థాన్ చేతులలో ఉన్నది. ఇవాళ ఈ బిల్లులో ఒక సంవత్సరం అని పెట్టినా, రెండు సంవత్సరాలు అనిపెట్టినా — పాకిస్థాన్‌తో మనకు పూర్తి స్నేహ సంబంధాలు, శాంతియుత పరిస్థితులు ఏర్పడేదాకా ఎన్నికలు జరపము — అంటే అది మరికొన్ని సంవత్సరాలవరకు సాధ్యం కానటువంటి పని ఆ రకంగా అయితే జనరల్ ఎన్నికలు కూడ జరపగలమా, లేదు, అనే సమస్యవస్తుంది. పాకిస్థాన్ తన పద్ధతులు అంత త్వరలో మానుకొని మనతో సహజీవనం జరపడానికి ఇష్టపడుతుందని, గాని దాని వెనకవున్న శక్తులు అందుకు అవకాశం యిస్తాయనిగాని, అనుకొనుటకు వీలులేదు. పాకిస్థాన్‌యొక్క ఆశయాలు సాధించుకొనడానికి సహాయం చేసేవారు — అమెరికా, ఇంగ్లండ్, చైనా — అట్లాంటివారున్నప్పుడు, వారితో మనం సహజీవనం జరపాలని కోరినప్పుడు అదికొన్ని సంవత్సరాలవరకు జరిగేపనికాదు. త్వరలో శాంతియుత పరిస్థితులు రాబోతున్నవని, పాకిస్థాన్‌కు మనకు, చైనాకు మనకు ఉన్న పరిస్థితులు త్వరలో పరిష్కారం కాబోతున్నాయని ఎవరూ హామీ ఇవ్వలేరు. అది మన చేతుల్లో లేదు. ఆ రెండు దేశాలు వాటి వెనుక ఉన్న శక్తులుకూడ అంగీకరించాలి. కనుక ఆనాడు నేరుగా యుద్ధం జరుగుతున్న పరిస్థితికి, ఈ నాడు నేరుగా యుద్ధం జరగని పరిస్థితికి తారతమ్యం చూడాలి. ఆనాడు ఆర్డినెన్స్ ప్రకటించినపుడు యుద్ధం నేరుగా జరిగింది. ఇవాళ యుద్ధం నేరుగా జరగటం లేదు. అది చింత అస్థిరమైనదయినప్పటికీ — ఇవాళ శాంతి అనేది కాల్పుల విరమణ అనేది ఉంది. ఇది కొంతకాలందాకా కొనసాగే అవకాశం ఉంది. మంత్రిగారు అన్నట్లు యీ సంవత్సరందాకానే కొనసాగించవచ్చును. లేక, చీఫ్‌మినిష్టర్స్ కాన్ఫరెన్స్‌లో ఆలోచించినట్లు రెండు సంవత్సరాలదాకా కొనసాగించవచ్చును. లేకపోతే, చాలామంది చెప్పినట్లు శాశ్వతంగా కూడ ఉండవచ్చును కనీసం కొన్ని సంవత్సరాలపాటు ఉండవచ్చును. మరి, ఇన్ని సంవత్సరాలపాటు యీ మునిసిపాలిటీలలో ఎన్నికలు లేకుండా పాత కౌన్సిల్స్ చేతనే పరిపాలన జరిపించటమా అన్నది అసలు ప్రధానమైన సమస్య. మనం ఇక్కడ ఉన్నటువంటి పరిస్థితులన్నీ రెలిటివ్‌గా [illegible] చూడాలితప్ప, మనం పూర్తిగా శాంతియుతంగా ఉన్నప్పుడు, మన [illegible] మనతో సఖ్యంగా ఉండటానికి ఇష్టపడినప్పుడు మాత్రమే మనం ఎన్నికల [illegible] వ్యవహారాల లోకి పోవాలంటే మాత్రం — అది ఒకటి రెండు సంవత్సరాల[illegible] కుదరకపోవచ్చును. నాలుగు సంవత్సరాలకు కూడ కుదరక

పోవచ్చును, మనం ఎంత ప్రయత్నం చేసినా—అది ప్రపంచరాజకీయ పరిణామాలను బట్టి, మన రక్షణ శక్తి సామర్థ్యాలనుబట్టి ఆధారపడిఉంటుంది. మనదేశానికి పాకిస్తాన్‌కు ఉన్న సమస్యదృష్ట్యా, పాకిస్తాన్‌కు మనకు మధ్య తాత్కాలికంగా యుద్ధం ఆగిపోయినదృష్ట్యా, ఒకటి రెండు మాసాలలో మునిసిపల్ ఎలక్షన్స్ జరుపుకొనే వాతావరణం ఉన్నదా. లేదా, అన్నది ఆలోచించాలి సంవత్సరం తర్వాత ఆలోచించటం కాదు. గవర్నర్ ఆర్డినెన్స్ జారీచేసినపుడు యుద్ధం ఎన్నాళ్లు కొనసాగుతుందో అప్పటికి తెలియదు అందువల్ల ఆ నాడు ఎలక్షన్స్ ఆరు నెలలో జరపాలనిగాని, సంవత్సరంలో జరపాలనిగాని ఎవరూ చెప్పలేరు అందుచేతనే ఆ నాడు ఆర్డినెన్స్‌లో ఒక సంవత్సరం అని పెట్టారు. ఇప్పుడు యీ బిల్లులో ఒక సంవత్సరం అని ఉండవలసిన ఆవసరం లేదు. ఇవాళ తాత్కాలికంగానైనా, అస్థిరంగానైనా, యుద్ధవిరమణ అన్నది జరిగినపుడు-మన అంతరంగిక పరిపాలనకు సంబంధించి, స్థానిక సంస్థల పరిపాలనకు సంబంధించి మనం ఒక నిర్దుష్టమైన 'అభిప్రాయానికి రావాలి. ఈ ఎన్నికలే కాదు ఇట్లాంటి ఎన్నికలు అనేకం వస్తున్నాయి మునిసిపాలిటీలకు జరుపుతున్న 64 ఎన్నికలే కాదు మామూలు క్యాజువల్ వేకెన్‌సీస్ గురించి కూడ యీ బిల్లులో ప్రొవిజన్ ఉంది. క్యాజువల్ వేకెన్‌సీస్‌కూడ ఫిలప్ చేయలేని, మునిపపాలిటీలకు ఎన్నికలు జరుపుకోలేని పరిస్థితి ఇవాళ ఉన్నట్లు 66 అక్టోబరుదాకా ఉన్నట్లయితే మనం 67 జనవరిలో జనరల్ ఎన్నికలు జరుపుకోగలమని అనుకోటానికి వీలులేదు ఇవే కారణాలు దానికి కూడ వర్తింపవచ్చును ఇప్పుడు వీటికి ఎన్నికలు జరిపించలేకపోతే, 67 నాటికి జనరల్ ఎన్నికలు కూడ మనం జరుపుకోలేము కాబట్టి యీ పరిస్థితులన్నీ మొత్తంగా పరిశీలించవలసిఉన్నది. గవర్నర్ ఆర్డినెన్స్‌లో ''సంవత్సరకాలంపాటు'' అని వ్రాసినట్లుగా యీ బిల్లులో వ్రాయటానికి వీలులేదు కనీసము రెండు, మూడు మాసాల లోపల యీ ఎన్నికలు జరపటానికి ప్రభుత్వం నిర్ణయించాలని మా ఉద్దేశ్యము చీఫ్‌మినిష్టర్స్ కాన్ఫరెన్స్‌లో దీనిని 67 అక్టోబరుదాకా వాయిదా వేయాలనేది దాదాపు నిర్ణయం అయినది. దానినిగురించి ఇక్కడ శాసన సభలోగాని, బయటగాని వారు చెప్పకుండా ఉన్నప్పటికీ, అసలు వారి ఉద్దేశ్యం అది కేంద్రప్రభుత్వంకూడ దానికి ప్రోత్సహిస్తున్నది. ముఖ్యమంత్రుల మహాసభలో అది అంగీకరించారని పత్రికలలో వార్త వచ్చింది. కాబట్టి వారికి మనసులో 66 దాకా కాదు, 67 దాకా వాయిదా వేయటానికి కూడ అభ్యంతరం లేదు. వారికి ఉద్దేశ్యం లోపల ఒకటి ఉన్నది. కాని గవర్నర్ ఆర్డినెన్స్‌లో సంవత్సరం అన్నారు కాబట్టి, ఇప్పుడు బిల్లులో దానిని మార్చితే కారణాలు చెప్పాలిగనుక. కారణాలు చెప్పటం ఇష్టంలేక 65 అక్టోబరు దాకా అవి బిల్లులో వ్రాశారు. కాని వాస్తవానికి వారికి ఉన్న ఉద్దేశ్యం అది కాదు దీనిని 67 అక్టోబరు దాకా వాయిదా వేయాలని యీ ప్రభుత్వానికిగాని, కేంద్ర ప్రభుత్వానికిగాని మంత్రులకుగాని ఆలోచన ఉంటే, ఆ ఆలోచనను వెంటనే విరమించు కోవాలి. బిల్లులో వ్రాసిన అక్టోబరు 66 దాకా కూడ యీ ఎలక్షన్స్‌ను వాయిదా వేయటానికి వీలులేదు. 66 అక్టోబరుదాకానేకాదు. రేపు మళ్లీ యుద్ధం ప్రకటిస్తే, ఆ నాడు అవసరం వచ్చి, ఆర్డినెన్స్ ప్రకటించినా ఎవరూ ఆక్షేపణ తెలుపరు. కాని

యీనాడు ఉన్న పరిస్థితినిబట్టి ఎన్నికలు జరిపే అవసరం, అవకాశం ఉన్నది. కాబట్టి రెండు మూడు మాసాలలో ఎన్నికలు జరపటానికి ప్రభుత్వం నిర్ణయించాలి ఇప్పుడు గాక, 66 అక్టోబరు వరకు కొన్ని మంచి పరిస్థితులు వస్తాయని మనం ఊహించటానికి వీలులేదు ఇప్పుడు ఉన్న పరిస్థితులే కొంతకాలం కొనసాగటానికి వీలుఉన్నది. ఇటువంటి పరిస్థితులు 66 అక్టోబరుదాకా కొనసాగినా మనకు ఒకటే. కాబట్టి రేపు జనవరి, ఫిబ్రవరి మాసాలలో వారు ఎన్నికలు జరపటానికి కార్యక్రమం నిర్ణయించు కొంటే ఉపయోగకరంగా ఉంటుంది ఈ లోపల అత్యవసర పరిస్థితి వస్తే, మళ్లీ పాకీస్తాన్ దండయాత్ర జరిపితే మళ్లీ దానిని అపుచేయటానికి నిర్ణయం చేసుకోవచ్చును. కాబట్టి ప్రభుత్వం 66 అక్టోబరు వరకు వాయిదావేయాలనే ఐడియాను మార్చుకొని, రేపు జనవరి ఫిబ్రవరినాటికి యీ ఎన్నికలు పూర్తిచేయించాలని మా ఉద్దేశ్యము. ఈ క్యాజువల్ వేకెన్సీస్ ఎందుకు ఫిలప్ చేయకూడదు? ఛైర్మన్‌షిప్ వేకెన్సీ, వైస్‌చైర్మన్‌షిప్ వేకెన్సీ ఏర్పడినపుడు ఎందుకు వాటి ఎలక్షన్‌ను వాయిదా వేయాలి? సంవత్సరందాకా ఎందుకు వాయిదా వేయాలి? చైర్మన్ లేకపోతే ఎవరు చైర్మన్‌గా ఉండాలి? వైస్ చైర్మన్ ఎవరు ఉండాలి? ఆ నాడు ఆర్డినెన్స్‌లో వ్రాశారంటే అది వేరు విషయము ఇది జనవరి ఫిబ్రవరిదాకా కూడ ఆగటానికి వీలులేదు. ఇది రొటీన్‌గా జరిగిపోవలసినదే అదికూడ మంత్రిగారు ఆలోచించాలి ఇప్పుడు ఏ స్టేజిలో ఎలక్షన్స్ ఆపుచేశారో, ఆ స్టేజినుండి ఎలక్షన్స్ కార్యక్రమం సంవత్సరం తర్వాత కొనసాగిస్తామని అందులో వ్రాశారు. ఎలక్షన్స్ నామినేషన్స్ స్టేజిలో ఆగిపోయినవి. అంటే నామినేషన్ స్క్రూటినీ అన్నది ఇక జరగకుండా ఎన్నికల కార్యక్రమమన్నది ఒకటే జరుగుతుందని చెబుతున్నారు. అంటే ఆరేడు మాసాల దాకా యీ నామినేషన్స్ పెండింగ్‌లో ఉండటం జరుగుతుంది, నేను చెప్పినది మంత్రి గారు అంగీకరించి చేసినప్పటికీ. మంత్రిగారు బిల్లులో పెట్టినదాని ప్రకారం సంవత్సరానికిపైగా నామినేషన్స్ పెండింగ్‌లో ఉండటం జరుగుతుంది కేంద్ర ప్రభుత్వం చెప్పినదానినిబట్టి జరిగితే ఆ నామినేషన్స్ రెండు సంవత్సరాలు పెండింగ్‌లో ఉంటుంది. ఎన్నికలు ఎప్పుడైనా ఏదో ఒక కారణంవల్ల తాత్కాలికంగా ఆగిపోతే-ఎన్నికలు ఏ స్టేజిలో ఆపుచేశారో ఆ స్టేజినుండి తిరిగి జరపటానికి వర్తిస్తుందితప్ప, మీరు జనరల్‌గా రాష్ట్రవ్యాపితంగా 60, 70 మునిసిపాలిటీల ఎన్నికలు (ఏదో ఒకటి రెండు నెలలు ఆపుచేసి జరిపే ఎన్నికలుకాకుండా) దాదాపు సంవత్సరం కాలం ఆపివేసి ఆ తర్వాత, ఏ స్టేజిలో ఎన్నికలు ఆపుచేశారో, ఆ స్టేజినుండి ఎన్నికలు జరపటం అన్నది సరైన విధానం కాదు ఈ ఆరేడు మాసాల్లో కొత్తగా కొంతమంది పోటీ చేయాలని అనుకోవచ్చును. లేక ఐక్యత, అనైక్యతలలో మార్పు రావచ్చును. ఇదివరకు కలిసిన కొన్ని పార్టీలు ఇప్పుడు చీలిపోవచ్చును. లేక చీలినవి కలువ [illegible] కాబట్టి ప్రభుత్వం ఏ స్టేజిలో ఎన్నికలు ఆపుచేశామో, ఆ స్టేజినుండి ఎన్నికలు మొదలుపెడతామంటే దానివల్ల చిక్కులు ఉన్నవి. దానివల్ల పాత ఎలక్షన్‌తో కొత్తగా జరిపినట్లు అవుతుంది. అలాకాకుండా ఇప్పటి పరిస్థితులకు అనుగుణ్యంగా కొత్తవారు పోటీచేయదలచుకొన్న వారు పోటీచేసేదానికి అవకాశం ఉండాలి. [illegible] చెప్పదలచుకొన్న రాజకీయాలు చెప్పుకోటానికి అవకాశాలు ఉండాలి.

కాబట్టి యీ బిల్లు చట్టం చేసేటప్పుడు—ఇదివరకు ఎలక్షన్ ఏ స్టేజిలో ఆగిపోయిందో, ఆ స్టేజివరకు ఆ ఎలక్షన్ కార్యక్రమమంతా పూర్తిగా రద్దుచేయాలి. ఈ వార్డుల విభజనలో అన్యాయాలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. కాబట్టి అవన్నీ పూర్తిగా సవరించి, తిరిగి ఫ్రెష్‌గా ఎన్నికలు మొదటినుండి జరిపించాలి నామినేషన్స్ క్రొత్తగా జరిపించాలి. ఆ విధంగా చేస్తే, మనం యీ ఆరునెలలలో మనదేశంలో, రాష్ట్రంలో మునిసిపాలిటీలలో వచ్చిన అనేక రకాల మార్పులను దృష్టిలో పెట్టుకొని మనం ఫ్రెష్‌గా తిరిగి ఎన్నికలు జరుపుకొన్నట్లు అవుతుంది ఆ విధంగా ఫ్రెష్‌గా ఎన్నికలు వచ్చే జనవరి ఫిబ్రవరిలో జరిపించాలని మా ఉద్దేశ్యము అందువల్ల యీ ఆర్డినెన్స్‌కు చట్టం రూపం తెచ్చేటప్పుడు దానిలో ఆరునెలలకంటె ఎక్కువ పరిమితి పొడిగించకూడదని- అందులో ఉన్న సంవత్సర కాలాన్ని ఆరు నెలలకు తగ్గించాలని, కాజువల్ వేకెన్సీస్ విషయంలో యీ బిల్లులో ప్రొవిజన్ అక్కరలేదని, ఏ స్టేజిలో ఎన్నికలు ఆగిపోయాయో ఆ స్టేజినుండి కాకుండా, ఫ్రెష్‌గా ఎలక్షన్స్ జరిపించటానికి ప్రభుత్వం నిర్ణయించాలని ఆ రూపంలో యీ ఆర్డినెన్స్‌కు చట్టం తేవాలని నేను కోరుతున్నాను. ఆ రూపంలో యీ బిల్లును సవరించవలసిన అవసరం ఉన్నదని నేను మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాధం.—అధ్యక్షా, ప్రసాదరావుగారు విపులంగా దీనికి ఉన్న అంభ్యంతరాలను చెప్పారు. ఇప్పుడు ఆర్డినెన్స్ అమలులో ఉన్నది. అది అమలులో ఉన్నప్పుడు యీ యాక్టు ఎప్పుడు పాస్‌చేస్తామో అప్పటినుండి యీ యాక్టు అమలులోకి వస్తేచాలు. కాని ఇందులో ఏమ వ్రాశారు. "It shall be deemed to have come into force on the fou t enth day of September" అని వ్రాశారు. అసలు యీ రిట్రాస్పెక్టివ్ లెజిస్లేషన్‌చేసే, ఆ ఉద్దేశ్యము —ఇది ఒక అనవసరమైన సాహసము వెూస్తరుది, పని ఏదైన కొంచ మునిగిపోతుంది అనుకుంటె retrospective ఇవ్వవలెనని అనుకోవచ్చు. దీనికి ఏమిలేదు మామూలుగా ordinance, Act pass అయ్యేవరకు అమలులో ఉంటుంది. మీరు ఎలాగ Act pass చేస్తారు. అలాంటప్పుడు The Act shall be deemed to have come into force on the date on which the ordinance was passed అనేమాట అక్కరలేదు. అనవసరము అందుచేత యిది వదలివేసుకుంటే చాలా బాగా ఉంటుంది. రెండవది, Elections యిప్పుడు అవుదల చేయాలా లేదా అనేది ముఖ్యమైనటువంటి మాట. ప్రసాదరావుగారు చెప్పిన మోస్తరుగా Ordinance pass చేసిన రోజున దేశం అంతా అల్లకల్లోలంగా ఉన్నమాట వాస్తవము. ordinance గవర్నరుగారు చేసినప్పుడు మేము ఎవరము కూడ అనుకోలేదు. ఇందులో తప్పు ఉన్నదని గాని అనవసరముగా ordinance pass చేశారు అనే భావమే మా మనస్సులలో కూడ రాలేదు. ఎందు చేతనంటే—అప్పుడున్నటువంటి పరిస్థితులు అలాగ ఉన్నాయి. ఈ రోజున ప్రతిపోటీ కూడ మనం సిద్ధంగా ఉండడం కోసమని ఎంతో [illegible] చేసేటటువంటి [illegible] తప్పు పొప్పు అయినటువంటి పరిస్థితులు [illegible] [illegible]గారు [illegible]. మనం జాగ్రత్తగా ఉండాలి [illegible] [illegible] జాగ్రత్తగా [illegible]

ఉండాలి దేశం యొక్క రక్షణ విషయమై జాగ్రత్తగా ఉండడానికి దేశంలో మామూలుగా జరిగేటటువంటి పరిస్థితులలో, అత్యవసరమైన పరిస్థితులలో అనగా మన సాధారణమైనటువంటి కార్యక్రమాలు సవ్యంగా నడుపుకోలేనటువంటి స్థితిలో ఉండడానికి చాలభేధం ఉన్నది. ఈ రోజున సవ్యంగా అన్నికార్యక్రమాలు మామూలుగా జరుపుకుంటూనేవున్నాము. Elections కూడా అలాంటివే. దేశవ్యాప్తంగా అయిపోయినటువంటి elections కావు. Municipal elections ఇంతకీ యివేమి పెద్ద Assembly elections కావు. ఆమోస్తరుగా ఉన్నటువంటి తీవ్రపరిస్థితులు ఏమిరావు. యుద్ధంయొక్క arrangement, యుద్ధంకోసం మనం చేసేటటువంటి యత్నాలకు elections కు ఏవిధమైన పరస్పరవైరుధ్యం ఎక్కడా ఏమి కన్పించదు. ఎందుకు elections postpone చేసుకోవాలి. Casual elections కూడా postpone చేస్తాము అంటున్నారు. Casual elections Legislative Council కు ఎందుకు తెచ్చిపెట్టారు నిన్ననోమొన్ననో announce చేశారు. వెంకటశెట్టిగారు ఖాళీ అయినటువంటి స్థలంలో casual election చేసినట్లయితే, రేపు ఎక్కడైనా Vice-Chairman పోతాడు, Chairman ఒకడు పరలోకం పోతాడుఅనుకుందాము మరొకడు మరోదేశం పోయాడుఅనుకుందాము. Election మానివేస్తారా? ఎందుకు వచ్చినటువంటిబాధ? Casual elections కూడ ఆపవలసిన అగత్యంలేదు. Ordinance లో ఆమాట ఉండడము బాగాఉన్నది. సవ్యంగా ఆరోజు పరిస్థితులు వేరు కాబట్టి ఏమిచేయడానికి వీలులేనటువంటి పరిస్థితులలో మనం ముందు వెనుక ఆలోచన చేసుకొనేటందుకు, మనఅందరికి శాంతి అయినటువంటి వాతావరణము లేనటువంటి రోజులలో చేసిన ordinance. ఈరోజున ఆమోస్తరుగా మనములేము. కేవలము వాదానికి యింకా అత్యవసర పరిస్థితులు అనేటట్లయితే అనుకోవచ్చును మొన్న August 5th వరకు కూడ 62 October లో వచ్చిన అత్యవసరపరిస్థితులు అలాగే ఉన్నాయిఅన్నారు 63 అంతా అన్నారు 64 అంతా ఉన్నది అన్నారు. 65 August 5th వరకు ఉన్నది అన్నారు. కాబట్టి ఈ మోస్తరుగా అనడము అనేది మామూలుగా పరిపాటి అయిపోయిందితప్ప సాధారణమైన వ్యవహారకాండ జరుపుకొనేందుకు దేశంలో అడ్డువచ్చేటటువంటి అత్యవసర పరిస్థితులులేవు. కాని ఒకప్పుడు సౌరాష్ట్రలో గాని, రాజస్థాన్ border లోగాని, Punjab border లోగాని అటువంటి elections జరుపుకోవడము కష్టంఅవుతుంది. అక్కడ పెట్టుకోవలసిన Act తీసుకువచ్చి ఇక్కడి మనదేశంలో పెట్టడం అనేది బాగాలేదు. కాబట్టి మంత్రిగారు మరొకమారు ఈ విషయమై ఆలోచించాలి. ప్రసాదరావుగారు చెప్పినదానిలో మరొకటికూడ ఉన్నది. ఈ proviso చాల అర్థంలేనటువంటి proviso. 66 వరకు కూడ యిందులో [illegible]న్నారు. 66 వరకు ఉండే పరిస్థితులుకూడ మనం అంతా గమనించలేము [illegible] elections లో ఉంటారో, Elections కు యిదివరకు nomination [illegible] ఉంటారో తెలతాకో అదికూడ మనం పోల్చుకోలేము. ఇంతేగాక [illegible] వచ్చినటువంటివారు ఉంటారు మొన్న nominations [illegible] 10 [illegible] 20 [illegible] ఉంటాయి. క్రొత్తఏడాది వచ్చేవరకు 21 వ ఏడు ఉంటుంది. [illegible]యొక్క కొడుకో, అల్లుడో అయితే తప్పకుండా తను

కూడా మునిసిపల్ కౌన్సిల్‌లోకి పెడదాము అనే ఉద్దేశ్యము ఉంటుంది వాడినికూడ ఈరోజు మనం in advance bar చేయడము అనేది చాల తప్పుఅయిపోయింది తప్పుఅవడమేకాదు ultravires కూడ అవుతుంది. 1966 సంవత్సరములో elections కు నీవు నిలుచుకోకూడదు అని ఈరోజు మనం Act pass చేసినట్లయితే మన fundamental right కు వ్యతిరేకము అయిపోతుంది అందుచేత ఆ proviso కూడ మానివేయాలి As the stage అనేటటువంటిది ఈ stage కూడ ఒక్కొక్క చోట ఒక్కొక్క stage జరిగింది. కొన్ని ఊళ్ళల్లో ఒక stage, మరికొన్ని ఊళ్ళల్లో ఒక stage అందుచేత ఏవిధంగా చూసినప్పటికీకూడ ఆ proviso కు అర్థంలేదు Casual vacancies ఆపేద్దాముఅనే దానిలో అర్థంలేదు. General elections పెట్టవలసిందని మిగిలిన మిత్రులతో నేనుకూడ కోరుతున్నాను. ఇప్పుడు elections పెడితే మీకు వచ్చినటువంటి యిబ్బంది ఏమిఉన్నది. Press అంతా ready గా ఉన్నది. Notifications అన్నీ తొందరగా జరుగుతాయి కావలసినంతమంది school masters ఉన్నారు. N.G.O's ఉన్నారు. వీళ్ళుఅంతా ముందుకూడ elections conduct చేయడానికి సిద్ధంగానేఉన్నారు వేరే ప్రత్యేకమైనటువంటి పనులు ఏమిలేవు Defence Collections అవన్నీ ఒక తీర్మానంకూడ మీరు చేసుకున్నారు. Collector యొక్క permission లేనిదే ఈ defence డబ్బు ఏమివసూలు చేయకూడదు. అందుచేత అందులో ఎవరూ అలాఅని ఉండరు ఆకార్యక్రమం అంతా మీరు సవ్యంగా నడిపించుకోవచ్చును ఈ Elections ఎందుకు ఆపుతున్నారో మాకేమి అర్థంకాలేదు Ordinance pass చేశాము. Constitution ప్రకారంగా Act లో పెడితే బాగా ఉంటుందనే sentiment తప్ప అప్పుడు ఉన్నటువంటి పరిస్థితులు ఈరోజు లేనేలేవు. మనం స్వయంగా మిగిలిన అన్ని కార్యక్రమాలు ప్రతిరాష్ట్రంలోను జరుపుతుంటున్నాం. ఇబ్బందల్లా ఒక్క East Punjab లో ఉన్నది. రాజస్థాన్‌లో ఉన్నది. సౌరాష్ట్రలో ఉన్నది మిగిలినచోట ఒకవేళ మరీఉన్నట్లయితే సిక్కిం border దగ్గర ఉన్నటువంటి ఉత్తరప్రదేశ్, బీహార్ సరిహద్దు ప్రాంతాలలో ఏమైన ఉన్నదేమో; అక్కడకూడ Pakistan border లో ఉన్నంత తగాయిదాలేదు అందుచేత దేశంలో లేనిపోనటువంటి గలభా ఎందుకు కలుగజేయడము? ఈరోజున సవ్యమైన కార్యక్రమాలుకూడ చేసుకొనేటందుకు మాకు అడ్డంగాఉన్నది Municipal Elections జరుపుకోలేము. మీదపడిపోతున్నదని ఒక అనవసరమైన భీతి కలుగజేసి భీతావహమైన వాతావరణాన్ని ఎందుకు సృష్టిస్తారు అంటాను. Elections అన్నీ postpone చేస్తున్నాము కొంప మునిగిపోయినట్లు అని, వాడు రోజు పాకిస్తాన్ రేడియోలో, వాళ్ళంతా హడలిపోతున్నారు. ఆదేశంలో మీకు తెలియకుండా ఉన్నది. వాళ్ళు మునిసిపల్ ఎలక్షన్‌కూడ postpone చేస్తున్నారు అని వాళ్ల మనుష్యులకు చెపుతున్నారు. కాలేజీలు కూడ postpone చేస్తే ఏమి అవుతుంది? విశాఖపట్టణంలో air raid జరిగింది. రెండు రోజులు జరిగినప్పుడు కొంతమంది అన్నారు. కాలేజీలు close చేస్తే బాగా ఉంటుందేమోనని. అప్పుడు నిజంగా దూరదృష్టితో, తెలివి అయినటువంటి decision అక్కడ ఉన్నటువంటి కలెక్టరు, పెద్దలు తీసుకున్నారు. కాలేజీలు close చేసినట్లయితే హెచ్చు అయినటువంటి, అనవసరమైనటువంటి భీతి కలుగుతుంది.

మారులు air raid అయినంత మాత్రాన కొంప మునిగిపోదు అని అటువంటి ఏమీ తీసుకోలేదు అటువంటి పరిస్థితులలో మనకు సవ్యమైనటువంటి క్రమం జరుగుతూ ఉంటే యిప్పుడు ఏమీ లేనప్పుడు మామూలు election చుకోలేము మాకు భయంగా ఉన్నది ఏమి అంటే—అత్యవసర పరిస్థితులు యి ఆయూబ్ ఖాన్ మీద పడిపోతాడు లేకపోయినట్లయితే ఎక్కడో ర్ లో bombing అవుతున్నది కాబట్టి యిప్పుడు ఆంధ్రప్రదేశ్ లో elections కోవాలి అనేది గాభరాతో ఉన్నటువంటి స్థితిలోకి వస్తుందని నేను మనవి న్నాను. ఇది పై దేశస్థులందరికీ హిందూస్థాన్ లో భయపడిపోతున్నారు వీళ్ళు గాభరా మనుష్యులు అని అనుకోవడానికి, అనవసరంగా మనమీద అపకీర్తి నికి తప్ప ఈ మోస్తరుగా మామూలు కార్యక్రమాలు వాయిదా వేసుకోవలసిన త్యము లేదని నేను మనవిచేస్తున్నాను. ఇది Telangana Regional mittee కి పోతుంది అనుకుంటాను ఈ retrospective effect అనేది తీసి ండి. ఇప్పుడు నేను point out చేసిన objections ఉన్నటువంటివన్నీ తీసి ండి. అంతే కాకుండా మామూలు section ఒకటి వ్రాస్తూ ఉంటారు Law rtment కు అలవాటు అయిపోయింది. మంత్రులు అది కావాలి అంటారు. y difficulty arises . Any difficulty ప్రపంచంలో ఆకాశం మొదలు పాతాళంవరకు ఏదైన ఉన్నట్లయితే The Government may, as occasion require ఈ ocassion ఎప్పుడు వస్తుందో రాత్రి 12 గంటలకు వస్తుందో పట్ట వస్తుందో కూడ తెలియదు. వర్జ్యం ముందు వస్తుందో, వర్జ్యం తరువాత దో తెలియదు "as occassion may require, by order published e Andhra Pradesh Gazette do such thing or take such action as ars to them necessary" దానికి ఒక limitation లేదు నది ప్రవహించి కీ ఆ నదికి రెండు గట్లు ఉంటాయి. గంగానదికి రెండు గట్లు ఉన్నాయి నదికి కూడ రెండు గట్లు ఉన్నాయి. కాని మన Legislation అనే ప్రవాహానికి ట్టు లేదు. ఎడమ గట్టు లేదు. ఎక్కడో any such thing or take such n as appears to the necessary ఇంత wide language లో ఉన్నటువంటి లు వద్దని మేము పదేపదే 4, 5 ఏళ్ళుగా చెపుతున్నాము దేశం అంతా న్నది. International Commission of Jurists ఢిల్లీలో పెద్ద meeting వాళ్ళు rule of law అనేటటువంటి దానిమీద ఉత్కృష్టమైన గ్రంథాలన్నీ nal publish చేస్తున్నారు. మన గవర్నమెంటువారు, Law department వారు న్నారో లేదో తెలియదు వారు ప్రతినెల కూడ point out చేస్తున్నారు ఇంత discretion ఉన్నటువంటి సెక్షన్స్ ఎప్పుడూ pass చేయకూడదని ఎందుచేత? Law యే కాదు. అందులో ఏమైన Law ఉన్నదా? Law అంటే శాసనము. అంటే ఏమి? ఈ ఈ పనులు చేసినట్లయితే ఈ మధ్యన చేయాలనేటటు శాసనము. ఇందులో 'మాకు ఏమి తోస్తే అది; ఎప్పుడుబడితే అప్పుడు దానికి అధికారం తీసుకుంటున్నాము' అంటున్నారు ఆ మోస్తరుగా చేయడానికి లో కూడా దేనికి? మెజారిటీ వుందిగదా, వారికి. ఎప్పుడుబడితే అప్పుడు.

వారికి తోచిన మోస్తరుగా చేసుకోవచ్చుగదా. దానికోసం శాసనాన్ని కూడా పాడు చేయడం దేనికి ? శాసనాన్ని అలాగే వుంచండి, వారికి యిష్టం వచ్చినట్లు, యిష్టం వచ్చినప్పుడు చేసుకోమనండి అందువలన, రిజినల్ కమిటీకి వెళ్ళే సందర్భంలో తప్పకుండా యీ సెక్షన్‌ను తీసివేయవలసినదిగా నేను వినయపూర్వకంగా మనవి జేస్తున్నాను మొత్తంమీద, యీ శాసనం అక్కరలేకుండా, ఎలక్షన్సు మామూలు పద్ధతినే నడిపించినట్లయితే దేశంలో చాలా మంచి వాతావరణం ఏర్పడుతుంది. ప్రజలందరికీ ఆత్మవిశ్వాసం కలుగుతుంది అవతల, యింకొక దేశం మనపై దాడి చేస్తున్న సమయంలో కూడా మనం ఆత్మవిశ్వాసంతో, మన కార్యక్రమాలను నడిపించు కుంటున్నాం అనేది దేశానికి చాటించడం చాలా మంచిదని నేను మనవిజేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా ..

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—మనకు ఎక్కువ సమయం లేదు తమరు చాలా క్లుప్తంగా ముగించాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, మనకు అసలు అసెంబ్లీ సమావేశమయ్యే రోజులే తక్కువ; సమావేశంలో ఏ సబ్జెక్టు ఎప్పుడు వస్తుందో కూడా మాకు యిక్కడికి వచ్చేవరకు తెలియదు, అంతా అయోమయంగా వుంటుంది ఆ తరువాత, మాముందుకు వచ్చే బిల్లు లీగలా, ఇల్లీగలా అనే విషయంగాని, ఇది రిజినల్ బిల్లా, మామూలు బిల్లా అనే విషయంగాని ముందుగా తెలుసుకునే అవకాశం కూడా వుండదు. ఇదంతా తెలియకుండానే, మాముందుకు రాగానే యిదిగో సమయం ఎక్కువ లేదు, 'అయిదు నిమిషాలలో ముగించెయ్యాలి' అంటారు మీరు. ఇంక మేము ఏమి చేయాలి ? దేశంలోవున్న అత్యవసర పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని మొదట్లో ఆర్డినెన్స్ యిష్యూచేశారు అప్పుడు ఆ విషయంలో ఎవరికీ రెండవ అభిప్రాయం లేదు ఆ సమయంలో అటు మన జవాన్స్‌గాని, ఇటు దేశంలో వున్న మొరెల్, దేశభక్తి ఒక్కుమ్మడి ఉబికి తమ దేశాన్ని రక్షించుకోవాలనే పరిస్థితిలో మనోనిబ్బరంతో దేశమంతా ఒకటిగా నిలవడం జరిగింది. ఆ తర్వాత సీజ్‌ఫైర్ అన్నారు అది సీజ్ ఫైర్ కాదు ఈజ్ ఫైర్‌గా తయారయినది. తాత్కాలికంగా ఆగినప్పటికి, యింకా అక్కడక్కడ జరుగుతూనే వున్నది. పరిస్థితి కొంత సద్దుమణిగింది అప్పుడు ఆర్డినెన్స్ జారీ చేయడం ఎంత కరెక్టో, యిప్పుడు యీ బిల్లు తీసుకురావడం మాత్రం అంత యిన్‌కరెక్టు అని మనవిజేస్తున్నాను ఎలక్షన్సు జరపడానికి వారెందుకు వెనుకాడుతున్నారో నాకు అర్థం కావడంలేదు పైగా యిందులో యింకొకటి కూడా వుంది. మొన్నటి దాడి ఫలితంగా 'మేమే గెలిచాము' అని వారు అనుకున్నప్పుడు వోట్లు వారికే వస్తాయేమో అందువలన యీ అపర్చునిటీ వదులుకోకండి. అది పొలిటికల్‌గా—ఇంక అడ్మినిస్ట్రేషన్ విషయానికి వస్తే, యిప్పుడు మునిసిపాలిటీల పరిపాలన ఎవరు నడపాలి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చేతిలోనికి పోతుంది. ఇప్పుడు సెక్రెటరీస్ అని పేరు పెట్టారు వారి చేతుల్లోనికి పోతుంది. దాని ఫలితమేమిటి ? మనం ఏ డెమొక్రసీ కొరకు

పోరాడుతున్నామో, పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా నిలబడ్డామో దానికి వెనక్కి వెళ్లినట్లవుతుంది మనం పార్లమెంటరీ టైప్ ఆఫ్ డెమొక్రసీ కోరుతున్నాము ఎలక్షన్సు ద్వారా ప్రజా ప్రతినిధులను ఏర్పాటు చేసుకుని తద్వారా ప్రజాపరిపాలన అసలు జరపడానికి ప్రయత్నిస్తున్నాం. కాని, యీ సమయంలో భారతదేశం అందుకు వెనక్కి వెళ్లిపోతున్నది అని పాకిస్తాన్, యితర దేశాలు ప్రొపగాండా చేసుకొనడానికి యిది యీ విధంగా చేస్తే అవకాశం యిచ్చినట్లవుతుంది ఆ విషయం గమనించాలని కోరుతున్నాను. అందువలన వెంటనే ఎన్నికలు జరపడం చాలా అవసరమని నేను చెబుతున్నాను. ఒకరోజు కాకపోతే, యింకొక రోజునైనా యిది తప్పదు అందువలన. వెంటనే యీ ఎలక్షన్సు జరపడానికి తగు ఏర్పాట్లు చేయవలసినదని మరొకసారి చెబుతున్నాను అసలు యీ బిల్లు ఉపసంహరించుకుంటే ఏమి జరుగుతుంది ? ఏమీ జరగదు ఆర్డినెన్స్ ఎఫెక్టు వుంటుంది. ఆరువారాలలో గనుక దానిని సబ్‌స్టిట్యూట్ చేసే బిల్లు పాస్ కాకపోతే అది లాప్స్ అవుతుంది. ఇల్లీగల్ ఏమీ కాదు అందువలన వెంటనే ఆ ఏర్పాట్లు చేయవచ్చు అంతగా రెండు, మూడు నెలలు అరేంజ్‌మెంట్సు కొరకు టైము కావాలంటే అంతవరకు తీసుకుంటే సరిపోతుంది ఇంక. దీనిలో 'No election shall be held to fill any vacancy' అని అన్నారు. ఆ తర్వాత, ఏ స్థాయిలో వుంటే ఆ స్థాయిలోనే ఆగాలి, అన్నారు, ఇది మరీ ఆశ్చర్యకరంగా వుంది ఈ రోజున అందుకు ప్రెలిమినరీగా ఏమిచేయబోతున్నారు ? ఏ స్థాయి అని ఆలోచించకుండా యీ రోజున ఫ్రెష్‌గా ఎలక్షన్సు జరుపుతామని చెప్పండి. లేకపోతే, ఏ రకమైన పరిస్థితులు వస్తాయో ఒక ఉదాహరణ యిస్తాను. గుంతకల్లులోను, యింకొకచోట నామినేషన్సు ఫైనలైజ్ అయిపోయాయి. అక్కడంతా అన్‌కన్‌టెస్టెడ్‌గా రావలసినది. ఇంతలో యిది వచ్చింది వారు దురదృష్టవంతులు కావడంవలన అన్‌కన్‌టెస్టెడ్‌గా వచ్చే అవకాశం పోయింది అందరికంటే అదృష్టవంతుడైనవాడు మరొకాయన అక్కడ వున్నాడు, ఆయన చైర్మన్ అయ్యేవాడు. అతని దురదృష్టమో, మన దురదృష్టమో భారతదేశం మొత్తానికి 300 కోట్ల వ్యవహారంలో ముంచింది. కొండయ్యగారు చెప్పినట్లుగా, ఎంతో అధ్వాన్నమైన పరిస్థితి వచ్చింది. సంఘమరణంతోబాటు వారూ ఒప్పుకోవాలి, తప్పదు. అందువలన, at this stage అని గాకుండా, ఫ్రెష్‌గా ఎలక్షన్సు జరపవలసిన అవసరమున్నది.

ఇంకొక రెండు పాయింట్స్ వున్నవి వాటిని కూడా చెప్పి ముగిస్తాను ఇదేమైనా అన్‌కండిషనల్‌గా యిచ్చారా అంటే లేదు. ఆ అధికారాన్ని కూడా గవర్నమెంటు చేతిలో పెట్టుతున్నారు. తద్వారా తమ కిష్టమైన వారు వచ్చేట్లు చూస్తుంటారన్నమాట. మీకు తెలుసు, రాజకీయ బాధితులకు భూములు యిచ్చే [illegible] ఏవిధంగా చేశారో. జైలుకు వెళ్లటమేకాదు, యివాళ కూడా వారు [illegible] వుండాలి అన్నారు. ఇప్పుడు కాంగ్రెసు పార్టీలో లేకపోతే యివ్వడానికి వీల్లేదన్నారు. అలాగే, మొన్న నామినేషన్ వేసినవారు కాంగ్రెసు యొక్క [illegible] అనుకూలముగా వుండవచ్చు; ఈ మార్పు వచ్చేటప్పటికి వారు

ఆ మురానుండి మారిపోవచ్చు. అందువలన తమకు యిష్టం లేనివారు రాకుండా వుండడానికిగాను ఫ్రెష్ ఎలక్షన్సు పెట్టడానికిగాను అర్హత్సు యివ్వడానికి కావలసిన అధికారాలను తమ చేతుల్లో పెట్టుకున్నారు ఈ విధమైన డిస్క్రిషనరీ పవర్ మిస్ యూజ్ చేయడానికి చాలాఅవకాశం వుంది ఎవరైతే తమకు అనుకూలంగా వుంటారో వాళ్ళకి అనుకూలమైన పరిస్థితులు క్రియేట్ చేయడానికి యిది తోడ్పడే ప్రమాద మున్నది. ఏదయినా ఒక రూలు గాని, ఒక బిల్లుగాని తయారు చేసినప్పుడు అది స్పెసిఫిక్‌గా అందరికి అప్లయ్ అయేట్లు వుండాలి, అంతేగాని ప్రొఫైల్ మారితే బిల్లు మారిపోయే పద్ధతి వుండకూడదు అందుచేత దీని క్రింద వున్నదయినా తీసివేయండి; లేకపోతే మొత్తమంతా అయినా ఉపసంహరించుకోండి.

తరువాత, ఎలెక్టెడ్ కౌన్సిల్ యొక్క టర్మ్ ఆఫ్ ఆఫీసు అలాగే కంటిన్యూ అవుతుంది అన్నారు. ఎవరికి కంటిన్యూ అవుతుంది? ఏ విధంగా కంటిన్యూ అవుతుంది? అక్టోబర్ 65 లో కొన్ని అయిపోతవని, వారి కొరకు యిది యిచ్చారని ఆబ్జెక్ట్సు అండ్ రీజన్స్‌లో చెప్పారు అసలు ఎలక్షన్సు లేకుండా వుంచేకంటె, ఎలెక్టు అయినవారిని వుంచండి అని అంటే అది ఒప్పుకోలేదు ఆ తరువాత వారిని వుంచడానికి ఒప్పుకుంటున్నారు. అందుకే నేను ఆ వెనకటి విషయాలకి వెళ్ళవలసివచ్చింది As it i గా వుంచాలి; అంటే ఏ స్టేజ్‌లో వుంచాలి? వార్డుల విభజనలో ఎంత అధ్వాన్నంగా జరగాలో అంత అధ్వాన్నంగా జరిగింది. వాటికి అప్పీలుకు కూడా అవకాశం లేకపోయింది. 'విచారణకు సమయం లేకపోయింది. అయిపోయింది గదా, యింక యిప్పుడు ఏమి చేస్తాం' అన్నారు. ఒక ఉదాహరణ మనవిజేస్తాను తాడేపల్లిగూడెం, ఇటువంటి అనేకా రూల్సు వున్నాయి. ఎలక్షన్ డేట్ ఫిక్సు అయిపోయింది, అప్పటివరకూ వార్డుల విభజన జరుగలేదు. ఆ తెల్లవారురూమున, ఒక తెల్లకాగితం అంటించి, ఈ విధంగా వార్డుల విభజించామన్నారు. ఏ విధంగా అయితే గెలుస్తారో చూసుకుని ఆ చివరి క్షణంలో ఆవిధంగా చేశారన్నమాట అప్పీలుకు సమయం లేదు. ఇంత దురదృష్టకరమైన పరిస్థితిని తీసుకువచ్చారు ఇప్పుడు ఆ పరిస్థితి మార్చవలసి వుంది. కాన్‌స్టిట్యూయన్సీస్ తిరిగి సక్రమమైన పద్ధతిలో ఏర్పాటు చేయాలి అప్పీలుకు అవకాశం వుండాలి ఇదివరకు నెపోటిజంతో చిన్నాభిన్నంచేసి, యిప్పుడు యాజ్ఇటీస్ అంటే పరిస్థితి ఏ విధంగా వుంటుందో ఆలోచించండి అది కరెక్ట్ కాదని మనవిజేస్తున్నాను

ఆ తర్వాత, ఇందులో రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టు అన్నారు ఆది ఎందుకు తీసుకువచ్చారో బోధపడడం లేదు. ప్రతిదానికి రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ అని అంటు న్నారు దీనిని రిజినల్ కమిటీకి పంపించాలంటున్నారు కాబట్టి, రిజినల్ కమిటీకి పంపించే సమయంలో ఒకపని చేయాలి. ఏప్రిల్ ఫస్టుకు పీటిని తిరిగి కాన్‌స్టిట్యూట్ చేసే అవకాశం కల్పిస్తే తప్ప. మనం ఏ డెమొక్రసీ కొరకు కృషిచేస్తున్నామో, దానికి భిన్నంగా ఆచరణలో డైరెక్టు డెమాక్రసీకి ప్రమాదంవచ్చినా—ఏమైనా దేశం ప్రమాదంలోవుంటే జవానులు అక్కడ ఎదుర్కొంటారు నిబ్బరంతోవుంటే

ఇవతల ఎన్నికలు జరుగురాయి, అవతల ఎగ్రెషనువస్తే అపోజ్ చేయడానికికూడ వీలుంది ఆ విధమైన పేట్రియాటిజం భారత దేశంలో వుందని ప్రూవ్ చేయవలసిన స్థితి వచ్చింది. ప్రభుత్వానికి నేను వెనక్కు వెళ్లవద్దు, ఎలక్షనులు పెట్టండి, జవానులు అక్కడ పోట్లాడతారు, వారికి సహాయం మనం చేద్దాము, డెమొక్రసీని బ్రతికించడానికి చేస్తున్నాము అని మనవిచేస్తూ ఎలక్షనులు తప్పకుండా జరపాలని కోరుతున్నాను

శ్రీ వంకా సత్యనారాయణ —అధ్యక్షా, నేను ఒకేఒక పాయింటు ప్రభుత్వదృష్టికి తేదలచుకున్నాను. ఈ ఎలక్షనులను ఒక సంవత్సరంవరకు పొడిగించడంవల్ల కాన్‌స్టిట్యూషనల్‌గా వుండే కొన్ని హక్కులను ఓటర్సుకు లేకుండా ప్రభుత్వం చేస్తోందని నా అభిప్రాయం. మొన్నటిసారి ఓటు చేసే అధికారం 5–6 మాసాలు లేకపోయినా, కంటెస్టుచేసే అధికారం 5–6 మాసాలు లేకపోయినా యీ సంవత్సరం పొడిగించడంద్వారా వారిద్దరికీ ఓటుచేసే అధికారం, కంటెస్టుచేసే అధికారంకూడా లేకుండా చేస్తున్నాము కాన్‌స్టిట్యూషనల్‌గా ప్రతివారికి ఓటరు అయినప్పుడు కంటెస్టు చేసే అధికారం వుంది ఈ లోగా ఓటర్లు అయినవారు యీ బిల్లు వచ్చే టైముకు కంటెస్టుచేసే హక్కు కోల్పోదారు ఎవరైతే గతములో నామినేషన్స్ వేశారో వారే కంటెస్టు చేస్తారు ఆ విధమైన ఇన్‌జస్టిస్ జరుగుతుంది అందువల్ల, యీ క్లాజు తీసేయవలసిన అవసరం వుంటుంది.

రెండవది, నేషనల్ ఎమర్జన్సీవల్ల ఎలక్షనులు ఆపుచేయడం కరెక్ట్. అందుకు సందేహం లేదు అందులో రెండవ అభిప్రాయం లేదు ఒక సంవత్సరం టైము తీసుకోవడం న్యాయంకాదు. 67 వరకు కూడ లేకుండా చేస్తారని యీవేళ పేపర్లో కూడా వచ్చింది త్వరగా ఎలక్షనులు జరపాలి తరువాత, అందరూ కంటెస్టుచేసే అధికారం వుండాలనే విధంగా దీనిని అమెండుచేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ సర్వేశ్వరరావు:— అధ్యక్షా, ఈ ఆర్డినెన్సుకు బిల్లు రూపం యిచ్చేటప్పుడు ఆబ్జక్ట్సు అండ్ రీజన్స్ చెప్పారు యీనాటి యీ ఆబ్జక్ట్సు అండ్ రీజన్సులో సార్థకతగాని, అర్థంకాని కనిపించడం లేదు పాకిస్తాన్ దండయాత్రవల్ల ఎలక్షనులు వాయిదా వేశారు. ఆనాటి పరిస్థితులకు యీనాటి పరిస్థితులకు చాల వ్యత్యాసం వుంది. అనాడున్న ప్రమాదం యీనాడులేదు మన ప్రయత్నాలు చూచినా, ఎన్ డి యఫ్ వ్యవహారాలు చూచినా, పరిస్థితులు చూచినా ఆనాడున్న ఉపద్రవం యిప్పుడులేదని సర్వత్రా స్పష్టమవుతోంది ఈమధ్యన కొన్ని అభిప్రాయాలు ఎక్స్ఛేంజి చేసుకోవడం జరిగింది. ఒక్క సంవత్సరంపాటు జనరల్ ఎలక్షనులను అన్నిటినీకూడ ముందుకు ఎడ్వాన్సు చేయాలని యీమధ్యన ప్రారంభించినప్పుడు — నేను సబ్జక్టు టు కరక్షన్ చెబుతున్నాను — మన ముఖ్యమంత్రిగారుకూడ అంగీకరించారట. 5 సం॥లకు రావలసిన జనరలు ఎన్నికలు 4 సం॥లకు పెట్టితే బాగుంటుందనే అభిప్రాయంతో అన్ని పత్రికలలో చూచాము. అటువంటప్పుడు రాష్ట్రంలో 64 మునిసిపాలిటీలలో ఎన్నికలు జరపవలసి వచ్చినప్పుడు వచ్చేటప్పుడు పరిస్థితులు అడ్డం వచ్చాయని వాయిదా కోరడం, కేంద్రానికి

సంబంధించినంతవరకు ఎన్నికలు ఒక సంవత్సరం అడ్వాన్సుగా పెట్టుకుంటె బాగుం టుందనే అభిప్రాయం చూసినట్లయితే —ఇవి పరస్పర విరుద్ధంగా వున్నట్లు కనిపిస్తోంది ఇటువంటి విరుద్ధమైన పాలసీని మన మునిముని నవ్వుల ముఖ్యమంత్రిగారు ఏవిధంగా ఇంప్లిమెంటు చేయడానికి సిద్ధపడుతున్నారో నాకు అర్థంకావడం లేదు. ఈ స్టేజిలో యీ మునిసిపల్ ఎన్నికలు ఏప్రిల్‌నాటికి పూర్తి చేసినట్లయితే ఎంతమాత్రం ప్రమాదం లేదు. పూర్తి చేయడమేకాదు, యీ లోగా జరిగిన అవకతవకలన్నీ సరిదిద్దవేసి వుంటుంది. వార్డుల విభజన ఘోరంగా జరిగింది. సెక్రటేరియట్ చుట్టూ, లేకపోతే ముఖ్యమంత్రిగారి దేవాలయంచుట్టూ ప్రదక్షిణలు చేసినవారి దృష్ట్యా వార్డుల విభజన జరిగిందేగాని క్రమబద్ధమైన విభజన కాదు కొన్నికొన్ని వార్డులలో డబుల్ మెంబర్ వార్డులలో మూడు వేలు ఓట్లు వున్నట్లయితే, సింగిల్ మెంబరు వార్డులో 2,900 ఓట్లు కూడ వుంటున్నాయి అటువంటివి ప్రతి మునిసిపాలిటీలోను జరిగాయి ఇవన్నీ చూపించాము కాని వీటినిగురించి పట్టించుకోడం జరగలేదు ఏయే పార్టీలు ముఖ్య మంత్రిగారి చుట్టూ, సెక్రటేరియట్‌చుట్టూ తిరిగారో —సమంజసమైన విషయాలు జరిగినట్లు స్పష్టంగా కనుపిస్తోంది. కారణమేమంటే —అడ్‌హాక్ రూల్సు ఫ్రేమ్ చేశారు. అడ్వైయిజరీ కమిటీ వేశారు ఇందులో ఒక పాత చైర్మను, పాతకౌన్సిలరు వుండాలి, వారిద్దరు కలిసి స్పెషలు ఆఫీసరుకి, సెక్రటరీకి సలహా యిస్తారు, వార్డుల విభజన గురించి అన్నారు పాలక వర్గానికి సంబంధించిన మనుషులనే ఆ సలహా సంఘాలలో పెట్టుకొని తమకు యిష్టం వచ్చినవిధంగా వార్డుల విభజన చేశారు అవి స్పష్టంగా రుజావు చేయడానికి కావలసిన ఆధారాలుకూడ వున్నాయి అసమంజసమైన విషయాలతో యీనాడు ఎన్నికలు జరగబోతున్నవి ఈ ఎన్నికలు యీ స్టేజిలో ఆపినట్లయితే చాల యిబ్బంది. కొత్తగా ఓటర్సు కావలసినవారికి యిబ్బంది వున్నది. ఉత్తరోత్తర ఇన్‌వాలిడ్ చేయడానికికూడ అవకాశం వున్నది. ఈ గత్తర అంతా లేకుండా ఏప్రిలునాటికి సివిక్‌పోల్స్ పూర్తి చేసుకొని, అసమంజసంగా జరిగినపనులను సర్దుబాటు చేసుకున్నట్లయితే డెమొక్రటిక్ బేసిస్‌మీద ఎన్నికలు జరిపించడానికి అవకాశం వుంటుంది. ఈ మధ్యకాలంలో సెక్రటరీస్, స్పెషల్ ఆఫీసర్స్ పరిపాలన చేస్తున్నారు. వారి చిత్తం వచ్చినట్లుగా పరిపాలన సాగిస్తున్నారు ఒక సంవత్సరం వరకు పొడిగిస్తాము, ఈ లోపుగా సాధారణ పరిస్థితులు ఏర్పడితే జరుపుకోవచ్చుననే క్లాజు కనిపిస్తోంది తప్ప—ప్రభుత్వం ఉద్దేశం యీ సంవత్సరం కట్టిపెట్టాలనే కనుపిస్తోంది, ఎన్నికలకు మార్గాంతరంలేక సెక్రటరీలు, స్పెషల్ ఆఫీసరుల పరిపాలన క్రింద వుంచడం జరుగుతోంది ప్రభుత్వం తమ మెజారిటీని దృష్టిలో పెట్టుకొని ఖాయంగా ఒక సంవత్సరంవరకు ఎన్నికలు జరుపకూడదు అనుకున్నట్లయితే ఎవరు చేయగలిగింది ఏమీలేదు స్పెషలు ఆఫీసరుల పరిపాలన అధ్వాన్నంగావుంది సలహాలిచ్చే వారులేరు. అసంగతమైన విషయాలున్నాయి వార్డుల నిర్మాణంలో ఓటర్లను చేర్పించడం లోకూడ సరిగాలేదు కనుక వీటిని సెట్‌రైట్ చేయడానికి కొంతకాలం అవసరం కనుక ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని మార్చి ఆఖరుకు ఎన్నికలు పూర్తి చేస్తే బాగుంటుంది. లేనిపక్షంలో ఉత్తరోత్తర ప్రభుత్వాన్యా చిక్కులు వస్తాయి ఎవరైనా కోర్టుకు పోతే వీటన్నిటినీ ఇన్‌వ్యాలిడేట్ చేయవలసి వస్తుంది క్రమమైన పద్ధతిలో ప్రజాస్వామ్య

యుతంగా పౌర ఎన్నికలు వెంటనే జరపాలని కోరుతున్నాను సెక్రటరీల పరిపాలన ఎట్లావుందో ఒక ఉదాహరణ చెబుతాను ఈ మధ్యకాలంలో మనం నెహ్రూగారిని పొగుడుతున్నాము వారి అభిప్రాయాలను గౌరవిస్తున్నాము. ఏలూరు మునిసిపాలిటీలో పిల్లల ఆట స్థలాన్ని మరొకరికి ధారాదత్తం చేయడానికి సర్వ ఏర్పాట్లు చేశారు. పిల్లలకు నెహ్రూగారికి వున్న సంబంధ బాంధవ్యాల దృష్ట్యా. వారిని గౌరవించడంకోసం పిల్లల దినోత్సవం చేస్తుంటే ఆ పార్కును మరొకరికి ఉచితంగా యివ్వాలని అంతా సిద్ధం చేశారు ఈ స్పెషలు ఆఫీసరు హయాములో మరొకచోట మునిసిపాలిటీ మధ్యవున్న ప్రదేశంలో ఇల్లు కట్టిన తరువాత అక్కడకు వచ్చే నాధుడు లేకపోవడం వల్ల మునిసిపాలిటీలో ఎమినిటీస్ ప్రొవైడ్ చేయకపోయినప్పటికీ, ఊరిచివర ఒక్క ఆసామీకి అధికంగా డబ్బు అంటగట్టాలనే అభిప్రాయంతో ప్రత్యేకంగా లాండ్ అక్వయిర్ చేసి ప్రభుత్వందగ్గర లోను తీసుకువచ్చి ఖర్చు చేయడానికి సిద్ధపడుతున్నారు. స్పెషల్ ఆఫీసర్ అన్నంత మాత్రాన ఆల్ యీజ్ వెల్ అనడానికి అవకాశం లేదు. ఆయనకుకూడ కొన్ని సంకెళ్ళు వేయవలసి వుంటుంది ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ఎన్నికలు మార్చి ఆఖరుకు పూర్తిచేయడానికి తగ్గ అమెండుమెంటు తెస్తారని, అసంగతమైన విషయాలు సరిదిద్దుతారని అభిప్రాయపడుతున్నాను

శ్రీ కె గోవిందరావు·– అధ్యక్షా, ఇప్పటికే అనేక మంది సభ్యులు చాలా విషయాలు cover చేసారు నేను ఒకటి రెండు మాటలు మాత్రమే చెప్పవలసిఉంది Objects and reasons లో ఇచ్చిన కారణాలే postponement చేయడానికి నిజమైన కారణాలైనట్లయితే postpone చేయవలసిన అవసరం లేదని అనేక కారణాలు మిత్రులు చెప్పారు. ఈరోజు ఉన్న పరిస్థితులను సరిగా అర్థంచేసుకొన్న మీదట మన దేశంలోని పార్లమెంటును శాసన సభలను రద్దు చేసుకోలేదు యధావిధిగా నడుపుకుంటున్నాము. సరిహద్దుకు దగ్గరగా ఉన్న ఢిల్లీలో లోక్‌సభ కలుస్తూనేఉంది, సమావేశాలు జరిపి చర్చిస్తూనేఉంది. వాటికిలేని అవాంతర పరిస్థితి ఈ ఒక్క రాష్ట్రంలోను మునిసిపాలిటీలకు వచ్చిందంటే ఎవరిని convince చేయగలిగిన విషయం కాదు. స్పెషల్ ఆఫీసర్ల పరిపాలన మరొక 1½ సంవత్సరాలు జరుగుతుంది ఇంతకు ముందు మిత్రులు చెప్పినట్లు స్పెషల్ ఆఫీసర్ల పరిపాలన సాగేటప్పుడు ఏ కొద్దిమందో నిజాయితీ కలిగినవారైనచోట మంచి పనులు జరిగినమాట వాస్తవమే. మునిసిపల్ కౌన్సిల్సు ఉన్నప్పటికంటె స్పెషల్ ఆఫీసర్లు కొన్నిచోట్ల బాగుచేసినమాట వాస్తవమే. నిజంగా బాగుచేయడానికి సంసిద్ధం అయితే వారిని అక్కడ ఉంచకుండా transfer చేసిన విషయంకూడా సభకు తెలుసు. మా అనుభవంలో ఈనాడున్న స్పెషల్ ఆఫీసర్ల పరిపాలన ఎక్కువకాలం సాగించడం ఎంతమాత్రం సమంజసం కాదని తక్షణమే [illegible] ఎన్నికలు జరపాలని అనిపిస్తున్నది. ప్రజాసీకం ఎన్నికలు జరుగు [illegible] టాంటే వాటిని నిరవధికంగా రాజకీయ కారణాలతో వాయిదావేయడం [illegible] కాదు. పాకిస్తాన్‌తో యుద్ధాన్ని ఉపయోగించుకొని జనరల్ ఎలక్షన్లకు [illegible] ఏవో కారణాలు చెబుతూ చేసిన ఈ నిర్ణయం తృప్తి కలిగించే విషయం. [illegible] ఎలక్షన్లకు పనికి వస్తుందనే కారణంతో ప్రజలందరిని క్షోభ

పెట్టడం సరియైనది కాదు. ప్రజలు హర్షించరు ఒకదానికి మరొకదానికి సంబంధంలేని విషయాలను తెచ్చి లాభ దృష్టితో తీసుకువచ్చి పెట్టడం బాగాలేదు ఈ పద్ధతిని విడనాడి ప్రజల అభిప్రాయాన్ని గమనించి ఎన్నికలు జరిపాలని మరొకసారి కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. కె. ఆర్ శర్మ - అధ్యక్షా, Objects and reasons లో నేషనల్ ఎమర్జెన్సీని ఒక కారణంగా చెప్పారు. 1962 నుంచి ఎమర్జెన్సీ ఉంటూనే ఉన్నది. ఈ లోగానే కేరళలో ఎన్నికలు జరిపించారు. అన్ని ఎన్నికలు జరుగుతూనే ఉన్నాయి ఆంధ్రప్రదేశ్ ఇన్‌టిగ్రేటెడ్ మునిసిపాలిటీల యాక్టు ఎమర్జెన్సీ పరిస్థితులలోనే pass చేసాము. కచ్ ప్రాంతంలో యుద్ధం జరుగు తున్నప్పుడే నోటిఫికేషన్ issue చేసాము. పాకిస్థాన్‌తో యుద్ధం జరుగుతూండగానే ఎలక్షన్ ప్రోగ్రాం పబ్లిష్ చేసాము. వీటన్నింటి సందర్భాలలోను లేని ఎమర్జెన్సీ నామినేషన్లు వేసిన అనంతరం ఏర్పడిందా అని అడుగుతున్నాను ఇక్కడ చెప్పిన వాదనలో నిజంకాని నిజాయితీ కాని కనబడడంలేదు ఎన్నికల ప్రోగ్రాం పబ్లిష్ అయిన తరువాత పోస్టుపోన్ చేయడంలో ఇబ్బందులు చాలా మంది మిత్రులు చెప్పారు ఎప్పుడో జరిపే ఎన్నికలు చాలా అవాంతరాలకు తగాదాలకు దారి తీస్తుంది. 64 మునిసిపాలిటీలలోను ఎక్కువ భాగం 1964 అక్టోబరు ఒకటికే term అయిపోయినవి ఉన్నాయి. $1\frac{1}{2}$ సంవత్సరాలుగా స్పెషల్ ఆఫీసరు రాజ్యంలో ఉన్న మునిసిపాలిటీలు చాలా ఉన్నాయి ఈ చట్టం పాస్ చేస్తూ 1966 ను ఇందులో చూపించారు పత్రికలలో 1967 జనరల్ ఎన్నికలు తరువాత కాని ఎన్నికలు జరుగనట్లు కనబడుతోంది నాలుగైదు సంవత్సరాలపాటు మునిసిపాలిటీలకు స్వపరిపాలన ఉండదనే ధోరణి కనబడుతోంది. స్పెషల్ ఆఫీసర్ల పరిపాలన గురించి సర్వేశ్వరరావుగారు ఒకటి రెండు ఉదాహరణలు చెప్పారు కర్నూలు స్పెషల్ ఆఫీసరు menial employees కి ఇండ్లు కట్టించడానికి కేంద్ర ప్రభుత్వంవారు ఇచ్చిన స్కీము క్రింద లక్ష రూపాయిలు చిల్లర ఇస్తే ఆ డబ్బును అపహరించే పరిస్థితులు అక్కడ ఉన్నాయి దాని విషయమై ఏప్రెలులో నేను ప్రభుత్వ దృష్టికి తెచ్చాను. దానిని పట్టించుకునే పరిస్థితులలో ప్రభుత్వం లేదు ఇటువంటి పరిస్థితులలో స్పెషల్ ఆఫీసర్ల రాజ్యాన్ని కొనసాగించే ఈ బిల్లును drop చేయాలని ఎన్నికలు అత్యవసరమని మనవి చేస్తున్నాను

శ్రీ జి సి వెంకన్న - అధ్యక్షా, ఇంత వరకు మాట్లాడిన మిత్రులు అత్యవసర పరిస్థితి పోయిందని, యుద్ధంలేదు కాబట్టి ఎన్నికలు వెంటనే conduct చేస్తే బాగుంటుందని చెప్పిన దానిని నేను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను ఒకవైపు పాకిస్థాను మరొక వైపు చైనా ప్రత్యేకమైన సైనికదళాలను క్రొత్తగా రిక్రూట్ చేస్తూ సర్వసన్నద్ధంగా ఉంటున్నారని వింటూనే ఉన్నాము. యుద్ధానికి అన్ని విధాలా తయారు అవుతున్న ఈ సమయంలో యుద్ధం అయిపోయింది అనుకోడం చాలా భ్రమ, దీనివలన దేశంలో అవాంతర పరిస్థితులు తగ్గిపోయాయని రక్షణకు సంబంధించిన కార్యక్రమాలలో మనం పాల్గొనవలసిన అవసరంలేదనే భావన కలిగించిన వారము అవుతాము అనుకుంటాను యుద్ధం జరిగేటప్పుడు కంటె తీవ్రమైన పరిస్థితులు ఈ time లో

రావచ్చునని తప్పకుండా ప్రతి ఒక్కరు ఆలోచిస్తూనే ఉన్నారు ఇటువంటి పరిస్థితులలో ఎన్నికలు అనే పేరుతో ప్రజల దృష్టి మరొక వైపుకు తీసుకుపోతే కష్టంగా ఉంటుంది సంవత్సరంపాటు దానిని పొడిగించడంలో మునిగిపోయింది లేదు అయితే గుంతకల్లు మునిసిపాలిటీలో ఎన్నికలు అయిపోయాయి uncontested గా వచ్చిన మునిసిపాలిటీలను ఇందులో చేర్చకుండా ఛైర్మన్ ఎలక్షన్ జరపడానికి అవకాశం ఇస్తూ ఎన్నికలను పోస్టుపోన్ చేయవచ్చును పాకిస్తాన్ cease fire conditions ఒప్పుకుని కూడా కవ్వింపు చర్యలు చేస్తూ border లో స్త్రీలను ఎత్తుకుని పోవడం వంటి చర్యలు చేస్తూనే ఉన్నారు వింటూనే ఉన్నాము. అన్ని విధాల రక్షణ కృషికి బలంచేకూర్చి పాకిస్తాన్, చైనాలను త్రిప్పి కొట్టడానికి అన్నివిధాలా తయారు కావడానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తూ ఆ కార్యక్రమం ఏ విధంగాను కుంటుపడకుండా చూడాలని మనవి చేస్తున్నాను ఒకవైపు తిండి కొరత ఏర్పడింది. యుద్ధ సమయంలో సైన్య సామగ్రి ఆయుధాలు కావాలని ఎలా అనుకుంటున్నామో అదే విధముగా more production కోసము ఎక్కువ కృషి చేయవలసిన అవసరముంది. కాబట్టి ఒక కార్యక్రమాన్ని రూపొందించి ఆ కృషిలో వెనకపడకుండా సాగించాలని కోరుతూ విరమిస్తున్నాను

శ్రీ ఎన్ చెంచురామనాయుడు __అధ్యక్షా, ఈ బిల్లునుగురించి గౌరవ సభ్యులు సలహాలు యిచ్చారు వాటిలో ఎన్నికలను ప్రస్తుత పరిస్థితులననుసరించి త్వరగా జరపాలని ఒకటి, రెండవది ఇప్పుడున్న stage నుంచి కాకుండా మళ్లా మొదటి stage నుంచి మొదలుపెట్టాలని Act లో పెట్టారు ఆ Provision తీసివేయాలనేది. మూడవది casual elections జరపకుండా పోతున్నారు, Casual elections జరపాలని ఈ మూడు విషయాలుచెప్పారు ఆ తరువాత stages ఉన్నాయి. అప్పుడు ఆలోచించుకుని వాటిని గురించి తీర్మానంచేసుకోవచ్చు ముఖ్యంగా ఎన్నికలకు సంబంధించినంతవరకు దేశంలో ఆర్డినెన్సు వచ్చిననాడుఉండే అత్యవసర పరిస్థితులు ఈ నాడు లేవు కాబట్టి త్వరగా ఎన్నికలు జరపాలనే ఉద్దేశ్యము చాలమంది గౌరవ సభ్యులు వెలిబుచ్చారు కాని ఈనాడు ఆర్డినెన్సు యిచ్చిన నాటి అత్యవసర పరిస్థితులు యింకా ఎంత తీవ్రముగా ఉన్నాయో తమ దృష్టికి తీసుకువస్తున్నాను. పాకిస్తాన్ cease fire అన్నదేకాని ప్రతిరోజూ అనేకయిబ్బందులు పెడుతూ యుద్ధానికి కవ్వింపు చర్యలు కార్యక్రమాలు జరుపుతూనే ఉన్నది అటువంటి పరిస్థితిలో మన దేశ ప్రజలు యుద్ధ కృషిమీద వారిదృష్టిని కేంద్రీకరించి అన్ని రంగాలలో సహకరించి దేశాన్ని దేశ గౌరవాన్ని ప్రతిష్టను కాపాడవలసి ఉన్నది. అటువంటి పరిస్థితులలో ప్రస్తుత ఎన్నికలు జరపడం బాగుండదనే విషయాన్ని గౌరవ సభ్యులందరూ బాగాఆలోచించాలి గౌరవ సభ్యులు విశ్వనాథంగారు ఒక విషయంచెప్పారు ఎన్నికలను పోస్టుపోన్ చేస్తే పాకిస్తాన్‌కి హిందూదేశం భయపడి అధైర్యంతో ఎన్నికలను వాయిదావేస్తున్నారనే అనుకుంటారనే అభిప్రాయం వెలిబుచ్చారు అది సరియైన అభిప్రాయంకాదు. మనం యిప్పుడు ఎన్నికలను వాయిదావేస్తే వారుకూడా తెలుసుకుంటారు. దేశంలో ఉండే ప్రజానీకం అంతా మామూలు కార్యక్రమాన్ని ఆపుకొని తమ దృష్టిని యుద్ధ

విషయాలలో కేంద్రీకరించి ఎక్కువగా కృషిచేస్తున్నారని వారు తెలుసుకుంటారు. అధైర్యపడుతున్నారని అనుకొనడానికి తావులేదు ఈ పరిస్థితులలో ఎన్నికలను ప్రస్తుతానికి వాయిదావేద్దామనే సంకల్పంవచ్చింది కాని ప్రభుత్వానికి ఏలాంటి ఉద్దేశ్యములేదు ఎన్నికలను ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా జరపాలనే ప్రభుత్వంయొక్క ఉద్దేశ్యము కాని విధిలేని పరిస్థితులలో వాయిదావేయవలసి వచ్చింది ఈ బిల్లు రీజియనల్ కమిటీకిపోయి మళ్లీ వచ్చినతరువాత చర్చించుకోవచ్చును ఈ బిల్లును రీజియనల్ కమిటీకి పంపించాలని ప్రతిపాదిస్తున్నాను

*Mr Deputy Speaker* The question is

"That the Andhra Pradesh Municipalities (Postponement of Elections) Bill, 1965 be read a first time"

The motion was adopted

*Sri N Chenchu Rama Naidu* —Sir, I beg to move

"That the Andhra Pradesh Municipalities (Postponement of Elections) Bill 1965 be referred to the Regional Committee for consideration and report to the Assembly"

*Mr Deputy Speaker* -Motion moved

(Pause)

*Mr Deputy Speaker* —The question is

"That the Andhra Pradesh Municipalities (Postponement of Elections) Bill, 1965 be referred to the Regional Committee for consideration and report to the Assembly"

The motion was adopted

శ్రీ ఎన్. ప్రసాదరావు -ఈ బిల్లు ఈ సెషనులోనేవస్తుందా? లేక రీజియనల్ కమిటీకి పంపించి యిక్కడకు తీసుకొని రావడానికి నాలుగైదు నెలలు తీసుకుని వచ్చే సెషనులో వస్తుందా?

శ్రీ ఎన్ చెంచురామనాయుడు -ఈనెల 29వ తేదీన రీజియనల్ కమిటీ మీటవుతుంది. ఈ సెషనులోనే వస్తుంది.

## THE ANDHRA PRADESH CO-OPERATIVE SOCIETIES (AMENDMENT) BILL, 1965.

Sri T Ramaswamy —Sir, I beg to move

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1965 be read a first time"

Mr Deputy Speaker —Motion moved

శ్రీ టి రామస్వామి -అధ్యక్షా, ఈ బిల్లు ఆర్డినెన్సుగా జారీచేయబడినది దానికి కారణం ఆముదాలవలస, పాలకొల్లు Sugar Factories యొక్క స్పెషల్ ఆఫీసర్ల

appoint చేయబడి వారి గడువు ఈ సంవత్సరం అక్టోబరు నెల 15వ తేదీలోగా పూర్తి అయేటటువంటి సందర్భంలో ఎన్నికలు అక్టోబరు తొమ్మిది పది తారీఖులలో ఏర్పాటుచేయబడ్డాయి సెప్టెంబరులో పాకిస్తాన్ మనదేశంమీద దండయాత్రచేయడం అప్పుడు ఎన్నికలు జరిగి పార్టీ కక్షలు రేకెత్తించడం మంచిదికాదని ఎన్నికలు వాయిదావేసి నిదానంగా జరపవచ్చుననే ఉద్దేశ్యంతో ఎన్నికలను వాయిదావేయడానికి ఆలోచించినాము ఎన్నికలను వాయిదావేయాలని స్పెషల్ ఆఫీసర్సుకు రిజిస్ట్రారు ఉత్తర్వులు జారీచేయడం జరిగింది తరువాత అక్టోబరు నెలలో రిజిస్ట్రారు మళ్లీ స్పెషల్ ఆఫీసర్సు యొక్క గడవు పెంచడానికి ప్రభుత్వంవారికి ఉత్తరువులుకోసము వ్రాసినారు. ఒక సంవత్సరం కంటె ఎక్కువగా స్పెషల్ ఆఫీసరుయొక్కకాలం పెంచడానికి అధికారంలేదు. అందుచేతనే ఒక సంవత్సరం నుంచి రెండు సంవత్సరాలు person or persons ఎవరినైతే oppoint చేసినామో వారి కాలపరిమితి ఒక సంవత్సరం కాకుండా రెండు సంవత్సరాలవరకు పెంచడానికి ఆర్డినెన్సు యిష్యూ చేయబడి యిప్పుడు యీ బిల్లులో అది పొందుపరచబడినది. ఇతర పరిస్థితులలో కూడా సాధారణముగా కో-ఆపరేటివు సొసైటీలు కమిటీ appoint చేయవలసిన పరిస్థితి వచ్చినప్పుడు సాధారణముగా రెండు పార్టీలు ఉండడం, ఆ రెండు పార్టీలు తగాదాలు పడుతూఉండడం, ఏదో ఒక పార్టీ ఈ వ్యవహారాన్ని కోర్టులోకి తీసుకొనివెళ్ళడం, stay తీసుకొనిరావడం జరుగుతున్నది. అందుచేత ఒక సంవత్సరం చాల తక్కువ కాలపరిమితిగా కనిపిస్తున్నది ఒక సంవత్సరమును రెండు సంవత్సరాలుగా మార్చాలని amendment తీసుకొనిరావడం చాలా చిన్నవిషయము ప్రతి సందర్భంలోనూ సంవత్సరాన్ని రెండు సంవత్సరాల కాలపరిమితికి పొడిగించబడదు అవసరమైనప్పుడుమాత్రమే పొడిగిస్తారు ఈ బిల్లును అంగీకరించాలని కోరుతున్నాను

శ్రీ వి. విశ్వేశ్వరరావు.—అధ్యక్షా! మంత్రిగారు చాలా చిన్నది ఒక క్లాజు అని చెబుతున్నారు చూసినప్పుడు ఒక క్లాజుగానే కనిపిస్తుంది పాలకొల్లు, ఆసుదాలవలన సందర్భంలో ఎమర్జెన్సీ వచ్చింది కాబట్టి ఎలక్షను జరపలేము అని చెప్పారు. ఎమర్జెన్సీ దాని ఒకదానికేనా లేక 30 వేల సొసైటీలకు వర్తింపచేస్తారా అనేది ప్రధానమైన సమస్య మొట్టమొదట బిల్లు వచ్చినప్పుడు ఒక సంవత్సరమా రెండు సంవత్సరాలా అనేది చర్చకు వచ్చింది. స్పెషలాఫీసరు కాలపరిమితి ఒకసంవత్సరం కంటె ఎక్కువ ఉండకూడదని చాల దీర్ఘమైన చర్చ జరిగిన తరువాత నిర్ణయం చేయడం జరిగింది. ఇప్పుడు మంత్రిగారు చెప్పిన ప్రత్యేక పరిస్థితులు రెండు ఫ్యాక్టరీల విషయంలో వచ్చిందని చెబుతున్నారు కాని స్పెషలాఫీసర్ల స్వాధీనం క్రింద ఉండే సొసైటీలు మూలపడిపోయే ప్రమాదంఉందని అనుభవంలో తెలుస్తున్నది. ఒక సంవత్సరమనేది 2 సంవత్సరాలు అని వుంది. Section 32(7)(a) లో:—

"If there is no Committee or in the opinion of the Registrar it is not possible to call a general meeting for the purpose of conducting elections of the members of the Committee, the Registrar may appoint a person or persons to manage the affairs of the society for a period of not exceeding six months and he may from time to time extend such period so that the extended period including extension shall not exceed one year" అన్నారు. ఏ పరిస్థితులలోను 6 నెలలకంటె

ఎక్కువ ఉండకూడదని, 6 నెలలలోపల ఎన్నికలు జరపవచ్చునని చెప్పబడినది. అది కూడ ఎందుకని ? ఒకవేళ రిజిష్ట్రారు అటువంటి మీటింగు పిలవడానికి అవకాశము లేనపుడు ఇది రావాలనేది కాని రిజిష్ట్రారుకు అవకాశము ఉంటే ఇది రాకూడదనేది spirit అని నా అభిప్రాయము సెక్షను 32(5) ప్రకారము డిప్యూటీ రిజిష్ట్రారు ఎన్నికలు జరపాలని ఉంది ఒకవేళ అటువంటి అవకాశము లేనపుడు సెక్షను 32(5) క్రింద స్పెషల్ ఆఫీసరును appoint చేసి ఎన్నికలు జరపాలి చిన్న సొసైటీలకైతే 15 రోజులలోపల, పెద్ద సొసైటీలకైతే ఒక నెలలోపల ఎన్నికలు పూర్తిచేయడానికి అవకాశము ఉంది 6 నెలలు టైము సరిపోలేదని, 2 సంవత్సరాల వరకు పొడిగిస్తామని చెప్పడము అంత సరికాదని, కోఆపరేటివ్ ప్రిన్సిపుల్సుకు విరుద్ధమని తెలియపరుస్తున్నాను. ఈ అర్డినెన్సు ఏ 2 సొసైటీలకో వచ్చినది అంటే నాకు అభ్యంతరములేదు. ఆ సొసైటీలు High Cour కి వెడితే ప్రత్యేకముగా ఆలోచించవచ్చు. స్పెషల్ ఆఫీసరుని appoint చేసిన తరువాత వెంటనే ఎన్నికలు జరిపే చర్యలు తీసుకొంటే ఒక నెలలోపల పూర్తిచేయడానికి అవకాశము ఉంది అటువంటి చర్య తీసుకోకుండా 6 నెలల పీరియడు అయిపోయేముందు ఎన్నికలు జరపడానికి పూనుకొంటే హైకోర్టుకు వెళ్ళడము, stay తెచ్చుకొనడము, ఈ ఇబ్బందులురావచ్చును.

(Sri P Narayana Reddy in the Chair)

ఆ దృష్ట్యా చూసినపుడు అవసరము ఏర్పడుతుందేమోగాని general గా ఇది అనవసరమని మనవిచేస్తున్నాను 35 సొసైటీల భవిష్యత్తు దీనిపైన ఆధారపడబోతున్నది ఇది సరియైనదికాదని నా అభిప్రాయము స్పెషల్ ఆఫీసరు చేతులలో సొసైటీలు వుండడము సరియైనదికాదని నా అనుభవము కృష్ణాజిల్లాలో చాల విరుద్ధముగా జరుగుతున్నవి. స్పెషల్ ఆఫీసరు సొసైటీల భవిష్యత్తును మార్చివేసే పరిస్థితికి దారితీస్తున్నది. కృష్ణాజిల్లాలోని చంద్రాల సొసైటీకి స్పెషల్ ఆఫీసరుని డిసెంబరులో కాలపరిమితి అయిపోయిందని మార్చిలో వేశారు. అతను ఎన్నికలు జరపడానికి మొదటనుంచి చర్యలు తీసుకోలేదు. అనేక పర్యాయాలు ఎన్నికలు జరుపుమని కోరాము. అందరికి నోటీసులు issue చేసి ఒక పార్టీతో ఏకము అయిపోయి 250 మంది సభ్యులను చేర్పించారు. ఆ విధంగా సొసైటీ భవిష్యత్తును మార్చివేయాలని ప్రయత్నము చేశారు. ఎవ్వరికి తెలియనివ్వకుండా ఆఫీసు బెజవాడకు మార్చి, అక్కడ సభ్యత్వము చేర్పించడము జరిగినది. దానివల్ల బాధపడినవారు High Court కి వెళ్ళి stay సంపాదించడము జరిగింది. అప్పటికి ఎన్నికలుజరపడానికి టైము ఉంది. జరపాలనికోరాము. దొంగతనముగా చేర్పించిన సభ్యత్వము తీసివేయాలని అక్కడ పాయింటు. చట్ట ప్రకారము చూస్తే ఎన్నిక తేదీకి 30 రోజుల ముందు చేరినవారు అర్హులు అని ఉంది సొసైటీ పుస్తకాలు ఎవరి చేతులలో వుంటే వారు సభ్యులను చేర్పించుకొని ఎన్నికలు జరిపించే అవకాశము వుంది. దాన్ని అనుసరించి స్పెషల్ ఆఫీసరు చేయడము జరుగుతోంది. సొసైటీ ప్రెసిడెంటు అయినా ఆదేపని చేస్తున్నాడు. స్పెషల్ ఆఫీసరు అయినా ఒక పార్టీతో చేరి సొసైటీని మార్చడానికి ప్రయత్నము చేస్తున్నాడు స్పెషల్ ఆఫీసరు పీరియడులో ఎన్ని సొసైటీలలో డబ్బు అంతా వమాలు అయినది [illegible]

తున్నాను. చంద్రాల సొసైటీ working capital 6లక్షలు అయితే 5లక్షల రూపాయలకు పైగా overdue అయిపోయినది. స్పెషల్ ఆఫీసరు ఏమి చర్యలు తీసుకోడానికి ప్రయత్నము చేయలేదు, ఆ గ్రామానికి వెళ్లి ఆ సొసైటీలను బాగుచేయడానికి ప్రయత్నము చేయలేదు స్పెషల్ ఆఫీసరు టైములో సంవత్సరాలకొలది సొసైటీలు వుండిపోతే దివాలాతీసే అవకాశము వుంది. అందువల్ల 6 నెలల కంటె మించ కూడదని నా అభిప్రాయము. స్పెషల్ ఆఫీసరును appoint చేసిన మరునాటినుంచి ఎన్నికలు జరపడానికి ప్రయత్నము చేస్తే ప్రజాస్వామిక సూత్రాలకు కొంత అర్థాన్ని రూపొందించగలుగుతాము. ఆ విధంగా చేయాలని కోరుతున్నాను.

ఎన్నికదావాలు పడుతున్నవి కొన్ని తీర్పులు వచ్చినవి. ఉన్న బోర్డులను రద్దుచేశామని తీర్పులు చెబుతున్నారు. తీర్పులు మంచివా, చెడ్డవా అనే విషయములోకి నేను పోవడములేదు డైరెక్టర్సు బోర్డు రద్దుఅయిన తరువాత 32 (7) క్రింద, ఎన్నికలు జరపవలసిన అవసరము వున్నది. ఎన్నో సొసైటీలు సంవత్సరాలకొలది

(Mr Speaker in the Chair)

స్పెషల్ ఆఫీసరు పరిపాలనలో వుండిపోతున్నవి. కో-ఆపరేటివ్ మూవ్‌మెంటు నత్తనడకలా వుంటున్నది. ప్రజలు అవసరాలు తీర్చే అవకాశము లేకుండా పోతున్నది. ఈ కో-ఆపరేటివ్ సొసైటీలు ఒక గుత్తసంస్థలా తయారైనవి ఎరువులు సహకార సంస్థలద్వారా పంపిణీ, ధాన్యము వసూలు అంటే కో-ఆపరేటివ్ సొసైటీలు ఒక monopoly గా ఏర్పడిన తరువాత ఎవరికివారే తమ చేతులలో పెట్టుకోవాలనే ప్రయత్నాలు జాస్తి అయిపోతున్నవి. సహకారమనేది పోయి స్వార్థానికి ఉపయోగించుకోవాలనే ప్రయత్నము విపరీతమవుతున్నది. అటువంటి పరిస్థితులలో స్పెషల్ ఆఫీసరు చేతులలో 2 సంవత్సరాలు పెట్టడము సరియైనదికాదని నా మనవి దీనిని 6 నెలలని మారిస్తే బాగుంటుంది. వారు చెప్పినట్లు పాలకొల్లు, ఆముదాలవలస విషయములో ఏదైనా ప్రమాదము వస్తే రావచ్చు. దానికి ఏదైనా ఇంకొక ప్రొవిజను చేయవచ్చు Section 32 (/) లో "Registrar may appoint a person to manage the affairs of the society for a period not exceeding six months for the purpose of conducting the election of the Member of the Committee." అని వ్రాయబడింది. ఒక మనిషికి కమిటీ అధికారాలు రావడం అతను స్వీకరించి, తన యిష్టము వచ్చినట్లు ప్రవర్తించడానికి వీలు కలుగుతున్నది. A person or persons so appointed shall subject to the control of . .

*Mr Speaker*:—Now this will be referred to the Regional Committee. We are at the first reading stage The Minister himself is going to move the motion for referring it to the Regional Committee After it is received from the Regional Committee, you can speak for 20 minutes and discuss everything at length, when it comes at the second reading stage. I do not think any useful purpose will be served now by having a lengthy discussion Whatever suggestions you are making - I know you will be able to make good suggestion - the proper stage would be when it is taken up for the second reading.

*Sri V Visweswara Rao.*—When we make some suggestions, the Regional Committee can take them into consideration and do something

*Mr Speaker* —That is why this is the thing that is coming up from the begining, which I want to avoid.

*Sri P Rajagopal Naidu* —When it goes to the Regional Committee Telangana Members will be able to discuss,

*Mr Speaker* —Let the Telangana Members give their suggestions, After that members will have full dressed debate when the Regional Committee's report is received So what I suggest is instead of a lengthy discussion, you can offer your suggestions That is better, because your suggestions will carry some weight. Your suggestions will carry weight in the second reading stage. If you repeat them in the second reading stage, it will be stale

శ్రీ వంకా సత్యనారాయణ —రీజినల్ కమిటి కూర్చున్నప్పుడు ఇక్కడ సభ్యులు చెప్పిన అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొని అక్కడ అమెండ్‌మెంట్స్ pass చేస్తే 2nd reading లో ఇబ్బంది వుండదుకదా ;

మిష్టర్ స్పీకర్.—మంచిదే బ్రీఫ్‌గా ఈ లైన్సుమీద రీజినల్ కమిటి డిస్కస్ చేస్తే బాగుంటుందని చెబితే బాగుంటుందికదా I know Mr Visweswara Rao has got some experience in the co-operative field He will be able to give some useful suggestions Reserve them for the second reading stage

శ్రీ వి విశ్వేశ్వరరావు .— అక్కడ ఆఫీసర్స్‌ను సంవత్సరం నుండి రెండు సంవత్సరాలు చేస్తున్నారు. కమిటిని వేసే అధికారాలు వున్నాయి. ఇంత వైడ్ పవర్స్‌లో అతను అక్కడ రెండు సంవత్సరాలు వ్యవహరించటం మంచిదికాదు కాబట్టి నేను మంత్రిగారిని కోరేది సంవత్సరంనుండి ఆరు మాసాలకు తగ్గించటానికి అవకాశం వుందేమో ఆలోచించవలసిందని.

*Mr. Speaker* :—Like that one after another you may give suggestions. They will make a note of it The Telangana Members will also make a note of it

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— ఈ section ను amend చేస్తున్నారు కాబట్టి యింకోటి కూడా చేయాలని కోరుతున్నాను. Members ను చేర్పించే విషయంలో కాని, చర్యలు తీసికొనే విషయంలో కాని 32 (7) (B) క్రింద అతనికి వైడ్ పవర్స్ వున్నాయి. ఇలాంటి పవర్స్ సామాన్య వ్యక్తి చేతుల్లో వుండటం కంటే జాయింట్ రిజిష్ట్రారు లేక డెప్యూటి రిజిష్ట్రారు చేతుల్లోవుంటే న్యాయంజరగటానికి వీలుంటుందేమో ఆలోచించాలి రెమ్యునరేషన్ fix చేసే విషయంలో కూడా district Societies లో Village Societies లో రెమ్యునరేషన్ లేకుండా part time worker గా వుండేట్లు చూడాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ — అధ్యక్షా, ఈ బిల్లును గత సంవత్సరమే పాస్ చేశాము. ఈలోగా ఈ amendment — సంవత్సరంన్నర అనుభవాన్ని దృష్టిలో

పెట్టుకొన్నప్పుడు ఈ amendment — ఈ form లో రావటం సరైనది కాదను కొంటున్నాను డబ్బు సక్రమంగా ఖర్చు పెడుతున్నారా లేదా అన్న విషయంలో మంత్రిగారికి చాలా అనుభవాలు వచ్చాయి Conduct of election, enrolling of membership and proper management విషయాల్లో అనేక practical difficulties వచ్చినట్లు మంత్రిగారికి అనుభవంలో తెలుసును వాటి విషయంలో ఎమెండ్ మెంట్ తీసుకు రాకుండా ఏదో రెండు ఫ్యాక్టరీలకు life ఇవ్వటానికి amendment తీసుకురావటం జరిగింది Elected body యొక్క period ఒక సంవత్సరం కాని నామినేట్ చేసే ఆఫీసర్ యొక్క పిరియడ్ ఒక సంవత్సరం నుండి రెండు సంవత్సరాలు చేయటం — ఈ period చాలా ఎక్కువగా వుంది రెండు సంవత్సరాలు ఇవ్వవలసిన అవసరంలేదు ఆ సంస్థ గడువు ముగిసిపోయేటప్పుడే వెంటనే officer ను appoint చేసే method ఆలోచించాలి కొన్ని societies యొక్క life end అయిన తరువాత 4, 5, 6 మాసాలు అయినప్పటికీ కూడా special officerను వేయటం లేదు. ఈలోగా చాలా డబ్బు దుర్వినియోగం అవుతున్నది. ఒక్క సంవత్సరంలోనే సొసైటీయొక్క వ్యవహారాలను చక్క పర్చటానికి time సరిపోతుంది కనుక time extend చేయవలసిన అవసరం లేదు ప్రభుత్వం ఈ amendment తీసుకురావలసిన అవసరం లేదు డబ్బు దుర్వినియోగం అవుతున్న ఈ యాక్టు ప్రకారం ప్రభుత్వం చెక్ చేయలేకపోతున్నది డెమొక్రటిక్‌గా అందరి members కు అవకాశం తీసుకురాబడటం లేదు డెమొక్రటిక్‌గా elect కావటానికి అవకాశాలు దీనిలో లేవు కాన్‌స్టిట్యుయన్సీస్ డివిజన్ మొదలైన విషయాలువున్నాయి. అవన్నీ ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాము అది amend చేస్తే ఈ బిల్లుయొక్క ఉద్దేశం నెరవేరుతుంది. అలా కాక ఈ పనికిమాలిన amendment ను తీసుకువచ్చింది. ఇంతకంటే ముఖ్యమైన amendments ప్రభుత్వ దృష్టిలో వున్నాయి Conduct of elections, enrolment of members. ఇటువంటి విషయాలు చాలా వున్నాయి వాటి విషయంలో ఎమెండ్‌మెంట్ తీసుకురావాలని కోరుతున్నాను

శ్రీ పి గున్నయ్య .—అధ్యక్షా, ఈ బిల్లును హృదయపూర్వకంగా బలపరుస్తూ కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను చెఱకు తూకంలో రైతులకు నష్టం జరుగుతున్నదని బడ్జెటు సమావేశంలో చెప్పాను. ఒక టన్ను చెఱకు తెస్తే మనుషులు తూస్తున్నారు కనుక అది 500 లకు దిగిపోతున్నది ప్రైవేటు ఫ్యాక్టరీలలో అన్యాయం జరుగుతున్నదని అంతా ఒప్పుకొంటున్నారు. కనీసం గవర్నమెంటు ఏర్పాటుచేసిన వాటిలోనైనా అన్యాయం జరుగకూడదని కోరుతున్నాను. కనుక యాటోమీటిక్ కాటాలతో తూకం వేసే ఏర్పాటు చేయించటానికి రీజినల్ కమిటీవారు ఆలోచించాలని కోరుతున్నాను ఇక-చెఱకు సెస్ వేస్తున్నారు. అది ఎవరో నాలాంటి నోరు వున్నవాడికే ఉపయోగపడుతున్నది.

మిస్టర్ స్పీకర్ :— మీరైనా బాగుపడుతున్నారు కదా. సంతోషం (నవ్వు).

శ్రీ పి. గున్నయ్య :—ఏ చెఱకు ఏ గ్రామాలనుండి సప్లయి అవుతుందో ఆ గ్రామాలలోనే రోడ్లువేయటానికి ఈ సెస్‌ను ఉపయోగించాలి. మూడవ విషయం —

హరిజనులకు కమీషనర్ time లో మోక్షం లేదు. ఫ్యాక్టరీ కమీషనర్, స్పెషల్ ఆఫీసర్ వారి జిల్లాలనుండి మనుష్యులను తీసుకొనివచ్చి వేసుకొంటున్నారు అక్కడ స్థానికంగావున్నవారిని, చెఱకు పండించే హరిజన గిరిజనులు వున్నారు వారికి స్పెషల్ ఆఫీసర్ హయాంలోనయినా తప్పని సరిగా ఉద్యోగాలువేయించి అక్కడ హరిజనులకు రిజర్వేషన్ వుండేట్లు చేయటానికి రీజినల్ కమిటీవారు ఆలోచించాలని కోరుతున్నాను

శ్రీ పి రాజగోపాలనాయుడు .— అధ్యక్షా, దీనిలో ఒక main difficulty వుంది సెక్షన్ 37 (7) (4) ప్రకారం రెండు ఫ్యాక్టరీలకు life extend చేయవలసివస్తుందని చెప్పారు అలా అయితే మరో విధంగా చేయవలసివుంది విజయవాడ మునిసిపాలిటి విషయంలో ఎన్నికలు జరగక పూర్వం time extend కావాలన్నారు. ఆ డిస్కషన్‌లో ఒక సజెషన్ వచ్చింది దానికి ప్రత్యేకంగా బిల్లు తీసుకురావాలి కాని ఆవిధంగా ప్రత్యేకంగావున్న దానికి తీసుకురాకూడదు అని, అందువల్ల యూనిఫార్మిటి తీసుకువచ్చినట్లుగావుంది. దానిలోవున్న చిక్కు ఈ రోజు ఈ రెంటికేగాక రిజిష్ట్రారుకు ఇష్టంలేక పోయినపుడు అంటే గవర్నమెంటుకు ఇష్టం లేనప్పుడు ఏ సొసైటి ఎన్నికలైనా postpone చేసే అధికారం తీసికొన్నారు ఇది చాలా difficult position ఎన్నికలు పూర్తిగా మానలేదు, ఎమర్జన్సి అని చెప్పారు ఎమర్జన్సి అని మానారా అంటే పూర్తిగా మానలేదు. రెంటిని extend చేస్తామనీ లేదు. 30 వేల వాటిలో ఎప్పుడైతే ఎన్నికలు జరుపవలసివస్తుందో అప్పుడు వాటిని జరుపనైనా జరుపవచ్చు జరుపకుండా తను postpone చేయటానికీ వీలువుంది. ఇది చాలా difficult position రెండు సొసైటీలకు ప్రత్యేకంగా life ఇవ్వాలంటే దానికి ప్రత్యేకమైన ఆలోచనచేయాలి. రిజిష్ట్రారుకు ఆర్బిట్రరి పవర్ ఇచ్చేది దీనిలో వుండకూడదని మనవిచేస్తున్నాను

శ్రీ వావిలాలగోపాల కృష్ణయ్య .— ఆముదాలవల, యింకేదో పేరు — ఈ రెండు సొసైటీలగురించి చెప్పారు. ఎన్ని చట్టాలు చేసినా ఆ రెండింటి సమస్య తేలేదికాదు. కాంగ్రెసు రాజకీయాలన్నీ అక్కడేవున్నాయి వాటిని సవరణచేస్తామని యాక్టును మార్చటం మంచిదికాదు. దానికోసం ఆంధ్రదేశంలోవున్న అన్ని కోపరేటివ్ సొసైటీలకు చేయటం బాగాలేదు. ఆరునెలలు కాకపోతే ఒక సంవత్సరం కంటే maximum ఎక్కువచేయటానికి వీలులేదు. మీరు మారుస్తున్నదల్లా ఎంత వరకంటే — If there is no Committee, the Registrar may appoint a Committee for the purpose of conducting the elections of the Committee. For a period not exceeding six months, he may from time to time extend such period but however it shall not exceed one year. యీ విధంగా ఒక సంవత్సరం extension కు provision వున్నది. ఇప్పుడు దానిమీరు 3 సార్లు extend చేయడానికి అవకాశం కల్పిస్తున్నారు. ఏవో రెండు మూడు సొసైటీలలో యిబ్బందులువస్తే మీరు యీ విధంగా extend చేసుకో వచ్చును. గాని మొత్తం ఆంధ్రప్రదేశ్‌లోవున్న సొసయిటీలకు వర్తింపచేయటువంటి Comprehensive bill ను గవర్నమెంటు ఎందుకు తీసుకొని రావాలో నా

అర్థం కాలేదు. తర్వాత మీరు emergency అంటున్నారు. Co-operative el ctions కు emergency కు సంబంధం ఏమిటి ? Are we in so dangerous period ? నిజంగా దేశంలో ఒక రకమైన భయంకరమైన demo racy ను crea'e చేస్తున్నారు Democracy ను అధ్వాన్నము చేస్తున్నారు దానివల్ల dem cr cy అంటె int ... పోతోంది. అందువల్ల నేను మనవిచేసేదేమంటే యిది సరైన పద్ధతికాదు. అందుచేత ఆ క్లాజులో 'యీ t n soci tie: కు మాత్రమే ext n ... యిస్తున్నాము' అంటే హాయిగా వుంటుంది. దీనిని gene al గా వర్తింపచేయడం చాలా ప్రమాదం All e v dı g గా చేస్తున్నారు కాబట్టి యిది చాలా అన్యాయము

శ్రీ టి. రామస్వామి :— అధ్యక్షా, ఇప్పుడు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు, యింకా తదితర మిత్రులు మాట్లాడిన దానిని బట్టి ఆంధ్రప్రదేశ్‌లో వున్న 30 వేల సొసయిటీలకు Sp ci l offi r ను appoint చేస్తారా అనేభావంతో మాట్లాడారు. అసలు ormal administrative machinery br k down అయినప్పుడు "where there is no committee" అప్పుడే దీనిలో రిజిష్ట్రార్‌గారు ప్రవేశించి 'person or persons' ను appoint చేస్తారు అటువంటి cases బహుశా వుంటే 20 లేక 30 వుండవచ్చును ఇప్పుడు వావిలాలగోపాలకృష్ణయ్యగారు అటున్నారు. ఒక సంవత్సరం '2 సంవత్సరాలు' చేయడంలో ప్రతిదికూడా 2 సంవత్సరాలు చేయవలసిన అగత్యం వుంటుంది. నేను మనవిచేసేదేమంటే ఆరుమాసాలు 'ime యివ్వాలి, అంతలోపల election జరగకలిగితే జరిపిస్తారు ఆ విధంగా జరపలేక పోతే agreed period మొత్తం one year వరకు extension యివ్వడానికి అధికారం వున్నది ఇప్పుడు నేను ఆముదాలవలస, పాలకొల్లు ఫ్యాక్టరీల సంగతి ఎందుకు మనవిచేశానంటే ordinance జారీచేయడానికి అవసరం వాటివల్ల వచ్చింది గాని యితర c se లో వాటి అవసరం కలుగుతుంది ఎందుచేతనంటే విశ్వేశ్వరరావు గారు చెప్పినటువంటి సంగ్రాల్ సొసయిటీలో 2 సార్లు హైకోర్టుకు వెళ్లారు. వారు హైకోర్టుకు వెళ్లడం నేను తప్పు అనడంలేదు Dep ty Reg strar గారి దగ్గరకు arbitr tion p nding గా వున్నది అటువంటి సందర్భంలో ఒక సంవత్సరంలో ఏదైనాకారణంచేత el ction జరపలేకపోతే రెండు సంవత్సరాలవరకు time కావాలని కోరుతున్నాము. అంతకన్నా యిందులో వ్యతిరేక విషయాలు ఏమీలేవు. ప్రతి సొసయిటీకి తప్పకుండా రెండు సంవత్సరాల extension యివ్వాలని యిందులో లేదు ఎంత త్వరలో చేయడానికి వీలయితే అంతత్వరలో చేయాలనిమేము ఎప్పటికప్పుడు ın stru tions యిస్తున్నాము. యిప్పుడు మిత్రులు వెల్లంకి విశ్వేశ్వరరావు గారు చెప్పినటువంటి సంగ్రాల సొసయిటీలో el c ion తొందరలో చేయమని నేను instructions యిచ్చాను రిజిష్ట్రార్‌గారికి హైకోర్టులో ఒకరు writ వేస్తే అతను మాత్రం చేయగలిగింది ఏమీలేదు అని మనవి చేస్తున్నాను సరే యిక రెండవ విషయం కోర్టులో Sub-Ju lice కాబట్టి దానిగురించి నేను చెప్పడం న్యాయం కాదు.

*Mr. Speaker :* —Do not enter into that.

*Sri T. Ramaswamy :*—No Sir, I do not enter into that matter. Amendment యొక్క ముఖ్య ఉద్దేశ్యం ... సంవత్సరంలో election

జరపలేకపోయినప్పుడు 2 సంవత్సరములవరకు time extend చేయాలని కోరుతున్నాము అంతేగాని ప్రతిదీ రెండు సంవత్సరాలవరకు extend చేస్తామని కాదు. అందుచేత యీ amendment ను accept చేయవలసినదిగా కోరుతున్నాను.

*Mr Speaker* —There is no question of accepting the amendment It is in the first reading stage

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —అయితే ఒక పని చేస్తారా ? కోర్టుకు పోయినప్పుడు యిబ్బంది అవుతుందన్నారు కాబట్టి అటువంటి సమయములోనే అని మాత్రం వ్రాసుకోమనండి

*Mr. Speaker.*—He can give notice of an amendment The question is

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill 1965, be read a first time"

The motion was adopted.

*Sri T. Ramaswamy* - Sir, I move.

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1965 be referred to the Regional Committee for consideration and report to the Assembly"

*Mr Speaker* —Motion moved.

(Pause)

*Mr Speaker* —The question is

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1965 be referred to the Regional Committee for consideration and report to the Assembly"

The motion was adopted

## THE ANDHRA PRADESH CIVIL SERVICES DISCIPLINARY PROCEEDINGS TRIBUNAL AMENDMENT BILL, 1965

*Sri K Brahmananda Reddy* —Sir, I move:

"That the Andhra Pradesh Civil Services Disciplinary Proceedings Tribunal Amendment Bill, 1965 be read a first time"

*Mr Speaker* —Motion moved

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —అధ్యక్షా ! తమరు యీ statement of objects and reasons చూసేవుంటారు. మనకు tribunal ఉన్నది Tribunal లో . ..

The Andhra Pradesh Civil Services
(Disciplinary Proceedings Tribunal)
Amendment Bill, 1965.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా: Point of order. నిన్న అచ్చు అయింది. ఈవేళ House లో తీసుకొనివస్తున్నారు తమరు అనుమతి యిచ్చే వుంటారు. ఈ విషయంలో మీకు అధికారం ఉంది. లేదనికాదు. ఈ విధంగా ఒక్కరోజే time యిస్తే బిల్లులు చదువుకోవడానికి మాకు time ఎక్కడనుంచి వస్తుంది. ఏదో ఒక బిల్లు విషయంలో యీ విధంగా జరిగితే అభ్యంతరంలేదు. కాని 6 లేక 8 బిల్లులకు time extension యిస్తే మాకు అవకాశం వుండదు చదవడానికి You have got right to waive మీకు అధికారం లేదు అని నేను అనడంలేదు I am not questioning that I am accepting it గాని publication అయినతర్వాత వారం రోజులు time వుండాలని వుంది.

*Mr Speaker*:—Under which rule.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఒక బిల్లుకు నోటీసు యిచ్చిన తర్వాత 7 రోజులు వుండాలి.

*Mr. Speaker*:—As far as I know when once leave is granted there is no time fixed within which the bill can be introduced, It is more for the convenience of the members that some time is given to go through the bill so that they may offer their suggestions

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—Present చేసినతరువాత 7 రోజులు వుండాలి.

*Mr. Speaker*:—It is moved for the convenience of the members that some time is given to study the bill and make their own suggestions.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా, నేను యిందాకనే చెప్పాను. తమకు అధికారం లేదని నేను చెప్పడంలేదు కాని నేను మనవిచేసేదేమంటే మనం ఎక్కడయినా exceptional గా తీసుకోవడం న్యాయంగాని ప్రతీదీ యీ విధంగా జరగకూడదని నామనవి.

*Mr Speaker*.—I accept that some reasonable time must be given to the Members to study the bill The Business Advisory Committee has considered all these aspects. It felt that 2 days time is enough. I have done in consultation with the Business Advisory Committee

*Sri Vavilala Gopala Krishnaiah*:—They are people who do not represent us.

*Mr Speaker*:—I have already exercised my discretion It is over. I can tell that we will always bear these things in mind in future.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—యీ [illegible] ఒక్కసారే యిచ్చారు [illegible]చేత యీ చిక్కు......

*Mr. Speaker*:—I am now saying that we can see that seven days time is given I have always agreed with the decisions of the Business Advisory Committee

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి - అధ్యక్షా, మనకు ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ డిసిప్లినరీ ట్రిబ్యునల్ ఆక్టు వున్నదన్న సంగతి తమకు తెలుసు. ఈ ట్రిబ్యునల్‌లో ఒకరుగాని, యిద్దరుగాని లేక ముగ్గురుగాని జడ్జీలు వుండవచ్చు It depends upon the work Section 6 (1) of the Andhra Pradesh Civil Services Disciplinary Proceedings Act provides among otherthings that if the Tribunal consists of more than one member an enquiry into the case under Section 4 shall be held by all the members sitting together or by a single member as the Chairman may direct, అందరూ కలసి విచారించవచ్చు, లేక ఒకరుగాని యిద్దరుగాని విచారించవచ్చు. సెక్షను 7 ప్రకారం ఎంక్వయిరీ అయిపోయిన తరువాత Tribunal shall report on the conclusion of an inquiry, the Tribunal shall report its findings to the Government, and under Section 8 the Government shall consider the report of the Tribunal in the prescribed manner and pass such order thereon as they think fit ఇది మనకు వున్నటువంటి చట్టం. ఈ మధ్య High Court వారు ఏమన్నారంటే ఎంక్వయిరీ అయిపోయిన తరువాత ఒక్క జడ్జీ విచారించినప్పటికీ, విచారించిన తరువాత Findings పంపేటప్పుడు whole Tribunal దస్కత్తు పెడితేనేగాని అది valid కాదు అని చెప్పారు. అది in my opinion, an extraordinary opinion of the High Court. హైకోర్టులో కేసుపెడితే యిద్దరు జడ్జీలు విచారించినప్పటికీ 14 మంది జడ్జీలు దస్కత్తు పెట్టాలంటే ఏమి బాగుంటుంది? 'ఇందులో joint responsibility ఉంది; ఆ Tribunal లో విచారణ జరిగితే అందరూకూడా - they must bring to bear their mind on the question కాబట్టి అందరూ దస్కత్తు పెట్టాలిఅనిచెప్పారు. But in our view as I said, it is an extraordinary opinion అందుకని దీన్ని cover చేయడానికి ఈ ordinance issue చేయాల్సివచ్చింది మనం ఈ ordinance issue చేసి, ఈ legislation కనుక చేయకపోతే Tribunal లో ఒక జడ్జీ విచారించి findings పంపితే, ఆ పంపినటువంటివి, శిక్షలు వేసినటువంటి కేసులోనే కాకుండా అన్ని కేసులలోనూ అవి రద్దుఅయిపోతాయి అసలు మన legislation యొక్క intention clear గా వుంది. Tribunal may consist of one or more members depending upon the work ఇప్పుడు Tribunal లో మనకు యిద్దరువున్నారు. Work ఎక్కువ అయితే బహుశా ముగ్గుర్ని పెట్టుకోవచ్చు. ముగ్గురిని పెట్టుకున్నా, ఒకరే విన్నప్పుడు, ఆ enquiry అయిపోయిన తరువాత వచ్చే findings వినవితతిమ్మా యిద్దరూకూడా దస్కత్తు పెట్టాలంటే అందులోనాకేమీ అర్థం కనబడ్డంలేదు.

*Mr Speaker*.—When will all the three Judges sit together?

*Sri K. Brahmananda Reddy* —When all the judges sit together then they all have to sign According to our Act if a tribunal consists of more than one member, an enquiry into a case referred to the Tribunal

under section 4 shall be held by all the members sitting together or by a single Member as the Chairman may direct అయినా హైకోర్టువారు 'యిది Joint responsibility! enquiry, అయిన తరువాత findings పంపేటప్పుడు ఒక member విన్నప్పటికీ మొత్తం tribunal దస్కత్తు పెడితేనేగాని legislation యొక్క ఉద్దేశ్యం పూర్తికాదని వారు ఒక విధమైన అభిప్రాయానికి వచ్చారు దాని పరిణామాలు చాలా ఎక్కువగావుంటాయి అంచేతనే ordinance issue చేయడం జరిగింది. Ordinance ను replace చేయడానికి ఈ Act పెట్టాము కనుక మన యొక్క ఉద్దేశ్యం యిప్పుడుగాని. యిదివరలోవున్న ఉద్దేశ్యంకాని దీనిద్వారా స్పష్టం చేస్తున్నాం అని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. ప్రసాదరావు - అధ్యక్షా' ఈ బిల్లు మామూలుగా పాస్‌చేసే బిల్లు మాత్రం కాదు. ఒక హైకోర్టు జడ్జి మెంటును తిరగతోడి, దాన్ని చట్టబద్ధం చేయడం కోసం ఈ బిల్లును తీసుకొని రావడం జరిగింది. మన శాసనసభా కాలంలోనే ప్రభుత్వానికీ, హైకోర్టుకు మధ్య యిటువంటి విభేదాలు అనేక సార్లు వచ్చినాయి. శాసనసభలో ఆమోదించిన చట్టాన్ని గౌరవించి, అమలు జరిపే బాధ్యత ప్రభుత్వం మీద వుందనేది అందరికీ తెలిసిందే కాని శాసనసభ ఆమోదించిన చట్టాలను అమలు జరపడంలో, దాని spirit కు విరుద్ధంగానే ప్రభుత్వం అనేకసార్లు అమలు జరుపుతూ వచ్చింది రాజ్యాంగానికి విరుద్ధంగా చట్టాలు చేయడం, చేసిన చట్టాల మేరకు కూడా విధానాలను అమలు జరపక పోవడంవల్లనే హైకోర్టు అనేక సార్లు ప్రభుత్వం చేసినటువంటి చర్యలను ఖండించాల్సి వచ్చింది. గతంలో పంచాయితీ సమితి Act ను ప్రభుత్వం చేసినదాన్నే ప్రతిపక్షాలు చెప్పినప్పటికీ వినకుండా దాన్ని ఆనాడు తిరుగతోడారు. మళ్ళీ దాన్ని చట్టం చేయడంకోసం యిట్లాంటిదే ఒకటి తీసుకొచ్చారు అదేవిధంగా land levy విషయంలో కూడా ప్రతిపక్షాలవారు ఎంత చెప్పినా వినకుండా చట్టం చేశారు మళ్ళీ యిప్పుడు యిది యిలా చేస్తున్నారు. చట్టంలో వచ్చినటువంటి కొన్ని పొరపాట్లు కాకుండా, చట్టంలో clear గా చెప్పిన విషయాన్ని అమలు జరుపకుండా తమ యిష్టం వచ్చినట్లు అమలు జరిపిన దాని ఫలితంగానే యిబ్బందులు అన్నీ వచ్చాయి. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా Tribunal ఒకరితోనూ వుండవచ్చు. ఎక్కువ మందితోనూ వుండవచ్చు. ఆ కేసు యొక్క స్వభావాన్ని బట్టి బహుశ అట్లా వేస్తారు. కాని యిక్కడ హైకోర్టు దగ్గరకు వచ్చిన ఒక కేసు విషయంలో ఒకరికంటే ఎక్కువ మందితో Tribunal వేయవలసిన అవసరం వుందని ప్రభుత్వం అంగీకరించే ఎక్కువ మందితో కూడిన ట్రిబ్యునలును వేసింది. ఎక్కువ మందితో కూడిన ట్రిబ్యునలును ఒకసారి వేసిన తరువాత ఆ ట్రిబ్యునల్ మొత్తంగా కూర్చుని ఆ కేసును విచారించాలి లేకపోతే చైర్మన్ యిష్టం ప్రకారం ఒక్కరైనా విచారించవచ్చు కాని విచారణ ముగిసిన తరువాత, ఆ జడ్జిమెంటును చదివి మొత్తం అందరూ సంతకం పెట్టాలి. అందువల్ల అసలు ట్రిబ్యునల్ ఎక్కువ మందితో వేయవలసిన ఒక కేసును ఒక్కరితో వేయవలసిన కేసు కాదిది. ఒక జడ్జికంటే ఎక్కువ మంది జడ్జీలు కూర్చొని, సమగ్రంగా ఆలోచించి, నిర్ణయానికి రావలసిన అవసరం వుంది. కనుకనే ప్రభుత్వం ఒకరి కన్నా ఎక్కువ

మందితో వేసింది. ఆ ట్రిబ్యునలు ఏదో కారాణాలవల్ల ఆ కారణాలు ఏమిటో మనకు స్పష్టంగా తెలియవు ఒకే జడ్జి విచారించి ఇది నా finding అని వ్రాశాడు. ప్రభుత్వం దానికి అంగీకరించింది ఇక ప్రభుత్వోద్యోగులకు, సివిల్ సర్వీసెస్‌లో వున్నవాళ్ళకు మిగిలింది హైకోర్టు ఒక్కటే. అదే వాళ్ళకు శరణ్యం. ఆ హైకోర్టుకు వెడితే వాళ్ళకు అనుకూలంగా ఈ తీర్పు వచ్చింది. హైకోర్టుకు వాళ్ళు వెళ్ళిన ఉద్దేశ్యం కాని, హైకోర్టు చెప్పిన ఉద్దేశ్యం కాని యిక్కడ ఎక్కడా, ఎక్కువ మంది విచారించి, దానిమీద ఒక నిర్ణయానికి రావడానికి వీలున్నప్పటికీ, ఎక్కువ మందితో ట్రిబ్యునలును వేసినప్పటికీ దాన్ని సక్రమంగా అమలు జరుపలేదు ట్రిబ్యునలు మొత్తంగా నిష్పక్షపాతంగా అన్ని విషయాలూ ఆలోచించలేదు ట్రిబ్యునలులో వున్న సభ్యులంతా కూర్చొని ఆలోచించలేదు. కనీసం ఆ ట్రిబ్యునలు యిచ్చిన జడ్జిమెంటును అందరూ కలిసి చదివి ఆమోదించలేదు వాళ్ళు Constitution క్రింద వున్న ఒక right ను ఉపయోగించుకుని హైకోర్టుకు పోతే, హైకోర్టులో యిదే న్యాయమైందని తేలింది కాని "హైకోర్టు యిచ్చిన అటువంటి జడ్జిమెంటుగాని, డిక్రీలుగాని చెల్లనేరవు; ఏదైనా ఒక ట్రిబ్యునలులో ఒక్క ఒకరు యిచ్చినప్పటికీ అది పూర్తిగా యిచ్చినటువంటి రిపోర్టే అవుతుంది" అని ప్రభుత్వం శాసన సభను ఆమోదించమనడం అనేది అసలు original Act కు గాని Constitution లో వున్న spirit కు గాని లేకపోతే అసలు ప్రభుత్వోద్యోగులకు వున్న హక్కులకు గాని యిది విరుద్ధమైంది. మరి యిటువంటి విరుద్ధమైన వాటిని, ఏ కనీస అధికారాలైతే ప్రభుత్వోద్యోగులకు యిచ్చారో వాటిని వాళ్ళు సక్రమంగా వినియోగించుకోడానికి వీలులేని పరిస్థితులను యిక్కడ ఎందుకు సృష్టించాలని నేను అడుగుతున్నాను. ఇక్కడ శాసనసభలో యిట్లాంటి బిల్లును తీసుకు రావడమే కాకుండా, అక్టోబరు 22 వ తేదీన అనుకుంటాను. గవర్నరుగారు ఒక ఆర్డినెన్సు ప్రకటించారు. నవంబరు 18 వ తేదీ నుండి సెషను జరుగుతోంది. ఈ 22 రోజులలోనూ ఈ ఆర్డినెన్సు ప్రకటించక పోతే ప్రభుత్వానికి వచ్చిన ప్రమాదం ఏమిటి? ప్రభుత్వం చేసిన నిర్ణయానికి విరుద్ధంగా హైకోర్టు ఎప్పటికీ తీర్పు యివ్వకూడదా? ఆ రకంగా తీర్పు యిచ్చిన దానికి వ్యతిరేకంగా పోతూవుంటే, మన శాసనసభ హైకోర్టు చేసిన నిర్ణయాలన్నిటినీ ఒకదాని తరువాత ఒకటి తిరుగతోడుతూ వుంటే ఆఖరుకు హైకోర్టును రద్దు చేసే పరిస్థితులకు కూడా దారితీయ వచ్చు. మన Laws ను సక్రమంగా అమలు జరుపుతున్నదీ లేనిదీ చూడ వలసిన బాధ్యత హైకోర్టు మీద వుంది. ఇకముందు ఎప్పుడైనా చేస్తే అత్యవసరమైన వాటిని శాసన సభలో పెట్టి రద్దు చేస్తూ వుందాము. శాసనసభ లేనప్పుడు ordinance ప్రకటిద్దాము అనే వైఖరి కనుక ప్రభుత్వం తీసుకొన్నట్లయితే, రేపు Land levy విషయంలో కూడా ordinance తీసుకు వస్తుందనడంలో మాకు ఏమీ సందేహం లేదు అందువల్ల యిట్లాంటి వన్నీ వరుసగా ఒక విధానంగా ప్రభుత్వం పెట్టుకొన్నదనే సందేహం మాకు కలుగుతున్నది. ఈ రూపంలో పెట్టకుండా పోతే, అసలు మనరాజ్యాంగంలో High Court కు ordinance కు శాసన సభలకు యిచ్చిన స్థానాలకు గౌరవం యేమిటని అడుగు తున్నాను. High Court యిచ్చిన Judgement ను బేషరతుగా ప్రభుత్వం ఆలోచించాలి. న్యాయమును స్వీకరించవచ్చు

మరొకసారి లేకపోవచ్చు. దానికి వేరే మార్గం ఆలోచించాలి చట్టంలో కల్పించబడిన అవకాశము ప్రకారం ఒక ట్రిబ్యునల్‌ను వేయవచ్చుననీ, దానికి ఉంది న్యాయబద్ధంగా ఉపయోగించు కొనవలసిన అధికారం. ఆ రోజు యీ బిల్లు ద్వారా జరిగితే original గా యే అధికారాన్ని అయితే Tribunal కు యిచ్చారో, ఈ రోజు దానిని తీసివేస్తున్నాము పేరుకు మాత్రం యిది ఒక Tribunal వేయవచ్చు అందులో ఒకరు కూర్చుని Judgement వ్రాయవచ్చు ప్రభుత్వానికి పంపవచ్చు. ఇది అన్యాయమని మనవిచేస్తున్నాను ఈలాంటి అన్యాయాలు వున్నటువంటి service Act కు విరుద్ధముగా యీ ordinance గాని, దానిని చట్టబద్ధం చేయడానికి ప్రభుత్వం తీసుకొనే చర్యలుకాని దానికి తోడ్పడుతాయి ఉద్యోగస్తులకు కావలసిన సౌకర్యాల విషయంలో చర్య లేమీ తీసుకోవడం లేదు. 4, 5 కోట్ల రూపాయలు interim relief యిస్తామన్నారు. ఇప్పుడు వారికి full consideration కావాలంటున్నారు. Fourth Finance Commission 6 కోట్ల 80 లక్షల రూపాయలు యిచ్చామంటున్నారు అది అమలు జరపడానికి వచ్చేప్పటికల్లా ప్రభుత్వానికి యీలాంటి అధికారాలు గుర్తుకురావు వారికి రాజ్యాంగంగాని, చట్ట ప్రకారంగా గాని యిచ్చినటువంటి అధికారాలను ఒక చేతితో యిచ్చి మరొకచేతితో తీసివేసింది ఒక చట్టంలో యిచ్చిన దానికి వ్యతిరేకంగా ordinance చేయరాదు. ఒక case లో difficulty వస్తే దానివి యితరత్రా Supreme Court లో appeal చేసుకోమనండి. మాకేమీ అభ్యంతరం లేదు. Legal point coming అనుకోండి. లేనిచో యేవైనా మార్గాలు ఆలోచించాలి. కొంతమంది సభ్యులతో Tribunal ను వేయడం అందులో ఒకరు కూర్చుని Judgement వ్రాసి పంపవచ్చుననేది మన చట్టానికి, రాజ్యాంగానికి, High Court కు యిచ్చినటువంటి అధికారానికి విరుద్ధమయినది శాసనసభలో పెట్టి బిల్లులు చేయిస్తామని చెప్పడం జరుగుతున్నది అందువల్ల యీ బిల్లును మొదట్లో చిన్న బిల్లు అనుకోవచ్చు ఇక్కడ Constitutional aspects వున్నాయి. ఉద్యోగస్థులకు original గా అధికారాల సమస్య వుంది. ధరల పెరిగిన కారణంగా, జీతాలు, కరువుభత్యం చాలక నానా అవస్థలు పడుతున్న సమయంలో ప్రక్కనున్న మద్రాసు, మైసూరు రాష్ట్రాలతో పోల్చి యివ్వమంటే ఆలోచించడానికి వీలులేదన్న ప్రభుత్వం అకస్మాత్తుగా యిలాంటి ordinance ను ప్రకటించి, శాసనసభలో యిలాంటివి చేయడం సమంజసము కాదని మనవిచేస్తున్నాను. High Court కు యే మాత్రం విలువ యివ్వాలన్నా, ఉద్యోగస్థులకు యిచ్చిన కనీస అధికారాలను వారు వినియోగించుకోవాలన్నా ప్రభుత్వం యీబిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

*Mr. Speaker* :—Let us be clear about one thing. Suppose in one case one Judge or two Judges or three judges made the enquiry. If more than one judge made the enquiry, it is incumbent on them all to sign the findings or the recommendations. If, as the Chief Minister has pointed out, though there are more than one Judge in the Tribunal, if only one Judge was asked to make the enquiry into the matter and give his findings, then I do not think it is

necessary for the other judges who have not heard or sat when the enquiry was held, to sign that judgment or findings. Let us be clear about it. What you say is, when an enquiry was held by more than one judge ?

శ్రీ ఎన్. ప్రసాద్‌రావు :—నేను ఆ విషయములోకి పోవడంలేదు. Tribunal ను ఒక Judge తో వేయవచ్చు. ఎక్కువ మందితో వేయవచ్చు. ఈ case లో ఎక్కువ మందితో Tribunal వేశాము.

*Mr Speaker* —It purely amounts to a technical irregularity The Tribunal may consist of one member or more than one member. It all depends on the work that is there. It does not mean that all the judges in the Tribunal will sit together to enquire into the case.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —తమరు చెప్పింది ఒక point. వారు యింకో mistake commit చేస్తున్నారు. ఇది ఒక బ్రహ్మాండమయిన case అని. A C.T O. గారు corruption క్రింద పోయారు. Corruption ను control చేయాలని ఉపన్యాసాలు పదేపదే వస్తుంటాయి Judgment ఒకరు ఈయాలా లేక యిద్దరు ఈయాలా అనేది Tribunal Chairman గారి యిష్టం. It is a mistake to say that the Government have specially referred this case, as if it is a very big important case where an important personage is involved requiring the Tribunal in its whole strength to sit It is in the usual course that every matter is referred to the Tribunal, and it is the Chairman that decides whether he should sit or the member should sit or both of them should sit jointly—it is for them to decide according to the Act.

శ్రీ ఎన్. ప్రసాదరావు:—ముఖ్యమంత్రిగారు యింకో రహస్యం చెప్పారు ఇది లంచగొండితనానికి సంబంధించిన కేసని. అంతేకాని వారు Judgement లో వ్రాసిన statement of objects and reasons లో యిలాంటి లంచగొండి తనాన్ని అరికట్టడంకోసం యిటువంటి చట్టములో వచ్చిన చిక్కును తొలగించటం కోసమని యిలా చేశామంటే అర్థం చేసుకోగలము చట్టం ఎందుకు తీసుకువస్తున్నారో చెప్పలేదు. ఫలానా case లో యీ విధంగా జరిగినందువల్ల అని వారు చెప్పలేదు. ఈ చట్టాన్ని మార్చినంత మాత్రాన corruption పోగొట్టగలిగింది యేమిలేదు అది వేరే విషయం. శ్రీనందాగారు రాజీనామా యిస్తానంటున్నారు. ఇచ్చారో లేదో తెలియదు ఇక్కడ సమస్య అది కాదు Tribunal ఎక్కువ మందితో వేసినపుడు. అందరు కూర్చొని ఆలోచించాలి. లేనిచో Chairman చెప్పినట్లు ఒకరు కూర్చొని విచారించవచ్చు విచారణలో ఒక్కరే వున్నప్పటికీ, ఆయన వ్రాసిన recommendations ను మిగిలిన Judges చర్చించి విచారణలో ఆయన ఒక్కరే వుండవచ్చు, కాని మిగతా వారందరూ కూడా దానిని అర్థం చేసుకొని, చదివి సంతకం పెట్టాలని ..

*Mr. Speaker* —Let it be any case We are not concerned with the persons or the nature of the case.

శ్రీ ఎన్. ప్రసాదరావు :—అసలు విషయం అది కాదు. ఎక్కువ మందితో Tribunal యెందుకు వేశారు ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—High Court లో 14 మంది Judges వున్నారు. ఒక Judge గారు వింటారు. ఏదో తీర్పు యిస్తారు. అందరు సంతకం పెడతారా?

శ్రీ ఎన్. ప్రసాదరావు :—Bench వేస్తే అందులో యెవరయితే వుంటారో వారందరూ Judgement లో సంతకం పెట్టాలి

*Mr Speaker* :—That is correct. Otherwise, it will be bringing their extra information or personal knowledge into the case. It is only the judge who hears that can sign. There cannot be any extraneous influences. Let it be a member of the Tribunal. When one judge hears the matter, no other judge, even if he is a member of the Tribunal, unless they sit together, can sign. If they sit to-gether, they consult amongst themselves. Otherwise, it is not correct that he should sign. There may be any number of judges in the Tribunal.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఇక్కడ Bench అంటే one member

శ్రీ యన్. ప్రసాదరావు :— Bench వేయలేదిక్కడ

*Sri K. Brahmananda Reddy* :— It may be a single Bench consisting of one Judge or two judges or 3 judges.

*Mr. Speaker* :—That is left to the Chairman of the Tribunal as to who should enquire into the matter and finalise. That member sitting in the Tribunal and hearing the case does not consult the other members of the Tribunal.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Tribunal కు Court కు తేడా యేమంటే కోర్టులో అనేక మంది judges వుండవచ్చు. వారు distribute చేసుకొని work చేస్తారు Tribunal, Court కాదు. Tribunal ఉద్దేశం యేమంటే team of Judges ను వేసుకొన్నప్పుడు, ఒకరి అభిప్రాయాన్ని మరొకరు యిచ్చి పుచ్చుకొనే, అభిప్రాయాలు చివరకు కలిపి వేయాలనేది Tribunal యొక్క ఉద్దేశం.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఎక్కడా లేదండీ ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఎక్కడ వుందో చెబుతాను. ఎందువల్ల నంటే, వీరూ, వారూ కలిసి సంతకము చేయన ప్పుడు Court కు పంపవచ్చని వుంది అందులో. ఎందుకు పంపారు

*Mr Speaker* :— It will not be proper. Even if there is a provision in the Act, it will not be proper

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Tribunal లో ఒక position వేరే వుందని నా అభిప్రాయము. District Judge ఒక్కరే వింటారు. అనేక మంది

